తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-8-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 202, పేజీలు : 12 వెల : 6.50



సామాజిక గత వారం వార్తలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



రష్యా 'లూనా' చంద్రయానం విఫలం
పాక్ బస్సు ప్రమాదంలో 18 మంది దుర్మరణం
5లో


# మహిళా ఆరోగ్యానికి పెద్దపీట

## ● సర్వైకల్ కేన్సర్ నియంత్రణకు కృషి ● నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు ● వైఎస్సార్ సంపూర్ణ ప్లస్, పోషణ్ సక్రమంగా అమలు చేయాలి: సిఎం జగన్



**విజయవాడ,ఆగస్టు20 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని గ్రామీణ,అర్బన్ ప్రాంత పేద వర్గాలకు చెందిన స్త్రీల్లో రక్తహీనత్తో పాటుగా సర్వైకల్ క్యాన్సర్ ఎక్కువగా కన్పిస్తోంది.ఈ ఆరోగ్యసమస్యల నియంత్రణకు సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా అన్ని విధాలుగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ అధికారయంత్రాంగం చర్యలు చేపట్టింది. కీలకంగా పిల్లల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.నవజాత శిశువుల మరణాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది.వారిలో అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణంగా వున్న పౌష్టికాహారలోపాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది. వైద్యఆరోగ్యశాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్మోహన రెడ్డి ఎప్పటికప్పుడు అధికారులతో ఇంట్రాక్ట్ అవుతున్నారు. రాష్ట్రంలో స్త్రీలల్లో, శిశువుల్లో ఉన్న కీలక ఆరోగ్య సమస్య లను పరిష్కరించే దిశలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది.ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీల్లో అత్యధికంగా కన్పించే రక్తహీన పరిస్థితిని అధిగమించేందుకు చర్యలు చేపట్టింది.ఏడాదిలోగా రక్తహీనత అనే సమస్య ఉండకూడదని సిఎం జగన్మోహనరెడ్డి అధికారుల గడువు నిర్దేశిస్తూ కీలకాదేశాలు ఇస్తున్నారు.

అంగన్‌వాడీల ద్వారా వారి కోసం నిర్దేశించిన సంపూర్ణ పోషణ్,పోషణ్+లను ద్వారా వారికి అందాల్సిన పోషకాహారం అందివ్వాలని ఈ విషయంలో అలసత్వం ఉండకూడదని తెలిపారు.రక్తహీనత (అనీమియా) సమస్యను గుర్తించిన స్త్రీలకు కచ్చితంగా ఆరోగ్యకార్యకర్తల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఆరోగ్యవంతమైన మంచి సమాజాన్ని నిర్మించేక్రమంలో తల్లులు,వారి పిల్లలకు నిరంతరాయంగా పోషకాహారం అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పిల్లలు,తల్లుల్లో ఆహార లేమి కారణంగా బలహీనత,రక్తహీనత వంటి అనారోగ్య సమస్యలున్నాయన్నారు. గర్భిణీల్లో 53% మందికి రక్తహీనత ఉందని, తక్కువ బరువున్న పిల్లలు 31,9శాతం ఉన్నారన్నారు.17.9శాతం మంది పిల్లలు ఎత్తుకు తగిన బరువులేరన్నారు.మరో 31శాతం మంది పిల్లలు బరువుకు తగిన ఎత్తులో లేరన్నారు.ఇంత దుస్థితి ఉన్నప్పటికి గతంలో వున్న పాలకులు పట్టించుకోలేదనే విషయాన్ని గుర్తించాలన్నారు.రాష్ట్రంలో పిల్లలు, తల్లులు ఎలాంటి అనారోగ్యకర పరిస్థితుల్లో ≫2

# కాంగ్రెస్ 'ఎన్నికల' ప్రక్షాళన



### 89 మందితో కొత్త సిడబ్ల్యుసిని ప్రకటించిన ఖర్గే

### 'జి-23'లోని శశిథరూర్, ఆనంద్‌శర్మ, ముకుల్ వాస్నిక్‌కూ చోటు

### జనరల్ జాబితాలో ఎపి నుంచి రఘువీరా ఒక్కరే

### ప్రత్యేక ఆహ్వానితుల్లో దామోదర రాజనర్సింహా, వంశీచందర్ రెడ్డి

**న్యూఢిల్లీ/హైదరాబాద్, ఆగస్టు 20:** ఎన్నికలు జరగనున్న వేళ కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా మరింతగా పటిష్టం అయ్యే ప్రణాళికలు అమలుచేస్తోంది. ఇప్పటి వరకూ కాంగ్రెస్‌లో అత్యంత నిర్ణాయక కమిటీగాను, కీలక విభాగంగాను ఉన్న వర్కింగ్ కమిటీని ఏర్పాటుచేస్తూ ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే జాబితాను విడుదలచేసారు. ఆదివారం పార్టీ సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి కెసివేణు గోపాల్ మొత్తం జాబితాను ప్రకటించారు. మొత్తం 84 మందితో విడుదలయిన జాబి తాలో 39 మందిని సిడబ్ల్యుసి జనరల్ సభ్యులుగాను, 18 మందిని శాశ్వత ఆహ్వా నితులుగా 14మందిని ఇన్‌ఛార్జి లుగా, 9మందిని ప్రత్యేక ఆహ్వానితులుగాను, నలుగురిని ఎక్స్ అఫీషియో సభ్యులుగా పేర్కొంది. ≫2



# ఇక కొన్ని గంటల దూరంలో జాబిల్లి

### చంద్రయాన్-3 చివరి 'డీబూస్టింగ్ ఆపరేషన్' సక్సెస్

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 20, ప్రభాతవార్త :** అంతరిక్ష పరిశోధనలో చంద్రుని దక్షిణ ధృవం పై భారత జెండా ఎగరవేయడానికి మరి కొన్ని గంటలే మిగిలింది. జాబిల్లికి 25కి.మీ దూరంలో మన చంద్రయాన్ 3 ప్రవేశించింది. ఒక వైపు అగ్రరాజ్యం రష్యా ప్రయోగించిన లూనా - 25 చంద్రుని దక్షిణ ధృవంపై దిగక ముందే వైఫల్యంచెందిందన్న వార్తలు వస్తున్నాయి. చంద్రయాన్-3లో ≫2



ఆదివారం చంద్రబాబుతో భేటీ అయిన యార్లగడ్డ వెంకట్రావు

# టిడిపిలో చేరికకు యార్లగడ్డ సిద్ధం

### పార్టీ అధినేత చంద్రబాబుతో భేటీ

### గన్నవరం లేదా గుడివాడ నుంచి పోటీ చేస్తానని వెల్లడి

**విజయవాడ,ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గ వైకాంగ్రెస్ పార్టీ నేత యార్లగడ్డ వెంకట్రావు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును ఆదివారం హైదారాబాద్‌లో కలుసుకున్నారు..ఈ రోజును చంద్రబాబును కలుసుకున్న యార్లగడ్డ వెంకట్రావు ఆయనతో దీర్ఘంగా సమయం మాట్లాడారు. ఈ నెల 21న గన్నవరంలో నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో ≫2

# లోయలో పడిన ఆర్టీసీ బస్సు



### పాడేరు ఘాట్‌లో దుర్ఘటన

### ఇద్దరు మృతి, 32 మందికి తీవ్ర గాయాలు

### బైక్‌ను తప్పించబోయి ప్రమాదానికి గురైన బస్సు

**పాడేరు, ఆగస్ట్ 20,ప్రభాతవార్త:** పాడేరు ఘాట్ వంజంగి కాంతమ్మ వ్యూ పాయింట్ సమీపంలో స్పీడుగా ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించబోయి డ్రైవర్ సడన్‌గా బ్రేకు వేయడంతో పక్కనే ఉన్న రక్షణ గోడను బస్సు ఢీకొని సుమారు వంద అడుగులు లోయలోకి ఆర్టీసి బస్సు ప్రయాణికులతో దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందగా ≫2




VISIT YOUR NEAREST NEXA DEALERSHIP OR LOG ON TO WWW.NEXAEXPERIENCE.COM TO BOOK YOUR TEST DRIVE.

Contact us at
1800-200-[6392]
1800-102-[NEXA]
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE

**CONTACT YOUR NEAREST NEXA DEALER: VIZAG: VIZAG: NEXA DASAPALLA HILLS** (VARUN MOTORS PH: 04067263434), **NEXA VIP ROAD** (JAYABHERI AUTOMOTIVES PH: 04067263428), **SRIKAKULAM: NEXA SRIKAKULAM CENTRAL** (VARUN MOTORS PH: 9885294466), **NEXA VIZIANAGARAM CENTRAL** (JAYABHERI AUTOMOTIVE PH: 04067263325) **RAJAMUNDRY: NEXA RAJAHMUNDRY EAST** (SB MOTOR CORP PH: 04067263416), **KAKINADA: NEXA KAKINADA JAGNADHPURAM** (VARUN MOTORS PH: 04067263351).

Accessories and features shown may not be part of standard equipment. Black glass on the vehicle is due to lighting effect. Images used are for illustration purposes only.



ఆదివారం భోపాల్‌లో 'గరీబ్ కళ్యాణ్ మహ అభియాన్' పథకాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా. చిత్రంలో మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్ ఉన్నారు

# యార్లగడ్డ సిద్ధం

≫ వేరేందుకు తన సుముఖతను చంద్రబాబుకు వెంకట్రావు తెలిపారు.19 యేళ్లపాటు అమెరికాలో ఉన్నప్పటి సంగతులు, అనంతరం రాజకీయాలపై గన్నవరం వచ్చిన విషయాన్ని వివరించారు.సుధీర ప్రజాస్వామిక విధానాలపై మక్కువతో తాను రాజకీయాల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపినట్లు వివరించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ తాను తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ఈ సందర్భంగా యార్లగడ్డ వెంక ట్రావు తెలిపారు. తనకు సాదర స్వాగతం పలుకుతున్నట్లు చంద్రబాబు తెలిపారన్నారు.పార్టీలో అందరు కలిసి పనిచేద్దామని చంద్రబాబు అన్నారన్నారు. ప్రజా ప్రతినిధిగా ఉంటే తప్ప రాజకీయాల్లో మనుగడ సాధించలేమని భావించి వైఎస్సార్సీపీలో చేరిన తను 2019లో ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి అతి స్వల్ప ఓట్ల తేడా ఓటమి పాలయ్యాయన్నారు.ఐనా పార్టీని వదిలిపెట్టక పనిచేసేనన్నారు. టిడిపి నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి వైకాపాలోకి మద్దతు తెలపడంతో తనను పక్కన పెట్టారు.దీంతో గత మూడున్నర సంవత్సరాలుగా పార్టీలో ఇమడలేక తాను పడుతున్న ఇబ్బందులను చంద్రబాబుకు వివరించానన్నారు.ఇమ్మడి ఎపిలో అతి చిన్న వయస్సులోనే సిఎం అయిన రెండో వ్యక్తి చంద్రబాబు అన్నారు.రాష్ట్ర ప్రయోజనాలపైనే ఆయన ఎప్పుడు ఆలోచిస్తుంటారన్నారు.రాష్ట్రాన్ని చంద్రబాబు అభివృద్ధిపథంలోకి తీసుకుని వెళ్లగ న్నది ఏ పార్టీ వారైనా అంగీకరించాల్సిందేన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకు న్నందున జనసే పార్టీ ఏంటిబెత్ అది చేస్తామ న్నారు. గన్నవరం నుంచి పోటీ చేయాలనే ఆసక్తిని చంద్రబాబు ఎదుటవ్యక్తం చేసానన్నారు.పార్టీ ఎక్కడిపోటీ చేయంటే అక్కడనుంచి పోటీ చేస్తానని చంద్రబాబుకు చెప్పినట్లు యార్లగడ్డ తెలిపారు. ఆయన పోటీ చేయమంటే గుడివాడ నుంచి పోటీ చేయడానికైనా సిద్ధంగా ఉన్నానన్నారు.

# ఇక కొన్ని గంటల దూరంలో జాబిల్లి

≫ చివరి డీబూస్టింగ్ ఆపరేషన్ విజయవంతం అయినట్లు ఇస్రో ప్రకటించింది. ఆదివారం తెల్లవారుజామున రెండు గంటలకు చివరి డీబూస్టింగ్ ఆపరేషన్ ద్వారా చంద్ర కక్ష్య నుండి చంద్రునికి దగ్గరగా కేవలం 25 కి.మీ దూరం చంద్రునికి దూరంగా 134కి.మీ కక్ష్యలో ప్రవేశపెట్టారు.

దీనితో ఈ నెల 23న సాయంత్రం 5:47 గంటలకు చంద్రయాన్ 3 చంద్రుని దక్షిణ ధృవంపై సాఫ్ట్ లాండింగ్‌కు మార్గం ఏర్పడింది. రష్యా ప్రయోగించిన ఉపగ్రహం చంద్రుని దక్షిణ ధృవంపైకి తక్కువ రోజుల్లోనే దిగుతుంది అని అక్కడ పరిశోధకులు తెలిపారని చేసిన దేశంగా రష్యా నిలుస్తుంది అని ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తలు భావించారు.

అయితే లూనా వైఫల్యం చంద్రయాన్ 3 ఆఖరి ఘట్టం చేరుకోవడం కారణంగా ఇక దక్షిణ ధృవంపై చంద్రయాన్ 3 సాఫ్ట్ లాండింగ్ జరిగితే ఆ రికార్డు మనకే దక్కుతుందని ఇస్రో శాస్త్రవేత్తలు, 140 కోట్ల మంది భారతీయులు గట్టిగా నమ్ముతున్నారు.

# మహిళా ఆరోగ్యానికి పెద్దపీట

≫పున్నారో గణాంకాలు, నివేదికలు చెప్పినా అప్పటి ప్రభుత్వాలు కనీసం స్పందించలేదన్నారు. ఇంట్లో తినడానికి తగిన పోషక విలువలతో కూడిన ఆహారంలేకపోతే,అది పిల్లలు మేదస్సు,ఎదుగుదలలో కనిపిస్తోందన్నారు..తల్లిదండ్రులకు తగ్గట్టుగా పిల్లలు ఎదుగదల లేకుండా ఉన్నారన్నారు.ఇవన్నీ తెలిసినా కూడా ఎవ్వరు పట్టించుకోలేదన్నారు.అందుకే మన ప్రభుత్వం ముందుకు అడుగు వేసిందన్నారు. ఆ దిశలోనే పిల్లలు,గర్భిణీలు,బాలింతల కోసం పథకాలను అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.55607 అంగన్‌వాడీల పరిధిలో పూర్తి మార్పులు చేస్తూ పిపి-1,పిపి-2లను అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు..పిపి-1,పిపి-2 ప్రారంభిస్తూ ఇంగ్లీషు మీడియంలో గట్టి పునాది వేసే విధంగా అంగన్‌వాడీల్లో మార్పు చేస్తున్నామన్నారు.వైఎస్సార్ సంపూర్ణపోషణ పథకం,వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ప్లస్ పథకాల ద్వారా దాదాపు 30.16లక్షల మంది అక్కచెల్లెమ్మలకు లబ్ధి అన్నారు. మొత్తంగా ఏటా రూ.1863.11కోట్లు వ్యయంతో పౌష్టికాహారం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం రూ.500కోట్లుకూడా వ్యయం చేయలేదని పునరుద్ఘాటించారు. గతంలో బాలింతలు, చూలింతల విషయంలోగాని, నవజాత శిశువుల ఆరోగ్య విషయంలోగాని ఎటువంటి ప్రమాణాలు పాటించలేదన్నారు. ఆ ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు కారణంగా బాలింతలు,చూలింతలు,నవజాత శిశువుల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. తమ ప్రభుత్వం పిల్లలకు,తల్లులకు పౌష్టికాహారాన్ని అందించడాన్ని కీలక లక్ష్యంగా తీసుకుందన్నారు..రక్తహీనత, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలకు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూనే, చదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్దిదారురాలిపై నెలకు రూ.1,100 చొప్పున మొత్తం రూ.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రూ.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగుడ్లు, 6లీటర్ల పాలు అందించ నున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రూ.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రూ.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అన్నం,పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగుడ్లు సరఫరా చేస్తారు.

టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు. దీనికోసం ప్రభుత్వం ఒక్కొక్కరిపై నెలకు రూ.850 చొప్పున మొత్తం రూ.591.60కోట్లు ఖర్చుచేయనుంది.ఈ అంశాలన్నింటి సీఎం జగన్ తన ప్రసంగంలో వివరిస్తూ సంపూర్ణ పోషణ పథకంలో మెరుగైన ఇంకా ఏమైనా మార్పులు తీసుకురావాలంటే అధికారులు సూచించా లన్నారు. ఎక్కువ ఖర్చయినా పర్వాలేదు,తినడానికి ఆసక్తికరంగా మెను ఉండాలన్నారు.ప్రతి లబ్దిదారునికి గతంలో రూ.రెండువందలు కూడా ఖర్చుచేసిన పరిస్థితిలేదన్నారు.అయితే తమ ప్రభుత్వం రూ.1100 ఖర్చు చేస్తోందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడాలంటే తల్లులు, పిల్లల ఆరోగ్యం బాగుండాలన్నారు. తల్లులకు,పిల్లలకు పౌష్టికాహారం అందించే సంక్షేమ కార్యక్రమాల అలసత్వం ఉండకూడదన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని బాలింతలు,చూలింతలు,నవజాత శిశువుల్లో రక్తహీనత ప్రధాన సమస్యగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో వారికి మంచి పౌష్టికాహారం అందడేయాల్సిన బాధ్యతను అధికారులు కచ్చితంగా గుర్తించాలన్నారు. వైఎస్సార్ సంపూర్ణపోషణప్లస్,వైఎస్సార్‌సంపూర్ణ పోషణ పథకం ల ద్వారా వారికి ప్రయోజనాలను కల్పించడంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు.వారికి నిర్దేశించిన పౌష్టికాహారం, గుడ్లు అన్ని వారి చేతికే అందాలన్నారు.బాలింతలు,చూలింతల్లో రక్తహీనత కీలక సమస్యగా ఉందన్నారు.ఈ సమస్యలను అధిగమించడానికే మనం ఈ పథకాలను తీసుకుని వచ్చామన్నారు.ఈ పథకాల నిర్వాహణ విషయంలో జిల్లా కలెక్టరు,జాయింట్ కలెక్టర్లు,స్త్రీ,శిశుసంక్షేమ శాఖాధికారులు నిరంత పర్యవేక్షణను కలిగివుండాలన్నారు.గ్రామ సచివాలయ ఉద్యోగులు,వాలంటీర్లు పథకం అమలు తీరుపై నిత్య నివేదికలను ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు పంపించాలన్నారు. రాష్ట్రంలో తగిన పోషకాహారంలేక అనేకమంది పిల్లలు,తల్లులు అనారోగ్యం పాలవుతున్నారని అనే విషయంలో పలు నివేదికలను మనం పరిశీలించామని సిఎం జగన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు.



ఇరుగుపొరుగు దేశాలతో సౌహార్ద్ర యాత్రలో భాగంగా 'ఐఎన్ఎస్ త్రిఖండ్'ను ఇరాన్‌కు పంపిన దృశ్యం

# కాంగ్రెస్ 'ఎన్నికల' ప్రక్షాళన

≫కాంగ్రెస్‌లో అసమ్మతి వర్గంగా పేరొందిన జీ23 నేతలైన శశిథరూర్, ఆనంద్‌శర్మ, ముకుల్‌వాస్నిక్ వంటి నేతలకు ఈకమిటీలోచోటుకల్పించారు. సచిన్ పైలట్‌తోపాటు దీపాదాస్‌మున్షి, సయ్యద్ నసీర్ హుస్సేన్‌లను కొత్తగా సిడబ్ల్యుసిలోకి తీసుకున్నారు. సభ్యులుగా మొత్తం 39 మందిని ఎంపిక చేసారు. ఈ జాబితాలో మల్లిఖర్జున్‌ఖర్గే, సోనియా గాంధీ, మన్మోహన్‌సింగ్; రాహుల్‌గాంధీ, ఆధిర్ రంజన్ చౌదరి, ఎకె ఆంటోని, అంబికా సోనీ, మీరాకుమార్, దిగ్విజయ్‌సింగ్; పి.చిదంబరం తారిక్ అన్వర్, లాల్ తన్హ్వాలా, ముకుల్ వాస్నిక్, ఆనంద్‌శర్మ,అశోక్‌చవాన్, అజయ్‌మాకెన్, చరణ్ జిత్‌సింగ్ చన్నీ, ప్రియాంక గాంధీ వాద్రా, కుమారి సెల్జా,గైఖంగం, ఎన్ రఘువీరారెడ్డి,శశిథరూర్, తమ్రాద్వాజ్ సాహు, అభిషేక్ మనుసింఘ్వి, సల్మాన్ ఖుర్షీద్, జైరామ్‌రమేష్,జితేంద్రసింగ్; రణ్‌దీప్ సూర్జేవాలా, సచిన్‌పైలట్, దీపక్ బబారియా, జగదీశ్‌ఠాకూర్, జి.ఎమీర్ అవినాశ్‌పాండే, దీపాదాస్‌మున్షి, మహేంద్రజీత్‌సింగ్ మాలవీయ, గౌరవ్ గగోయ్, సయ్యద్‌నసీర్ హుస్సేన్, కమలేశ్వర్, పలేట్; కెసి వేణుగోపాల్‌లు ఉన్నారు. ఎఐసిసి అధ్యక్షుడిగా గత ఏడాది బాధ్యతలుచేపట్టిన ఖర్గే ఆనాడు 47 మందితో వర్కింగ్‌కమిటీ స్టీరింగ్:కమిటీని ఏర్పాటుచేసారు. తాజాగా మళ్లి వర్కింగ్‌కమిటీని పునర్వ్యవస్థీకరిస్తూ ఆదివారం జాబితా విడుదలచేసారు. ఎక్స్ అఫీషియోసభ్యులుగా యువజనకాంగ్రెస్ అధ్యక్షుడు బివి శ్రీనివాస్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు నీరజ్‌కుందన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నెట్టా డిసౌజా, సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ లాల్జీ దేశాయిలు ఎన్నికయ్యారు. జీ23 గ్రూప్‌గా ముద్రపడిన నాయకుల్లో ముకుల్ వాస్నిక్, శశిథరూర్‌లతోపాటు రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి గెహ్లోత్‌పై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన కాంగ్రెస్ మాజీ చీఫ్ సచిన్‌పైలట్‌కు కూడా సిడబ్ల్యుసిలో స్థానం కల్పించారు. అంతకుముందు కాంగ్రెస్ మీడియా విభాగంలో ఉన్నారు. ఇక సిడబ్ల్యుసిలోకి తీసుకున్న పైలట్‌ను ఏదో ఒక పెద్ద రాష్ట్రానికి ఇన్‌ఛార్జిగా నియమిస్తారని అంచనా. శశిథరూర్‌తో పాటు ఆనంద్‌శర్మలు గత జీ23 గ్రూప్ లేఖపై సంతకాలుచేసిన నాయకులే. అంతకుముందు ఈ ఏడాదిలోనే పార్టీ సంస్థాగత వ్యవహారాలప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ పార్టీ కార్యవర్గంలో 50ఏళ్లలోపువారే ఉంటారని, మొత్తం 39 మంది సభ్యుల్లో ముగ్గురు మాత్రమే 50 ఏళ్లలోపు వారున్నారు.ఇక వర్కింగ్‌కమిటీలో సభ్యురాలిగా ఎంపికచేసిన ప్రియాంక గాంధీని ఇకపై ఏరాష్ట్రానికి ఇన్‌ఛార్జిగా నియమించబోరని తెలుస్తోంది. వర్కింగ్ కమిటీ సభ్యులను ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే నేరుగా నామినేట్ చేసారు. పార్టీచీఫ్ మల్లిఖార్జున్‌కే అందరు సభ్యుల నియామకాల అధికారాలను దఖలుపరుస్తూ ఫిబ్రవరిలో జరిగిన స్టీరింగ్‌కమిటీ సమావేశం నిర్ణయించింది.

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్..**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి జనరల్ జాబితాలో ఏపి నుంచి మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఒక్కరికే అవకాశం లభించింది. శాశ్వత ఆహ్వానితులుగా టి.సుబ్బరామిరెడ్డి, కె.రాజు, దామోదర రాజనర్సింహాకు అవకాశం దక్కింది. అలాగే ప్రత్యేక ఆహ్వానితులుగా పల్లంరాజు, వంశీచంద్‌రెడ్డిలను ఎంపిక చేశారు. గత ఏడాది అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మల్లికార్జున కార్గే 47మందితో స్టీరింగ్ కమిటీని తాత్కాలికంగావేశారు. తాజాగాఆదివారం ప్రకటించారు.

**రాజనర్సింహాకు వంశీలకు రేవంత్ శుభాకాంక్షలు**

కాంగ్రెస్ అత్యున్నత స్థాయి కమిటీలో అవకాశం లభించిచన దామోదర రాజనర్సింహాకు వంశీచందర్‌రెడ్డిలకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి శుభకాంక్షలు తెలిపారు. వారికి అవకాశం కల్పించిన ఏఐసిసి అధ్యక్షుడు ఖార్గేకు సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:20/08/23

DAY - SINGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 783557
2nd Prize Rs.7000/- 70201
3rd Prize Rs.3500/-
05059 40593 44284 49892 56039
57955 68349 71380 80396 80631
4th Prize Rs.200/-
1052 3558 5028 5401 6211 7479 7802
7826 8242 8693
5th Prize Rs.100/-
0283 1047 1117 1637 2028 2490 4212
4791 5293 5953
6th Prize Rs.50/-
0118 1911 3305 4439 5477 7635 9079
0384 2025 3471 4502 5828 7646 9223
0393 2048 3625 4556 5966 7752 9341
0514 2214 3640 4626 6060 7806 9425
0634 2235 3707 4629 6092 7837 9660
0738 2291 3735 4775 6145 7891 9699
0855 2309 3858 4884 6473 7950 9805
0921 2358 3894 4977 6596 8023 9817
1051 2464 3911 5016 6671 8044 9920
1130 2620 3945 5042 6753 8107 9999
1183 2622 4002 5088 6910 8320
1241 2741 4017 5289 6935 8361
1613 2944 4082 5338 6967 8611
1731 2975 4150 5360 7043 8640
1884 2979 4434 5426 7272 8773

DAY - KUIL SERIES Dr No:200
1st Prize Rs.100000/- 321650
2nd Prize Rs.7000/- 09653
3rd Prize Rs.3500/-
06797 09377 25979 35805 47033
78748 79515 87727 90888 94640
4th Prize Rs.200/-
2478 3075 4191 4768 6039 7084 7492
8474 8599 9101
5th Prize Rs.100/-
0952 2826 2865 3924 5422 5491 6445
8056 8385 9176
6th Prize Rs.50/-
0129 1883 2873 4340 5707 7462 8976
0478 1943 3046 4356 5830 7534 9068
0481 1986 3072 4375 5952 7576 9084
0860 2060 3142 4382 6246 7718 9187
0934 2074 3226 4410 6316 7821 9200
1038 2083 3282 4447 6450 7845 9220
1133 2088 3401 4744 6646 7901 9277
1297 2108 3514 4788 6925 7988 9292
1408 2139 3527 5046 6969 8024 9587
1460 2169 3602 5099 6989 8137 9737
1499 2258 3854 5218 7138 8148
1532 2440 4007 5268 7152 8557
1546 2539 4089 5513 7169 8610
1783 2695 4092 5597 7177 8702
1820 2703 4318 5656 7361 8863

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:20/08/23

DAY - ROSA SERIES Dr No:200
1st Prize Rs.100000/- 517735
2nd Prize Rs.7000/- 87736
3rd Prize Rs.3500/-
00410 00769 05461 17819 23356
23605 36900 59191 76747 86717
4th Prize Rs.200/-
1368 1752 1805 1890 1912 2415 6891
8050 8123 9057
5th Prize Rs.100/-
0173 3495 3572 6430 6469 7511 7811
8107 9568 9652
6th Prize Rs.50/-
0985 1802 2876 4027 5371 7788 8948
0987 1921 2912 4145 5450 7969 9091
1025 1939 3073 4234 5467 7975 9280
1228 1963 3267 4281 5637 8063 9292
1234 1967 3293 4359 5653 8080 9325
1350 2045 3344 4418 6232 8221 9327
1415 2056 3418 4516 6300 8225 9457
1428 2114 3457 4649 6307 8258 9672
1441 2122 3473 4658 6669 8425 9864
1521 2209 3576 4803 6785 8463 9930
1527 2392 3587 4837 7077 8491
1552 2498 3630 5052 7592 8536
1641 2721 3689 5074 7623 8537
1659 2760 3778 5106 7721 8647
1782 2802 3845 5181 7737 8762

DAY - DEAR SERIES Dr No:200
1st Prize Rs.100000/- 265779
2nd Prize Rs.7000/- 51382
3rd Prize Rs.3500/-
12874 15592 32084 33527 51435
53792 56941 82536 89311 93092
4th Prize Rs.200/-
0171 0955 1060 3782 7244 8302 8364
8735 9170 9638
5th Prize Rs.100/-
0092 1582 1928 2137 2610 3754 4776
4896 5670 9958
6th Prize Rs.50/-
0388 1202 2495 4060 6159 7841 9290
0517 1264 2534 4343 6223 8011 9358
0557 1326 2592 4354 6455 8134 9397
0719 1353 2682 4383 6669 8142 9437
0743 1595 2683 4392 7107 8228 9560
0845 1597 2790 4467 7118 8286 9578
0877 1598 2793 4600 7233 8339 9736
0937 1730 2993 4699 7245 8349 9828
0954 1745 3012 4967 7407 8410 9835
1031 1934 3626 5481 7438 8580 9940
1048 1939 3730 5778 7450 8597
1101 2127 3737 5907 7525 8685
1121 2213 3890 6038 7700 8714
1159 2262 3921 6061 7761 9229
1199 2428 3931 6140 7782 9275

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:20/08/23

DAY - THANGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 149867
2nd Prize Rs.7000/- 89497
3rd Prize Rs.3500/-
06862 17733 23485 31006 50096
50531 60108 63058 77752 81168
4th Prize Rs.200/-
2623 2963 3184 4168 4596 4705 6342
6892 7073 9547
5th Prize Rs.100/-
1020 1121 1313 1581 4981 5100 5320
5416 6711 8285
6th Prize Rs.50/-
0020 1642 3090 4342 5737 7402 8971
0151 1650 3159 4488 5755 7447 9105
0401 1735 3240 4819 5860 7701 9111
0439 1794 3316 4868 6031 7716 9175
0556 1920 3375 4869 6084 7725 9197
0576 2061 3458 4959 6196 7877 9291
0691 2118 3477 5121 6225 7933 9607
0772 2119 3540 5131 6448 8106 9819
0863 2180 3586 5183 6731 8176 9881
0919 2433 3589 5198 6759 8187 9902
1134 2441 3698 5208 6831 8568
1432 2653 3719 5243 6854 8771
1464 2761 3992 5307 6909 8896
1474 2842 4147 5314 7085 8953
1484 3044 4339 5347 7394 8963

DAY - VAIRAM SERIES Dr No:59
1st Prize Rs.50000/- 417553
2nd Prize Rs.7000/- 68612
3rd Prize Rs.3500/-
10165 14467 29608 30926 40578
80522 80680 85733 95985 98779
4th Prize Rs.200/-
0460 1395 1666 2060 3748 4167 5751
6503 7177 8622
5th Prize Rs.100/-
1169 1727 1846 1957 2584 3941 5293
8769 8919 9859
6th Prize Rs.50/-
0065 1043 2581 4280 5466 6490 8613
0093 1341 2582 4323 5476 6827 8813
0180 1371 2586 4436 5498 6950 8947
0342 1495 2881 4448 5616 7025 9018
0343 1556 2999 4580 5625 7062 9046
0483 1609 3043 4662 5701 7188 9213
0509 1737 3078 4835 5706 7666 9504
0510 1757 3313 4839 5798 7691 9513
0548 1777 3387 4840 5811 8028 9588
0725 1834 3716 5184 5989 8185 9596
0778 1985 3726 5191 6052 8211
0795 2041 4000 5224 6063 8378
0846 2176 4073 5270 6285 8381
0868 2365 4154 5433 6335 8418
0970 2391 4216 5449 6449 8439

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:20/08/23

DAY - NALLANERAM SERIES Dr No:200
1st Prize Rs.50000/- 759331
2nd Prize Rs.7000/- 51099
3rd Prize Rs.3500/-
10476 23093 29878 34761 36227
53314 67552 69271 75642 77093
4th Prize Rs.200/-
1241 2380 4280 4301 5093 5181 5504
6598 7480 9683
5th Prize Rs.100/-
0283 3347 5418 5481 7034 7244 7949
9146 9276 9921
6th Prize Rs.50/-
0171 1930 3561 5221 6685 7944 9112
0259 1947 3608 5293 6705 7996 9118
0479 2058 3768 5430 6800 8084 9136
0583 2284 4015 5436 6819 8104 9306
0634 2308 4096 5859 6935 8266 9436
0640 2449 4167 6074 6951 8306 9543
0732 2682 4213 6103 6960 8384 9615
0927 2773 4346 6135 7031 8428 9660
0947 2892 4383 6219 7033 8431 9815
0982 3042 4491 6252 7110 8624 9963
1216 3105 4739 6430 7345 8870
1531 3212 4745 6475 7693 8902
1684 3223 5007 6479 7790 8983
1784 3288 5189 6484 7806 9041
1889 3420 5218 6486 7859 9076

DAY - MANI SERIES Dr No:59
1st Prize Rs.50000/- 863598
2nd Prize Rs.7000/- 28601
3rd Prize Rs.3500/-
09911 10223 11550 17060 27392
54320 55008 63320 63879 78177
4th Prize Rs.200/-
0052 1293 1728 2182 2791 3149 5136
8189 8209 9351
5th Prize Rs.100/-
1771 4546 5175 5577 6311 6530 6612
6972 8196 9544
6th Prize Rs.50/-
0014 0952 3030 3927 6519 7562 8781
0228 1009 3166 4123 6625 7712 8810
0255 1060 3226 4182 6632 7727 9342
0370 1342 3297 4254 6790 7784 9628
0418 1437 3361 4378 6852 7826 9669
0431 1551 3512 4575 6870 7870 9802
0627 1572 3542 4772 6907 7871 9811
0656 1751 3654 4778 6941 7957 9819
0663 1874 3734 4832 6945 8009 9875
0678 2457 3743 4847 7113 8013 9920
0721 2777 3765 4939 7188 8059
0745 2779 3781 5605 7232 8112
0842 2820 3830 5607 7271 8242
0851 2906 3853 5873 7382 8422
0888 2962 3923 5951 7502 8701

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:20/08/23

DAY - KUMARAN SERIES Dr No:200
1st Prize Rs.50000/- 536949
2nd Prize Rs.7000/- 67224
3rd Prize Rs.3500/-
19399 20833 22766 23806 29178
60841 67934 74540 95010 99653
4th Prize Rs.200/-
0128 1527 3354 4703 6939 8168 8688
8837 9201 9394
5th Prize Rs.100/-
0611 1046 1990 2380 3660 5435 5508
6148 7954 9529
6th Prize Rs.50/-
0008 1636 2730 4284 5474 6876 8356
0160 1719 2993 4373 5915 6974 8596
0291 1925 3091 4377 5939 7048 8643
0347 2006 3171 4420 5950 7202 8676
0364 2059 3242 4450 6059 7208 8849
0469 2305 3255 4544 6065 7322 9146
0504 2397 3345 4573 6267 7359 9250
0551 2399 3550 4574 6409 7379 9410
0767 2421 3577 4586 6566 7703 9421
0929 2554 3584 4919 6678 7757 9803
1141 2606 3713 5038 6739 7806
1234 2623 3805 5167 6795 8122
1408 2656 3951 5275 6797 8226
1434 2668 4024 5311 6802 8246
1473 2683 4142 5462 6861 8312

DAY - VISHNU SERIES Dr No:200
1st Prize Rs.50000/- 942611
2nd Prize Rs.7000/- 56741
3rd Prize Rs.3500/-
05474 06010 18529 41328 76332
78363 78615 80087 82505 90937
4th Prize Rs.200/-
0244 0776 1869 3774 4582 5017 6706
8255 8979 9239
5th Prize Rs.100/-
1586 1818 2764 3637 3796 4409 4791
6211 7905 8899
6th Prize Rs.50/-
0226 1519 2949 3840 5883 7516 9185
0331 1697 2997 3855 5943 7737 9327
0428 1745 3035 3868 6110 7824 9421
0631 1880 3051 3963 6149 7978 9534
0681 1899 3052 4267 6246 8093 9547
0686 2130 3217 4324 6408 8114 9630
0713 2205 3380 4422 6611 8153 9688
0744 2380 3433 4434 6701 8260 9797
0828 2504 3438 4645 6819 8341 9835
0982 2597 3472 4692 6824 8639 9918
0992 2666 3585 4828 6981 8901
1069 2726 3651 4984 7024 8907
1370 2767 3672 5055 7220 8951
1477 2780 3723 5103 7280 8993
1483 2907 3814 5658 7348 9071

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:20/08/23

SWARNALAXMI SERIES Dr No:200
1st Prize Rs.50000/- 153440
2nd Prize Rs.7000/- 75171
3rd Prize Rs.3500/-
18924 29105 31425 42647 53707
64308 75500 75700 86805 97426
4th Prize Rs.200/-
0590 2349 4262 6632 7492 7496 7999
8017 8385 9579
5th Prize Rs.100/-
1430 1624 2503 4106 4548 5014 8302
8672 8962 9041
6th Prize Rs.50/-
0126 2060 3195 4147 5530 6938 8537
0482 2102 3230 4159 5762 7262 8647
0554 2226 3366 4269 5816 7388 8661
0623 2234 3457 4340 5937 7454 8666
0666 2251 3508 4465 6070 7645 8806
0710 2307 3520 4498 6131 7693 8823
0758 2397 3572 4513 6366 7737 8937
0876 2466 3638 4798 6393 7780 9032
0931 2539 3657 5073 6489 7871 9357
1113 2605 3745 5263 6580 8025 9748
1247 2648 3984 5277 6700 8066
1392 2653 4031 5304 6701 8179
1721 2662 4067 5385 6801 8204
1896 2685 4120 5452 6906 8227
2044 2989 4131 5485 6915 8277

DAY - LION SERIES Dr No:59
1st Prize Rs.50000/- 728626
2nd Prize Rs.7000/- 96779
3rd Prize Rs.3500/-
17448 28841 39587 41377 52289
52837 63609 74258 85801 96378
4th Prize Rs.200/-
0361 0697 2297 2573 3271 5380 7941
8734 8871 9291
5th Prize Rs.100/-
1008 4176 5035 5060 6212 6540 6934
8627 9233 9840
6th Prize Rs.50/-
0035 1265 2257 3980 6381 8414 9301
0052 1328 2404 4197 6503 8431 9353
0067 1389 2437 4254 6522 8455 9355
0136 1468 2444 4300 6624 8580 9365
0216 1484 2523 4333 6837 8584 9366
0397 1594 2680 4650 7191 8622 9420
0506 1650 2687 4756 7272 8666 9473
0555 1960 2733 5034 7310 8788 9750
0620 1979 2736 5160 7350 8906 9780
0734 2013 2795 5165 7482 9047 9792
0742 2050 3100 5269 7643 9101
0953 2096 3194 5758 7849 9103
0992 2128 3524 5905 8108 9107
1207 2135 3731 5963 8138 9217
1260 2225 3744 5971 8398 9234

# లోయలో పడిన ఆర్టీసీ బస్సు

≫ 32 మంది ప్రయాణికులు తీవ్ర గాయాలు పాలయ్యారు. ఈ ప్రమాదంలో ప్రతీ ఒక్కరూ గాయాలు పాలయ్యారు. ఈ ప్రమాదం నుంచి నెల రోజులు పాప సురక్షితంగా ప్రాణాలతో బయట పడింది. పాడేరు ఘాట్ రోడ్డులో జరిగిన ఆర్టీసి బస్సు ప్రమాద సంఘటనా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పాడేరు ఆర్టీసి డిపోకు చెందిన ఎపి 31 జెడ్ 0285 నెబర్ గల త్రీస్టాప్ బస్సు విశాఖపట్నం నుంచి పాడేరు వస్తుండగా పాడేరు ఘాట్ వంజంగి కాంతమ్మ వ్యూపాయింట్ సమీపంలో పాడేరునుంచి మైదాన ప్రాంతానికి వెళ్లేందుకు ద్వీచక్రవాహనంలో ఎదురుగా వస్తుండగా ఆ ప్రదేశంలో కొండపై నుంచి ఒక చెట్టు కొమ్మ రోడ్డుకు ఆనుకొని పొడవుగా ఉంది. దీంతో ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనే అవకాశం ఉండటంతో బైక్‌ను తప్పించినా చెట్టు కొమ్మను బస్సు ఢీకొనే అవకాశం ఉండటంతో బస్సు డ్రైవర్ కిముడు సత్తిబాబు సడన్‌గా బ్రేకు వేయడంతో రోడ్డు ప్రక్కనే ఉన్న రక్షణ గోడవరకూ బస్సు వెళ్లిపోయింది.దీంతో రన్నింగ్‌లో ఉన్న బస్సు రక్షణ గోడను ఢీకొనడంతో వంద అడుగులు లోయలో దూసుకుపోయింది. విశాఖపట్నం, చోడవరంతదితర మైదాన ప్రాంతాల నుంచి పాడేరు వస్తున్న సుమారు 40 మందికి పైగా ప్రయాణికులు బస్సులో పాడేరు వస్తున్నారు. దీంతో బస్సు లోయలోకి వెళ్లిపోవడంతో ఈ ప్రామాద సంఘటనలో సబ్బవరం గ్రామానికి చెందిన నరవ నారాయణమ్మ(55) అలాగే పాడేరు మండలం బర్సింగి కొత్తూ గ్రామానికి చెందిన సీసా కొండన్న(57) అక్కడి క్కడే దుర్మరణం చెందారు. బస్సు లోయలోకి దూసుకువెళ్లిన సంఘటనా సమయంలో బస్సులో ఉన్న ప్రాయాణికులు ఆర్తనాదాలతో పాడేరు ఘాట్ అంతా మారోమోగి పోయిందనే చెప్పాలి.

సరిగ్గా ఆదివారం రోజుకు నెల రోజులు పూర్తయిన తాంగుల జ్యోతి కుమార్తె ఈ ప్రమాదంలో ప్రాణాలతో సురక్షితంగా బయటపడింది. ఈ ప్రమాదంలో మాత్రం తల్లి జ్యోతి తలకు తీవ్రంగా గాయాలు తగిలాయి. బస్సు ప్రమాద సంఘటన వార్త సమాచారం తెలుసుకున్న పాడేరు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పాడేరు పోలీసులను సంఘటనా స్థలానికి హుటాహుటిన పంపించి గాయాలు పాలైన క్షతగాత్రులను పాడేరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి 108 అంబులెన్స్‌ల్లో హుటాహుటిన తరలించి అత్యవసర వైద్యపరీక్షలు అందజేశారు. బస్సు లోయలో పడి మృతి చెందిన నారాయణమ్మ, కొండన్న మృతదేహాలను పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ సిబ్బంది,ఆర్టీసి సిబ్బంది సహాయంతో మృతదేహాలను రోడ్డుమీదకు తీసుకువచ్చి పోస్టు మార్టం నిమిత్తం పాడేరు ఆస్పత్రికి తరలించారు.బస్సు ప్రమాద సంఘటనా ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, తదితరులు సందర్శించి ప్రమాదం ఏవిధంగా జరిగిందే పరిశీలించారు.

ఇదిలా ఉండగా బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయాలు పాలై పరిస్థితి విషమంగా ఉన్న డ్రైవర్ కిముడు సత్తిబాబును,కిల్లోబోడంరాజు,బుట్టా చిన్నమ్మలను 108 అంబులెన్స్‌లో విశాఖ కెజిహెచ్‌కు హుటాహుటిన తరలించారు.బస్సు ప్రామాదంలో పి.తాతబాబు, (40)వి.కోటి(26), కె.పద్మ (23), జి.వరహాలమ్మ(40), లక్ష్మి(44), జె.సాయిమాధవి(26), బాబురావు(50), గాసన్న (60), వెంకటరమణ(42), సత్తిబాబు(38), రవిబాబు(19), ఎ.అప్పాజీ(52),పి.రఘునాథ్(38), బి.నాగేశ్వరరావు (45), ఎస్.బాబురావు(54), పెంటమ్మ (50), బి.రమణ(8), బి.చిన్నమ్మలు (45), జ్యోతి(1),కె,బోడిరాజు(39), బొంజుబాబు (52),కె.కొండబాబు(26),జిజనాగేష్(23),పి.చిట్టిబాబు(30),బి.రఘునాథ్(35),పి.సింహాద్రి(23),పద్మ(25),పి.దుర్గాభవానీ(14),సుభలక్ష్మణరావు(50),జి.జ్యోతి(28),ఎ.ప్రభ(30),కిముడు చిట్టిబాబు డ్రైవర్ 38) తీవ్ర గాయాలు పాలయ్యారు.దీంతో వీరందరినీ పాడేరు జిల్లా ఆస్పత్రికి తీసుకువచ్చి అత్యవసర చికిత్సలు అందజేసారు.క్షతగాత్రులకు అత్యవసర పరిక్షలు అందించే సహాయ కార్యక్రమంలో ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్బ నరసింగరావు,ట్రైకార్ ఛైర్మన్ సతకముల్లి బాబు, టిడిపి నాయకులు పాండురంగస్వామి, బాకూరు వెంకటరమణరాజు, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది అత్యవసర సేవలు అందించారు.ఆస్పత్రి ప్రాంగణం అంతా క్షతగాత్రుల ఆర్తనాధాలు చేశారు. క్షత గాత్రులకు అత్యవసర సేవలలపై జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ ఆరా తీశారు.

క్షతగాత్రులకు వైద్య సేవలను అందించే కార్యక్రమాలు పర్యవేక్షణ గిరిజన సంక్షే శాఖ ఉపంచాలకులు ఐ.కొండలరావు, రెవెన్యూ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పాడేరు ఘాట్‌లో లోయలోకి బస్సు దూసుకువెళ్లిన సంఘటన ఇదే తొలిసారిగా చెప్పవచ్చు.బస్సు ప్రామాదానికి కారణమైన చెట్టు కొమ్మను అగ్ని మాపక లారీతో సిఐ సుధాకర్,ఎస్ఐ రంజిత్,లక్ష్మణరావు,పోలీస్ సిబ్బంది తొలగించారు.

## పాడేరు ఘాట్‌రోడ్డు ప్రమాదంపై
# చంద్రబాబు దిగ్భ్రాంతి

**అమరావతి, ఆగస్టు 20,ప్రభాతవార్త ప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఘాట్ రోడ్డులో ఆర్టీసీ బస్సు ప్రమాదంపై టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.. బస్సులో లోయలో పడిపోయిన ఘటనలో ఇద్దరు చనిపోవటంపై విచారం వ్యక్తంచేశారు. పలువురు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోందని, బాధితులకు మెరుగైన చికిత్స అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.. సత్వర చర్యలు ద్వారా బాధితులకు సాయం చేయాలని చంద్రబాబు కోరారు.. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని, ప్రమాద ఘటనలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని చంద్రబాబు డిమాండ్‌చేశారు.

## వారం - వర్జ్యం

**21-8-2023 సోమవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ
పంచమి రా.09-24; చిత్త తె.03-21
వర్జ్యం ఉ.10-21 ల 12-02
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు ధన లాభం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**వృషభం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. బంధువులను కలుసుకుంటారు.

**మిథునం:** ఆకస్మిక ధన లాభం. వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** ధార్మిక చింతన అలవడుతుంది. ఆరోగ్యం బాగుంటుంది.

**సింహం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**కన్య:** దేశాంతర ప్రయాణం చేస్తారు. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**తుల:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపారులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**వృశ్చికం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**ధనుస్సు:** దేశాంతర ప్రయాణం చేస్తారు. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# వర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ గత ప్రభుత్వం దారిలోనే!



ఆంధ్ర యూనివర్సిటీ


నాగార్జున యూనివర్సిటీ

## స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణపై తకరారు

### ఈ వారంలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 20, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విశ్వ విద్యాలయాల్లో అధ్యాపక పోస్టుల భర్తీకి ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది. ఈ విషయంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చూపిన మార్గం కాకుండా గత తెలుగుదేశం ప్రభుత్వం నడిచిన దారిలోనే ప్రస్తుత వైఎస్సార్సీ ప్రభుత్వంకూడా నడుస్తున్నట్లుతెలుస్తుంది. 2009/10 తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల భర్తీ జరగలేదు. 2013లో కొన్ని యూనివర్సిటీలు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చినా అవి స్క్రూటినీ స్థాయిలోనే ఆగిపోయాయి. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చాక యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి చర్యలుచేపట్టింది. తొలి మూడు సంవత్సరాలు పోస్టుల భర్తీపై ఆసక్తి చూపని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 2018లో ఏకంగా వెయ్యికి పైగా పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేన్లు జారీ చేసింది. ఈ క్రమంలో ఏపిపిఎస్సీ ద్వారా స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించింది. ఈ స్క్రీనింగ్ టెస్ట్‌లో అర్హత సాధించిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చేలా ప్రణాళికా రూపొందించింది. స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణ, ఫలితాలు విడుదల వరకు మాత్రమే ప్రభుత్వం ముందుకు వెళ్లింది. అయితే పోస్టుల భర్తీ విషయంలో కొన్ని వివాదాలు రావడంతో అవి కోర్టులకుఎక్కాయి. అప్పటినుంచి ఈ పోస్టుల విషయంలో చాలామంది అర్హులైన నిరుద్యోగులు ప్రభుత్వాన్ని సంప్రదించినా, ధర్నాలు చేసినా, కోర్టులను ఆశ్రయించిన ఫలితం లేకుండా పోయింది. అయితే స్క్రీనింగ్ టెస్ట్ క్వాలిఫై అయిన కొందరు సుప్రీంకోర్టును ఆ శ్రయించారు. ప్రస్తుతం ఆ కేసు వివరాలు కోర్టు పరిధిలో ఉన్నట్లు సమాచారం. యూనివర్సిటీలో స్క్రీనింగ్ టెస్ట్ అర్హత పరీక్షపై యూనివర్సిటీ వర్గాలు భగ్గుమంటున్నాయి. పిహెచ్‌డి, యూజీసీ నెట్, సెట్, బోధనలో అనుభవం ఉన్నాకూడా మళ్లీ అర్హతపరీక్ష రాయడంపై వర్సిటీల స్థాయిలో నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అన్ని అర్హతలు సాధించిన తర్వాత తమకు పిహెచ్‌డి వచ్చిందంటూ పేర్కొంటున్నారు. యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ విషయంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రెండు పర్యాయాలు పోస్టులు భర్తీని చేపట్టారు. ఆయన హాయాంలో 2006, 2009/10 లలో పోస్టుల భర్తీకి సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. యూనివర్సిటీ నియమ నిబంధన లకు అనుగుణంగా అప్పట్లో ఎటువంటి అర్హత పరీక్ష నిర్వహించకుండానే పారదర్శకంగా పోస్టులను భర్తీ చేశారు. ఇప్పటికి యూనివర్సిటీలు మనగలుగుతున్నాయంటే ఆయన పుణ్యంగానే భావించాలి. యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొపెసర్ పోస్టుల భర్తీకి అవసరమైన పిహెచ్‌డి అర్హత, నెట్ లేదా సెట్ అర్హతను పరిగణనలోనికి తీసుకుంటారు. నాటి వైఎస్సార్ చేపట్టిన అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులభర్తీని నేడు స్క్రీనింగ్‌టెస్ట్ పేరుతో వైఎస్సార్ ఆలోచనను వెనక్కి నెట్టినట్లు అర్థమవుతుంది.

**యూజిసి నిబంధనలు కూడా**

యూనివర్సిటీల్లో పోస్టుల భర్తీపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ కూడా కనీస అర్హత పిహెచ్‌డి ఉండాలని యూజిసి నెట్, పరీక్షలు అర్హత కలిగితే అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు ఎలిజిబిలిటి ఉంటుందంటూ నిరుద్యోగులు పేర్కొంటున్నారు. అన్ని రకాల అనుమతులను యూజిసి ఇస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం స్క్రీనింగ్ టెస్ట్ పేరుతో అభ్యర్థులను ఇరుకును పెట్టేలా చేస్తుందని వాపోతున్నారు. దాదాపు 20ఏళ్ల అనుభవం ఉన్నవారు స్క్రీనింగ్ టెస్ట్ విషయంలో ఆందోళన చెందుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మరో వారం రోజుల్లో వర్సిటీలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్_కి సంబంధించి ఆయా యూనివర్సిటీలు వేర్వేరుగా నోటిఫికేషన్లు విడుదల చేయనున్నాయి. వీటికి ఏపిపిఎస్సీ ద్వారా స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించాలని నిబంధన పెట్టనున్నట్లు సమాచారం. అయితే ఇప్పటికే అన్ని యూనివర్సిటీల్లో వందల సంఖ్యలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, టిచింగ్ అసిస్టెంట్లు, గెస్ట్ ఫ్యాకల్టీలు ఎంతోమంది విధులు నిర్వహిస్తున్నారు. వీరు ఆయా సబ్జెక్టులకే పరిమితం కావడంతో బోధనలో వారికి అనుభవం ఉంది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వారిలో ఆందోళన వ్యక్తమవుతుంది. స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణ జరిగితే తాము నష్టపోతామంటూ వాపోతున్నారు.

**సిఎం తన నిర్ణయంపై పునరాలోచన చేయాలి**

యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ విషయంలో సీఎం జగన్మోహనరెడ్డి తన నిర్ణయంపై పునఃపరిశీలన చేయాలని నిరుద్యోగులు వేడుకుంటున్నారు. స్క్రీనింగ్ టెస్ట్ కాకుండా ఇంటర్వ్యుల ద్వారా చేపట్టాలని పలువురు నిరుద్యోగ అభ్యర్థులు విన్నవిస్తున్నారు. ఎక్కువమంది నిరుద్యోగులు యూనివర్సిటీలో పోస్టుల కోసం ఎదురుచూస్తుండగా ప్రభుత్వం పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తంచేసినా స్క్రీనింగ్ టెస్ట్ పేరుతో అలజడిని నింపినట్లు వారు పేర్కొంటున్నారు. సీఎం జగన్మోహనరెడ్డి తన తండ్రి మార్గాన్ని అనుసరించి యూజిసి నిబంధనలకు అనుగుణంగా యూనివర్సిటీలకు స్వయం ప్రతిపత్తి కల్పించి స్క్రీనింగ్ టెస్ట్‌ని నిలిపివేసి పోస్టుల భర్తీని చేపట్టాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులైన పిహెచ్‌డి డాక్టరేట్ హోల్డర్స్ వేడుకుంటున్నారు.





# భక్తుల భద్రతకు అన్ని జాగ్రత్తలు!

### చిరుత, ఎలుగుబంటి సంచారంపై పుకార్లు వద్దు:అటవీశాఖ డిఎఫ్ఒ శ్రీనివాస్

**తిరుమల, ఆగస్టు 20ప్రభాతవార్తప్రతినిధి:** దట్టమైన శేషాచలం అటవీప్రాంతంలో ఉన్న తిరుమలకు వచ్చే నడకదారులు, ఘాట్‌రోడ్లు ఇటీవల కొద్ది రోజులుగా చిరుతపులుల, ఎలుగుబంట్లు సంచారంతో భక్తులు హడలిపోయారు. నడకమార్గంలో ఇద్దరు చిన్నారులపై చిరుత దాడి చేయడం, ఓ బాలికను చంపి తినేయడం విషాదఘటన జరిగింది. దీంతో అప్రమతనతమైన టిటిడి అధికారులు, పోలీసు, అటవీశాఖ అధికారులు స్పందించి నడకమార్గంలో చిరుతల కదలికలను గమనిస్తూ సిసికెమెరాల ట్రాఫ్ చేస్తూ బోనుల్లో బంధీచేస్తున్నారు. ఇప్పటి వరకు నడకమార్గాల్లో సంచరిస్తున్న మూడు చిరుత పులులను బంధించి తిరుపతి ఎస్వీజూకు తరలించారు. ఇక ఎలుగుబంట్లు సంచారంపై ఫోకస్ పెట్టి వాటి కదలికలను గమనిస్తూ పట్టుకునేందుకు ప్రత్యేకంగా మహారాష్ట్ర నుండి తెప్పించిన అధునాతన 6బోనులు ఏర్పాటు చేశారు. తిరుమల కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో భక్తులకు పూర్తి రక్షణ కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, కెమెరాలతో నిఘా ఉంచామని టిటిడి అటవీ శాఖ డిఎఫ్ఓ శ్రీనివాస్ తెలిపారు.

నడకమార్గంలో భక్తులకు సూచనలు చేస్తూ, గుంపులుగా వెళ్లేలా చూస్తూ, భద్రత సిబ్బందిని వారితో బాటు నడిచేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. గాలిగోపురం వద్ద నుంచి ఏడవమైలు మీదుగా లక్ష్మీనరసింహా స్వామి ఆలయం వరకు మెట్ల మార్గంలో వందమంది వరకు భక్తులను గుంపుగా పూర్తి రక్షణవలయంలో కొండకు పంపుతున్నారు. రక్షణవలయంగా భద్రత సిబ్బందిని, వారిచేతుల్లో ఊతకర్రలు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. కాలిబాటలో వదంతులు ప్రచారం చేయొద్దని కోరారు.

# జగ్గయ్యపేట ఊర చెరువు ఆయకట్టుకు సమృద్ధిగా సాగునీరు

## ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఊరచెర్వు ఆయకట్టు సాగు భూములకు నీటి కొరతలేదని, రైతులందరికి సమృద్ధిగా పంటలకు సాగునీరు అందిస్తున్నామని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఆదివారం ఊర చెరువు ఆయకట్టులో సాగులోవున్న వరి మాగాళులను ఆయన పరిశీలించారు. జిల్లాలో మేటి పర్యాటక కేంద్రంగా జగ్గయ్యపేట ఊర చెర్వును అభివృద్ధి పరుస్తున్నామని, ఇలాంటి మంచి పనులు జరుగుతుంటే అభినందించాల్సిన ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేస్తూ విమర్శలు, ఆరోపణలు ఎగదోయటం సమంజసం కాదన్నారు. చెర్వు ఆధునీకరణ వలన ఆయకట్టు రైతులకు సాగునీటి సమస్య వస్తుందని ఆరోపణలు చేయటంలో నిజం లేదని, వెయ్యి ఎకరాల సాగుకు అవసరమైన నీరు ఊర చెర్వులో ఉంటుందని, ఆయకట్టు కింద కేవలం 3 వందల ఎకరాలు మాత్రమే సాగులోవున్న విషయాన్ని ప్రతిపక్షాలు గ్రహించాలని అన్నారు. వాస్తవాలు తెలుసుకుని నిష్పక్షపాతంగా ప్రతిపక్షాలు మాట్లాడాలే గాని నోటికివచ్చినట్లు అబద్ధాలు ప్రచారం చేయబూనటం మంచిది కాదన్నారు.

అనంతరం యర్రకాల్వ, వేపల వాగు పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. ఇరిగేషన్ శాఖద్వారా యర్రకాల్వలో పేరుకు పోయిన గుర్రపుడెక్క (తూటు కాడ) తొలగింపుకు రూ.40 లక్షల నిధులతో యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టినట్లు వివరించారు. చెరువు పక్కన వాకర్స్ నిర్మాణాల విషయమై కాంట్రాక్టర్‌కు పలు సూచనలిచ్చారు. కాగా 7వ సచివాలయం పరిధిలో గడప గడపకు మీ ప్రభుత్వం కార క్రమంలో భాగంగాకొత్తబంగారుపేటలో ఆయన పర్యటించారు. స్థానికుల వినతి మేరకు రూ.2 లక్షలతో నూతన డ్రైనేజీ నిర్మాణం, లక్ష రూపాయలతో వీధి బోరు పంపు నిర్మాణం చేపడుతూ పనులకు శంకుస్థాపనచేశారు.


ఊరచెర్వు ఆయకట్టు సాగు భూములు పరిశీలిస్తున్న ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

# సిడబ్ల్యూసి మెంబర్‌గా రఘువీరాకు భారీ బాధ్యత

## పెద్దగుర్తింపును ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టాన వర్గం

### ఇక క్రియాశీలక రాజకీయాల్లోకి

**అనంతపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త బ్యూరో :** మాజీ మంత్రి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు నీలకంఠాపురం రఘువీరారెడ్డిని సిడబ్ల్యూసి మెంబర్‌గా కాంగ్రెస్ అగ్రనాయకత్వం నియమించింది. కాంగ్రెస్ పార్టీలో సీనియార్టీని కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి రఘువీరారెడ్డికి పెద్ద బాధ్యతలు అప్పగించింది. సిడబ్ల్యూసి మెంబర్‌గా నియమించి మంచి గుర్తింపు ఇచ్చిందని చెప్పవచ్చు. రఘువీరారెడ్డి ఇక కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించే అవకాశం ఉంది. ముఖ్యంగా దేశ రాజకీయాల్లోనే కాక ఎపి రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున రాబోయే రోజుల్లో క్రియాశీలకం కానున్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా గతఎన్నికల సమయంలో పని చేశారు. గత శాసనసభ, ఎంపి ఎన్నికల్లో కళ్యాణదుర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో ఒక్క అసెంబ్లీ స్థానంకానీ, లోక్ సభ స్థానం కానీ కాంగ్రెస్ పార్టీ గెలుచుకోలేక పోయింది. ఆ ఎన్నికల్లో వైఎస్సార్సీ హవాతో, ప్రధాన ప్రతిపక్షమైన టిడిపి కూడా కోలుకోలేని స్థితిలో దెబ్బతినింది. ఈ నేపథ్యంలో ఏడాదిపాటు పిసిసి అధ్యక్షునిగా పని చేశారు. ఆ తర్వాత డాక్టర్ శైలజానాథ్‌కు పిసిసి అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు.



ఆ తర్వాత రాజకీయాలకు దూరంగా ఉంటూ స్వగ్రామమైన నీలకంఠాపురంలోనే వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతూ, మరోవైపు నీలకంఠాపురం గ్రూప్ ఆఫ్ టెంపుల్స్‌ను అద్భుతంగా నిర్మించారు. గ్రూప్ ఆఫ్ టెంపుల్స్‌ను నిర్మించి రాష్ట్రంలోనే గుర్తింపు వచ్చే విధంగా చేశారు. పూర్తి ఆద్యాత్మిక భావాలతో నీలకంఠాపురంలో సామాన్య జీవితాన్ని గడుపుతూ వచ్చారు. ఇటీవల జరగిన జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ పరిశీలకునిగా రఘువీరారెడ్డిని కాంగ్రెస్ అధిష్టాన వర్గం నియమించింది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో రఘువీరారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కొంత రఘువీరారెడ్డి కృషి కూడా ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టాన వర్గం కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యునిగా రఘువీరారెడ్డిని నియమిస్తుందని కాంగ్రెస్ అభిమానులు ఆశిస్తువచ్చారు. ఈ పరిస్థితుల్లో సిడబ్ల్యూసి మెంబర్‌గా రఘువీరారెడ్డిని కాంగ్రెస్ అధిష్టాన వర్గం నియమించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వచ్చింది. నీలకంఠాపురం రఘువీరారెడ్డి అనంతపురం జిల్లాలోని మడకశిర, పెనుకొండ, కళ్యాణదుర్గం అసెంబ్లీ స్థానాల్లో వివిధ సందర్భాల్లో గతంలో పోటీ చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి అత్యంత ఆప్తులైన వారిలో రఘువీరారెడ్డి ఒకరు. 1989 ఎన్నికల్లో మడకశిర నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రఘువీరారెడ్డి పోటీ చేసి గెలుపొందారు. ఆ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి నరయ్యగౌడ్‌ను ఓడించారు. 1994 ఎన్నికల్లో అదే మడకశిర స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగాపోటీ చేసి టిడిపి అభ్యర్థి వైటి ప్రభాకర్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్.రఘువీరారెడ్డి మడకశిర నుంచి టిడిపి వీరేగౌడ్‌ను ఓడించి గెలుపొందారు. 2004లో కూడా రఘువీరారెడ్డి ఎమ్మెల్యేగా మడకశిర నుంచి గెలుపొందారు. 2009 ఎన్నికల నాటికి మడకశిర ఎస్సీ నియోజకవర్గం రావడంతో కళ్యాణదుర్గం శాసనసభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రఘువీరారెడ్డి పోటీ చేసి విజయం సాధించారు. 2004, 2009లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రాష్ట్ర క్యాబినెట్‌లో ఉన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రి వర్గంలో క్రియాశీలకంగా పని చేశారు. 2014లో పెనుకొండ నుంచి, 2019లో కళ్యాణ దుర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్.రఘువీరారెడ్డి పోట చేసి ఓడిపోయారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టాన వర్గం సిడబ్ల్యూసీ మెంబర్‌గా ఎన్.రఘువీరారెడ్డిని నియమించడంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మళ్లీ చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నారు.

## అవుకు సౌర విద్యుత్తు కేంద్రానికి

# 23న సిఎం శంకుస్థాపన

**విజయవాడ, ఆగస్టు 20,ప్రభాతవార్తప్రతినిధి:** అవుకు సౌర విద్యుత్తు కేంద్రానికి ఈ నెల 23న నంద్యాల జిల్లా అవుకు మండలంలోని కొండ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న సౌర విద్యుత్తు కేంద్ర నిర్మాణ పనులను సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి విజయవాడ (తాడేపల్లి)లోని తన క్యాంపు కార్యాలయం నుంచి వరు ్చవల్ విధానంలో ప్రారంభిస్తారు. ఇందుకు సంబంధించి పిక్కిళ్ళ పల్లెతండా సమీపంలో ఫైలాన్ ఏర్పాటు చేస్తున్నారు. అవుకు మండలంలోని ఉప్పలపాడు, జూనేఊతల, మారేమడగుల పరిసరాల్లో దాదాపు 8వేల ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించారు. విజయవాడకు చెందిన గ్రీన్‌ఫీల్డు ఎనర్జీ సంస్థ ఆధ్వర్యంలో నిర్మాణాలు చేపట్టనున్నారు. దాదాపు రూ.800కోట్లు అంచనా వ్యయంతో పనులు ప్రారం భించనున్నారు. పలక అమరికకు వీలుగా కొండలను చదును చేయనున్నారు. ఉన్నతాధికార ఆదేశాల మేరకు స్థానిక రెవెన్యూ సిబ్బంది ఏర్పాట్లును పరిశీలిస్తున్నారు.

# తండోపతండాలుగా భక్త జనం, నిబంధనలు ప్రశ్నార్థకం


శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శనానికి నిరీక్షిస్తున్న భక్తులు

## సామాన్య భక్తుల పరిస్థితి అగమ్యగోచరం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 20 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఈ దివ్యక్షేత్రానికి రోజు రోజుకు వస్తున్న భక్తుల సంఖ్యగణనీయంగా పెరుగుతుంది. వేదికల మీద రాబోవు రోజుల్లో తిరుమల కన్నా శ్రీకాళహస్తి ప్రాశస్త్యం పెరుగుతుందని ఉపన్యాసాలిచ్చే నాయకులు ఆ దిశగావచ్చే భక్తులకు సదుపాయాల కల్పనలో దృష్టి పెట్టడం లేదు. పటిష్టమైన సెక్యూరిటి వ్యవస్థ లేదు. దాంతో విఐపిలు వస్తే సాక్షాత్తు శివయ్యే అల్పాహారం కాని భోజనం(నైవేద్యం) ఆలస్యంగా చేయాల్సిన దుస్థితి చోటు చేసుకుంది. అలా కాకుండా తిరుమల తరహాలో భక్తులు వస్తారని గొప్పలు చెప్పుకోవటం కాదు. దానికి తగిన వ్యవస్థను పాలకులు రూపొందించాలి. ముఖ్యంగా అతిథులు వస్తే దేవునికే భోజనం ఆలస్యంగా పెట్టె విధానం మారాలంటే ఇక్కడ పటిష్టమైన సెక్యూరిటి వ్యవస్థ ఉండాలి. వచ్చే అతిథులకు ఇక్కడ ఆచార వ్యవహారాల గురించి తెలపాలి. సమయ పాలనపై పాలకులకే చిత్తశుద్ధి లేకుంటే ఇక భక్తులకు ఎలా ఉంటుంది?

**తండోపతండాలుగా జనం:**

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చే భక్తులు స్వామి అమ్మవార్ల సుదర్శనం కోసం తహ తహ లాడుతారు. కానీ ఇక్కడకు వచ్చే విఐపిలకు అధికారులు, పాలకులు, సిబ్బంది ఇచ్చే ప్రాధాన్యత సామాన్య భక్తులకు ఇవ్వటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి. దాంతో ఎంతో భక్తి భావంతో వచ్చే వారు నిరాశతో తిరుగుపయనమౌతున్నారు. ఇక్కడ పలుకుబడికే ప్రాధాన్యత ఇస్తున్నారు. దేవాదాయశాఖ స్పష్టంగా విఐపిలకు ప్రత్యేకంగా దర్శనం టైమింగ్స్ కేటాయించాలని ఆదేశించారు. ధర్మకర్తల మండలి తీర్మానాలు, ఉన్నతాధికారుల ఆదేశాలు ఇక్కడ దిగదుడుపుగా మారింది. దాంతో పలుకుబడి, దళారులకు ఉన్నంత ప్రాధాన్యం సామాన్య భక్తులకు, ఆలయానికి విరాళాలు అందించే భక్తులకు లభించటం లేదు. రూ.200దర్శన టిక్కెట్లు 1293 రూ.50ల టిక్కెట్లు 477 విక్రయించినట్లు సమాచారం గతంలో ఈ ఆదాయం కూడా దళారుల జేబుల్లో పోయేది. ఛైర్మెన్ అంజూరు తారక శ్రీవాసులు దీనిని కట్టడి చేసారు. విఐపిల పేరుతో దళారుల దోపిడికి చెక్ పెట్టారు. దాంతో దళారులు కూడా టిక్కెట్లు కొనుగోలు చేసి వెళ్లటం వల్ల ఆలయ ఆదాయం పెరుగుతుంది. ఉదయం నుంచి ఆయన కంచుగడప వద్ద తిష్ట వేసి పర్యవేక్షించారు.

**గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది. ఆదివారం మధ్యాహ్నం వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2202 మంది. రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 878, రూ.1500ల టిక్కెట్లుతో 260మంది., రూ.2500ల టిక్కెట్లు 206, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 62 మంది పూజలుజరిపించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది. ఇక అభిషేకాలు కూడా గణనీయంగా జరిగాయి. అభిషేకాలు 72 మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం 26. రికార్డు స్థాయిలో నిర్వహించారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 5వేలు జరిగాయి. ఓ వైపు పూజలు జరుపుకునే భక్తులు మరో వైపు సామాన్య భక్తులు, ఇంకొక వైపు విఐపిల తాకిటితో కిట కిట లాడింది.

# నేడు గరుడపంచమి!

## తిరుమలలో గరుడసేవ ఉత్సవం

### భక్తులకు మహద్భాగ్యం



**తిరుమల, ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రమైన శ్రావణమాసంలో సోమవారం గరుడ పంచమి ఘడియలు రావడంతో (నేడు) కలియుగ వైకుంఠం తిరుమలలో ఏడుకొండల వేంకటేశ్వర స్వామి గరుడసేవ జరగనుంది.

ప్రతి ఏడాది గరుడపంచమి వేడుకలు తిరుమలలో నిర్వహిస్తారు. నూతన దంపతులు తమ వైవాహిక జీవితం ఆనందదాయకంగా ఉండేందుకు, స్త్రీలు తమకు పుట్టిన సంతానం గరుడునిగా బలశాలిగా, మంచి వ్యక్తిత్వం గలవాడిగా ఉండేందుకు గరుడ పంచమి పూజ చేస్తారు. ఏడుకొండలవాడికి ఏడాదిలో జరిపించే ఉత్సవాల్లో బ్రహ్మోత్సవాల్లో గరువసేవకు అత్యంత ప్రాధాన్యత ఉంది. నేటి రాత్రి 7గంటల నుంచి 9 గంటల వరకు గరుడసేవ తిరుమల మాఢవీధుల్లో జరగనుంది. ఇప్పటికే ఈనెల 1వతేదీ మంగళవారం పౌర్ణమిఘడియరోజు ఏడుకొండలవాడికి గరుడసేవ జరిగింది.

# రైల్వే డీజిల్ షెడ్డు కార్మికుడిని కబళించిన మృత్యువు..


రైల్వే డీజిల్ ఇంజన్‌లో చోటు చేసుకున్న ప్రమాదం (ఇన్‌సెట్ మృతి చెందిన కార్మికుడు శాంతారాం)

## శాంతారాం మృతికి సమన్వయ లోపమే శాపమా?

### రైల్వే వర్గాల్లో తీరని విషాదం..

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 20 ప్రభాతవార్త:** జీవితమనే రంగస్థలంపై మృత్యువు దేవత రాక మానదు.. తన నటనా చాతుర్యాన్ని ప్రదర్శించక మానదు.. అని మరోసారి నిరూపితమైంది. రాష్ట్రంలోని, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ ప్రధాన కేంద్రంలోని డీజిల్ షెడ్‌లో పని చేస్తున్న డి.శాంతారం (55) అనే కార్మికుడు ఆదివారం విధులు నిర్వహిస్తుండగా సమన్వయ లోపం కారణంగా మృత్యువు కబళించి మృతి చెందాడు. ఈ ప్రమాద ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక రైల్వే డీజిల్ షెడ్ యాంత్రిక విభాగం, పవర్ ప్యాక్‌సెక్షన్‌లో టెక్నీషియన్-1గా పని చేస్తున్న శాంతారాం తన రోజు వారి విధుల్లో భాగంగా ఆదివారం ఉదయం డీజిల్‌షెడ్‌లో 16603 డీజిల్ ఇంజిన్‌లో యాంత్రిక విభాగంలో పని చేస్తున్న సమయంలో, డీజిల్ ఎలక్ట్రికల్ వింగ్‌లో పని చేస్తున్న అనిల్ కంప్లేషర్ ఫ్యాన్‌కు చెందిన బటన్ నొక్కడంతో అప్పటికే ఇంజిన్‌లో పని చేస్తున్న శాంతారం కంప్లేషర్ ఫ్యాన్ వేగానికి తునాతునకలై మృతి చెందాడు. శాంతారంకు భార్య కల్పన భాయి, వేద, శ్రావ్య అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ప్రమాద సమాచారం తెలియగానే రైల్వే వర్గాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. అదనపు డీఆర్‌ఎంలు సూర్యనారాయణ, సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ ప్రభావతి, గజలక్ష్మి, సీనియర్ డిఎంఇ మంగాచార్యులు, అదనపు సిఎంఎస్ డాక్టర్ మురళీ మోహన్, డిఎంఓ డాక్టర్ శశికాంత్‌రెడ్డి, డిఎస్‌సి మురళీకృష్ణ, వన్‌టౌన్ సిఐ రామసుబ్బయ్య, ఐపిఎఫ్ బెనయ్య, స్థానిక వన్‌టౌన్, ఆర్‌పిఎఫ్ దళానికి చెందిన సిబ్బంది, ఎడిఎంఇ నవీన్‌కుమార్, మజ్దూర్ యూనియన్ డివిజన్ కార్యదర్శి విజయ్‌కుమార్, కోశాధికారి శ్రీనివాస్‌శర్మ, ఎంప్లాయీస్ సంఘ్ డిప్యూటీ డివిజనల్ క ఆర్యదర్శి మల్లికార్జున, డీజిల్ షెడ్‌కు చెందిన కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు షెడ్డుకు చేరుకుని ఇంజిన్‌లో ఇరుక్కుపోయిన మృతదేహాన్ని తీసే చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా.. ఈ విషాదభరిత దుర్ఘటనకు సంబంధించి అంతర్గతంగా శాఖ పరంగా అంతర్గత విచారణ జరిపి బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, బాధిత కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని రైల్వే అధికార వర్గాలు తెలిపాయి.

# ప్రధాని కనుసన్నల్లో ఎపి ప్రభుత్వం పనిచేస్తోంది

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**విజయవాడ, ఆగస్టు 20, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో సిఎం జగన్ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ కనుసన్నల్లో పనిచేస్తోందని సిపిఐ నేత డాక్టర్ కె.నారాయణ వ్యాఖ్యానించారు. కేంద్రం ఎటువంటి బిల్లు ప్రవేశపెట్టినా జగన్ వెనుకా ముందులేకుండా, అధ్యయనం లేకుండా సమర్థిస్తున్నారని తెలిపారు. బిజెపి, వైఎస్సార్సీ పేరు మాత్రమే మార్పు, రెండు పార్టీలు ఒక్కటేనన్నారు. ఎపికి, తెలంగాణాకు ప్రధాన శత్రువు బిజెపినే అన్నారు. విజయవాడలో ఈ రోజు డాక్టర్ కె.నారాయణ మీడియాతో మట్లాడుతూ సిఎం జగన్ ప్రభుత్వంపై పలు విమర్శలు చేసారు. జగన్ సిబిఐ విచారణలో జాప్యానికి కారణం ఇదేనన్నారు. ప్రధానికి అనుకూల రీతిలో వ్యవహరిస్తున్నారు కాబట్టే జగన్‌పై ఎటువంటి చర్యలు లేవన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత సుదీర్ఘకాలం బెయిల్‌పై బయట ఉన్న వ్యక్తి జగన్ అని చురకలు అంటించారు. ఆర్థిక నేరాలు చేసినట్లు ఆధారాలు ఉన్న జగన్ బయటే ఉన్నారన్నారు. సిబిఐ కుడా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉందన్నారు. విభజన చట్టం అమలు చేయకుండా రాష్ట్రాన్ని నాశనం చేసారని విమర్శించారు. అనుకూలరీతిలో ఉంటే ఒక విధంగాను, వ్యతిరేకంగా ఉంటే మరో విధంగా జగన్ తీరు ఉందని, తెలంగాణాలో ఏపీ ప్రభుత్వాలు బిజెపితోనే ఉన్నాయన్నారు. ఎపిలో టిడిపి, జనసేనలు కుడా



భారతీయ జనతా పార్టీతోనే ఉండటం దురదృష్టమన్నారు. వాళ్ల ఎజెండా ముఖ్యమంత్రి కావడం, తమ ఎజెండా ప్రజల సమస్యల పరిష్కారమన్నారు.

మోడీ శంకుస్థాపన చేసిన రాజధాని అమరావతి ఆగిపోయిందన్నారు,.దగ్గుబాటి పురం దేశ్వరి మంచి నాయకురాలేన్నారు. బిజెపిలో ఉండి ఆమె ఏమీ చేయలేరని నారాయణ అన్నారు. ఎపి బిజెపి అధ్యక్షురాలిగా ఆమె రాష్ట్రానికి ఏమీ చేస్తారని ప్రశ్నించారు. బిజెపి కేంద్ర పెద్దలు జగన్‌తో కలిసి ఉంటారన్నారు. పవన్‌తో పొత్తు అంటార న్నారు. మతోన్మాద భారతీయ జనతాపార్టీకి ఎవరు మద్దతు ఇచ్చినా వాళ్ల తమకు రాజకీయ ప్రత్యర్థులేనన్నారు. సిపిఐ చేపట్టిన బస్సు యాత్రకు మించి స్పందన లభిస్తోందన్నారు.

వార్త

మేధ పెరిగే కొద్దీ ప్రతి మనిషిలోని ప్రత్యేకతను గుర్తిస్తాం. సగటు మనుషులకు మనుషులంతా ఒక్కటిగానే కన్పిస్తారు.

-బ్లైజ్ పాస్కల్

# హింసలేని ఎన్నికలు పాక్‌లో సాధ్యమా?


ఉగ్రకార్యకలాపాలు, ఉగ్రస్థావరాలకు పెట్టిందిపేరుగా ఉన్న పాకిస్థాన్‌లో నెలకొన్న అంతర్గత ఆర్థిక సంక్షోభంనుంచి బయటపడిందనుకుంటే ఇపుడు రాజకీయ అస్థిరత వెంటాడుతోంది. ప్రస్తుత సంకీర్ణ కూటమి ప్రభుత్వ ప్రధానిషెహబాజ్ షరీఫ్‌ప్రభుత్వాన్ని రద్దుచేసి ఎన్నికలకు వెళ్లారు. దీనితో ఇపుడు ఆపద్ధర్మ ప్రధాని పాక్ పాలనను కొనసాగిస్తున్నారు. అయితే ఈసారైనా గతానికి భిన్నంగా స్వేచ్ఛగా ఎన్నికలు జరుగుతాయా అనుకుంటే అదిపారపాటే. 336 స్థానాలున్న నేషనల్ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా దేశాధ్యక్షుడికి ప్రధాని సిఫారసు చేయడంతో ఇపుడు ఆపద్ధర్మ ప్రభుత్వం కొనసాగుతోంది. 2014నుంచి చూస్తే పాక్‌లోజరిగిన ఎన్నికలన్నీ కూడా రక్తసిక్తమే. సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న సమయంలో హింస ఎప్పుడూ అక్కడ సాంప్రదాయంగా నమోదవుతోంది. డజన్లకొద్దీ జరిగిన బాంబు పేలుళ్లు, దాడుల్లో 2013 ఎన్నికలపుడు వందలమంది చనిపోయారు. ఖైబర్ ఫక్తూన్క్వాలో పేలుళ్ల కారణంగా అవామి నేషనల్‌పార్టీ ఎన్నికల ప్రచారమే నిలిపివేసింది. దక్షిణాసియా ఉగ్రవాద గణాంకాలుసేకరించేపోర్టల్ ప్రకారంచూస్తే ఆకాలంలో మొత్తం రెండువేలకుపైగా కేసులు నమోదయ్యాయి. ఐదువేలమంది చనిపోయారు. ఇక 2018లో కొంతద సజావుగానే జరిగినా ప్రత్యర్థులే లక్ష్యంగా హత్యలు, ఆత్మాహుతి దాడులు జరిగాయి. రాజకీయ పార్టీల సమావేశాలు కాకుండా పోటీచేసే నాయకులపైనే ఉగ్రవాదులు గురిపెట్టారు. మొత్తం 164 భారీ దాడులుజరిగితే 600 మందికిపైగా చనిపోయారు. భద్రతాధికారులు, సాధారణ పౌరులేకాకుండా వివిధ పార్టీల కార్యకర్తలు సైతం మృతిచెందారు. వచ్చే ఏడాదిప్రారంభంలో ఇపుడు మళ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈకారణంగా చూస్తే ఈ ఏడాది మొదటి ఆరునెలల్లోనే 230 దాడులు జరిగాయి.500 మందికిపైగా చనిపోయారంటే గతంకంటే ఎక్కువేనని చెప్పాలి. ఇక పార్టీలపరంగాచూస్తే అవామి నేషనల్‌పార్టీ ఐదేళ్లకాలంలోనే ఎక్కువగా దాడులు జరిగాయి. ఎన్నికలముందు పార్టీకార్యకలాపాలు నిలిపివేయాలన్న ఒత్తిళ్లుకూడా పార్టీ అధినేత ఎదుర్కొన్నారు. ఇపుడు ఐసిస్ ఖొరాసన్, పాకిస్థాన్ తెహ్రీక్ తాలిబన్ సంస్థలు పాక్‌లో ఉగ్ర కార్యకలాపాలకు కేంద్ర బిందువు అయ్యాయి. ఈ సంస్థల దాడులే ఎక్కువ ఉన్నాయి. అప్ఘానిస్థాన్‌తోసరిహద్దు పంచుకోవడం వల్లకూడా కొంత ఉగ్రవాదం మరింత పెరుగుతున్నదనడానికి కారణం అనే చెప్పాలి. ఇపుడు జరగబోయే ఎన్నికలు కూడా అటు సంకీర్ణ కూటమి ప్రభుత్వానికి ప్రస్తుతం జైలులో ఉన్న ఇమ్రాన్ పార్టీ పిటిఐకి అగ్నిపరీక్ష వంటివని చెప్పాలి. దేశంలో సార్వత్రిక ఎన్నికలకు ముందు పాకిస్థాన్ అప్ఘాన్ తాలిబన్ సర్కారుతో కఠిన వైఖరిని సర్దుబాటుచేసుకుని పరిష్కారంచేసుకోవాల్సి ఉంటే పరిస్థితులు కొంత మెరుగుపడతాయని పాక్ మాజీ మంత్రులు, సీనియర్లు చెపుతున్నారు. ఈపరిస్థితుల్లో ప్రస్తుతం షెహబాజ్ హుస్సేన్ సంకీర్ణ ప్రభుత్వంలో ప్రధాన పార్టీలంటూ ఉంటే నవాజ షరీఫ్ ముస్లింలీగ్, భుట్టో పీపుల్స్ పార్టీ, ఇమ్రాన్ సొంత పార్టీ పిటిఐల మధ్యనే ప్రధాన పోటీ ఉంటుందనడంలో అతిశయోక్తిలేదు. ఏదిఏలా ఉన్నా ఇపుడు ఖైబర్‌ఫక్తూన్క్వా రాష్ట్రం మొత్తం ఉగ్రచర్యలతో అతలాకుతలం అవుతున్నది. ఈనేపథ్యంలో వచ్చే ఏడాది జరిగే పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికలు సజావుగా శాంతియుతంగా జరుగుతాయని భావించలేం. పైగా పాకిస్థాన్‌లో ఏర్పడే ప్రభుత్వాలపై మిలిటరీ ప్రభావం కూడా ఎక్కువగానే ఉంటుంది. ప్రభుత్వాలను దించేయాలన్నా, నిలబెట్టాలన్నా కూడా సైనిక యంత్రాంగం పాత్రం బలంగా ఉంటుంది. గత ప్రభుత్వాధినేత ఇమ్రాన్ పదవీచ్యుతికి ఇదికూడా ఒక కారణం అనే చెప్పాలి. గల్ఫ్‌దేశాల్లోజరిగే సార్వత్రిక ఎన్నికలు ఒక ఎత్తు అయితే పాకిస్థాన్‌లోజరిగే సార్వత్రిక ఎన్నికలు మరో ఎత్తు అనే చెప్పాలి. హింసాత్మక సంఘటనలు లేకుండా ఈదేశంలో ఎన్నికలు జరుగతాయంటే అది ఆశ్చర్యమే. ఒకవిధంగా చెప్పాలంటే పాక్‌లో జరిగే ఎన్నికలు అత్యంత ఘోరమైన ఎన్నికలుగా అంతర్జాతీయ మీడియా కూడా కోడై కూస్తుంది. ఈ అప్రతిష్టనుంచి బయటపడాలంటే ప్రస్తుత ఆపద్ధర్మ ప్రభుత్వం తక్షణ కార్యాచరణ అమలుచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. పాకిస్థాన్ సెంట్రల్‌ప్రాంతంతోపాటు ఖైబర్ ఫక్తూన్‌ఖ్వా, పంజాబ్‌లో తాత్కాలిక ప్రభుత్వాలు నడుస్తున్నాయి. పాకిస్థాన్ రాజ్యాంగం ప్రకారం దేశంలో శాంతిభద్రతలను కాపాడుతూ పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాల్సిన బాధ్యత ఈ ఆపద్ధర్మ ప్రభుత్వాలదే. ఆత్మాహుతి దాడులు, బాంబుదాడులు,తుపాకీ గుళ్లమోత పాకిస్థాన్‌కు కొత్తేమీ కాదు. వీటన్నింటినుంచి అధిగమించి వచ్చే ఏడాదిజరిగే సార్వత్రిక ఎన్నికల్లో మెజార్టీకి పైబడిన సీట్లు ఏ ఒక్క పార్టీ అయినా సాధిస్తుందా అంటే అదికూడా నిక్కచ్చిగా చెప్పలేం. అలాంటి పరిస్థితులే ఇపుడు పాకిస్థాన్‌లో నెలకొన్నాయి. ప్రజలు వివేకవంతులయితే దేశాన్ని ద్రవ్యోల్బణంనుంచి బయటపడేయడం, ఆర్థికసంక్షోభం నుంచి గట్టెక్కించడం, పన్నుభారంలేని ప్రభుత్వం నడిపించే సత్తా ఉన్నవారినే ఎన్నుకుంటే పాకిస్థాన్‌కు ప్రస్తుత పరిస్థితులనుంచి విముక్తి లభిస్తుంది. అన్నింటికంటే పాకిస్థాన్ అనుసరించే విదేశాంగ విధానం కూడా ఈ ఎన్నికల్లోకీలకం అవుతుంది. చైనా,రష్యాలతో అంటకాగడం, గల్ఫ్‌దేశాల మద్దతును మరింతగా కూడగట్టుకోవడంలో విఫలం కావడం వంటి అంశాలు ప్రస్తుత ప్రభుత్వానికి కొంత ప్రతికూలంగా ఉన్నాయి. పార్టీ సిద్ధాంతాలు ఏవయినా, భిన్న సారూప్యతలతో పార్టీలున్నా పాక్ ఆర్థికవృద్ధి ప్రధాన అజెండాగా ఎన్నికలు జరగాలి. ఆదిశగా ఆదేశ ప్రజలు కూడా చైతన్య వంతులు కావాల్సిన అత్యవసర తరుణం ఇదే.

మార్పు అంటే ప్రపంచానికి గిట్టదు. కాని మార్పువల్లనే అభివృద్ధికి అవకాశం కలుగుతుంది.



శామ్యూల్ బట్లర్

చెడు నుంచి మంచికైనా సరే అసౌకర్యం కలిగించకుండా మార్పు సాధ్యం కాదు.



రిచర్డ్ హూకర్

# ప్రజావాక్కు

## బాధ్యతారాహిత్యం

నిత్యావసర సరుకులు వాటితోపాటు కూరగాయలు సమస్త వస్తువుల ధరలు భగ్గుమని మండుతున్నాయి. దేశంలోని కొన్ని రాష్ట్రాలు కూడా ధరల్లానే మండుతున్నాయి. ఆ మంటల్లో పడి ఎంతో మంది మాడి మసవుతున్నారు. ఆ మాటలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుఆర్పలేకపోతున్నాయి. ప్రజలను కాపాడలేక పోతున్నాయి. అవమానభారంతో కొందరు, తమ ఆప్తులను పోగొట్టుకుని మరికొందరు, నిరాశ్రయులై నడిరోడ్డున నిలబడి రోధిస్తూ ఇంకొందరు ఇలా ఎందరెందరివో హృదయాలు కన్నీటి సంద్రాలు. హృదయ విదాకర దృశ్యాలతో అంధకార బందురమై విలవిల్లాడితే కేంద్ర ప్రభుత్వం ఏమి పట్టించుకోలేదు. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించింది. పార్లమెంటు ఉభయ సభల్లో కూడా మణిపూర్ హింసపై చర్చ జరగలేదు. సభలో లేని వారిని లోక్‌సభ సభ్యులు కాని వీరి గురించి బిజెపి ఎమ్పిలు మంత్రులు సభలో ప్రస్తావించారు.వారిని తీవ్ర పదజాలంతో విమర్శించారు. విమర్శలు సరికావు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## అంటురోగాలు షురూ

రెండు తెలుగురాష్ట్రాల్లో రుతుపవనాల రాకతో వానలు మొదలయ్యాయి. వర్షాకాలం వచ్చేసింది. వాతావరణంలో తేమ, చల్లగా ఉండడం వలన దోమలు, ఈగలు ఎక్కువవుతున్నాయి. సూక్ష్మజీవులు, వైరస్‌లు వృద్ధి చెందుతాయి. వీటి కారణంగా మలేరియా, ఫైలేరియా, డెంగీ, టైఫాయిడ్, కలరా, అతిసారం,ఫ్లూ వంటి జబ్బులతోపాటు వైరస్‌జ్వరాలు సోకే ప్రమాదం పొంచి ఉంది. ఎక్కువగా చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే వారు వీరి బారిన పడతారు. మలేరియా తీవ్రమైన చలిజ్వరంతో మొదలవుతుంది. రోజూ విడిచి రోజూ జ్వరం వస్తూ ఉంటుంది.

- జె.మోహన్‌రావు, శ్రీకాకుళం

## వైద్యశాఖలో ఖాళీలను భర్తీ చేయాలి

రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖలో త్వరలో ఖాళీలభర్తీ అంటూ ముఖ్యమంత్రి మరోసారి ప్రకటన చేశారు. ఇలాంటి ప్రకటనలు ప్రతి మూడుమాసాలకు ఒకసారివస్తున్నాయి. అయినా ఖాళీలు భర్తీ కావడంలేదు. ప్రభుత్వ టెండర్లకు గుత్తేదార్లు ముందుకు రానట్లుగా వైద్యశాఖలో పని చేయడానికి వైద్యులు ఆసక్తి చూపడం లేదన్నది స్పష్టమవుతున్నది.మౌలిక వసతుల లేమి, సిబ్బంది, మందుల కొరత,వేతనాలు,ఇతర బకాయిల చెల్లింపులో అంతులేని జాప్యం,ఆపైన రాజకీయ జోక్యంతో వైద్యులు పనిచేయడానికి ముందుకు రావడం లేదు.

-కె. రామారావు, నల్గొండజిల్లా

## విస్తరిస్తున్న సికిల్‌సెల్ వ్యాధి

సికిల్‌సెల్ వ్యాధి దేశవ్యాప్తంగా చాపకింద నీరులా వ్యాపిస్తున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఈ వ్యాధిని ప్రజారోగ్య సమస్యగా గుర్తించాలని 2008 డిసెంబరు 22న జరిగిన ఐక్యరాజ్య సమితి 63వ జనరల్ అసెంబ్లీ ప్లీనరీ సమావేశం ప్రత్యేకంగా తీర్మానించింది. ముఖ్యంగా మనదేశంలో గిరిజన ప్రాంతాల్లో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంది. సికిల్ సెల్ అనీమియాతోపాటు రక్త రుగ్మతలు, రక్తాన్ని ప్రభావితం చేసే అనేక రకాల వ్యాధులను నివారించడానికి కేంద్ర కుటుంబ ఆరోగ్య మంత్రిత్వశాఖ విడుదల చేసిన మార్గదర్శకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు అశ్రద్ధ చూపిస్తున్నాయి. ఈ వ్యాధి నిర్ధారణ ప్రాథమిక పరీక్షను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పిహెచ్‌సి స్థాయిలోనే జరిపే అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా తగు చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## కామన్ స్కూల్ విధానం అమలు చేయాలి

విద్య, ఉద్యోగం కోసం, ఉపాధి కోసమని, ఉన్నత జీవితం కోసమని, తక్కువ శ్రమతో ఎక్కువ సంపాదన అనే ఒక నిరర్థక, అసమంజస, ఆలోచనారహిత,అమానవీయ నిరంతర ప్రచారం నేడు విద్యార్థులు ఉసురుతీస్తున్నది. ప్రతివాడూ చదవడం శాస్త్రీయమైనదే. సమంజసమే కావొచ్చు. కానీ ప్రతి వానికి ఉద్యోగం కల్పించడం అసంభవం,అశాస్త్రీయం. చదువుకొన్న ప్రతి వాడిని ఉత్పత్తిలో భాగస్వామ్యంచేయాలి కదా. చదువుకున్నవాళ్ల ఉత్పత్తిలో భాగస్వామ్యం కావడం నామూషిగా చులకనగా భావించే ధోరణి వల్లే ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్నది. విద్య మనిషి సర్వతోముఖాభివృద్ధికి అనే నినాదాన్ని సామాన్య ప్రజలకుచదువుకుంటున్న ప్రజాసమూహానికి చేరాల్సిన స్ఫూర్తిదాయక అత్యవసరం నేడుఉన్నది. అప్పుడే విద్యార్థుల బలవన్మరణాలకు పరిష్కారం లభిస్తుంది. కామన్ స్కూల్ విధానంతో విద్యార్థులు స్వేచ్ఛగాచదివే ఒరవడికి శ్రీకారం చుట్టాలి.

-గడీల సుధాకర్ రెడ్డి, హైదరాబాద్

## సరిహద్దు వదలొద్దు!

దేశసరిహద్దుల్లో ప్రాణాలు సైతం పణంగా పెట్టడానికి వెనుకాడనిమన సైనికులకు ముందుగా సెల్యూట్. ప్రత్యక్షంగా, పరోక్షంగా కారుకులైన యోధుల దూకుడు వెలకట్టలేనిది. కుటుంబాన్ని బంధుమిత్రులకు దూరంగా శారీర కంగా, మానసికంగా దృఢంగా ఉంటూ దేశప్రతిష్టను ఇనుమ డింప చేస్తున్న పోరాట వీరులకు మరోసారి వందనం. మన ప్రధాని రక్షణ రంగానికి మరింత చేయూత నివ్వాలి.

-ఆర్. వెంకటేశ్ చరన్, బెంగళూరు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నూతన చట్ట సంస్కరణలు అమలయ్యేనా?

**ఈ చట్టాల్లో డిజిటల్ ఎలక్ట్రానిక్ సాక్ష్యానికి 'ఆడియో, వీడియో'లకు కూడా వీలు కల్పించారు.నేరం ఎక్కడ జరిగినా పోలీసుస్టేషన్ పరిధిలోఉన్నా కేసులు రిజిష్టరు చేసుకోవచ్చు.ఎక్కడైనా జీరో ఎఫ్.ఐ.ఆర్‌దాఖలు చేయవచ్చు. ముఖ్యంగా ప్రజలే ఈ ఎఫ్.ఐ.ఆర్‌ను ఆన్‌లైన్‌లో కూడా దాఖలు చేసేందుకు అనుమతించడం వంటి వినూత్న ప్రతిపాదనలు ఈ చట్టాల్లో ఉన్నాయి. అంతేకాదు దర్యాప్తులోభాగంగా సోదాలు నిర్వహించవలసి వస్తే సాక్షాలు బలంగా పారదర్శకంగా ఉండేందుకు ఆ సోదాలను వీడియో రికార్డుచేస్తారు.ఒకవేళ నేరస్తులు దొరకున్నా లేదా తప్పించుకున్నా, విచారణ ప్రక్రియ ఆగదు.వారి ఆస్తులు జప్తుచేస్తారు. బ్యాంక్ లావాదేవీలు నిలిపివేస్తారు.మూడేళ్లలో న్యాయం అందించేందుకు నిబంధనలను విధించడం వంటివి న్యాయవ్యవస్థ వేగంగా పని చేసేందుకు దోహదం చేస్తాయి.**

డాక్టర్ కోలావాలం రామ్ కిశోర్

నూతన చట్టాలతో భారత పౌరులకు సత్వర న్యాయం సిద్ధించాలి. పౌర హక్కులు రక్షించబడాలి అని కేంద్ర ప్రభుత్వం కోరుకుంటుంది. ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా లోక్‌సభలో ప్రకటించారు. అందుకు అనుగుణంగా లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఈ నూతన బిల్లుల వల్ల భవిష్యత్తులో అనేక మార్పులు రానున్నాయి. 164ఏళ్ల క్రితం థామస్ మెకాలే రూపొందించిన ఇండియన్ పీనల్ కోడ్‌నే మనం ఇంత కాలం ఉపయోగిస్తూ వచ్చాం. కాంగ్రెస్ హయాంలో 1973లో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో కొన్ని మార్పులు ప్రవేశపెట్టినా అవి నామమాత్రమే. 1898లో బ్రిటిష్ కాలంలో రూపొందించబడిన క్రిమినల్ చట్టాలనే ఇంతకాలం అనుసరిస్తూ వచ్చాం. కాలానుగుణంగా వాటిని మార్చింది లేదు. ఆనాటి చట్టాలు బ్రిటిష్ వారు, వారి పరిపాలనా సౌలభ్యం కోసం రూపొందించుకొన్నవే. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే మొత్తం న్యాయవ్యవస్థలో పాతచట్టాలను సంస్కరించి, నూతనంగా తిరిగి రాసేందుకు దేశంలోని న్యాయ నిపుణులకు ఈ బాధ్యతలు అప్పగించింది. కొన్నేళ్ల కృషి తర్వాత ఈ న్యాయ సంహితకు సంబంధించిన చట్టాల నమూనా రూపొందించారు. సమకాలీన సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక మార్పులకు అనుగుణంగా చట్టాల్లో మార్పులు తెచ్చారు. ఇంతకాలం నేరస్తులు శిక్షపడకుండా స్వేచ్ఛగా తిరుగుతూ, మరిన్ని నేరాలకు పాల్పడుతున్న సామాజిక అస్థిర స్థితిని మనం ఇంతకాలం చూస్తూనే ఉన్నాం. ఆ ముష్కరులు అశాంతికి, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న ధోరణులను మనం రోజూ మీడియాలో చూసేదే.వీటిని అరికట్టాలంటే చట్టంలో లోపాలు సవరించి పోలీసు, న్యాయవ్యవస్థలో సంస్కరణలు జరిగితీరాలి. పాతచట్టాల పేర్లలో మార్పు తెచ్చారు. ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో చేయబోయే కొత్త చట్టం 'భారతీయ న్యాయ సంహిత'2023 బిల్లును తీసుకొచ్చింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానాల్లో కొత్త చట్టం 'భారతీయ నాగరిక్ సురక్షా సంహిత' 2023 బిల్లును తెచ్చింది. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానాల్లో కొత్త చట్టం 'భారతీయ సాక్ష్య సంహిత బిల్లు' 2023ను రూపొందించింది. ఈ మూడు బిల్లులను మరింత లోతుగా పరిశీలన జరిపి లోపరహితంగా చూడటం కోసం పార్లమెంటరీ ప్యానల్‌కు పంపనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో వెల్లడించారు. ఇప్పటి వరకు పాతకాలం నాటి చట్టాలు నేరస్తులను శిక్షించడమే తప్ప న్యాయం చేయడంలో విఫలమైనాయి. కేసుల విచారణలో అనవసరమైన, అంతులేని జాప్యాన్ని సత్వరన్యాయం కలిగించే ఉద్దేశంతో ఈ కొత్త చట్టాలను రూపొందించారు. న్యాయ ప్రక్రియలో సరళతర విధానాలను ప్రవేశపెట్టారు. కాలం చెల్లిన వాటిని రద్దుచేశారు. సాక్షాలను సమన్వయపరచి శిక్ష పడాల్సిన వారు తప్పించుకోకుండా చూడటం, పిల్లలు, స్త్రీల పట్ల జరిగే నేరాలను తీవ్రంగా పరిగణించడం దేశ వ్యతిరేక కార్యకలాపాలను ఉక్కుపాదంతో అణచివేయడం, ఈ చట్టాల లక్ష్యంగా ప్రకటించారు. వీటిల్లో చట్టపరమైన అంశాలు, వ్యవస్థ పనితీరు, నిర్వాహణా అంశాలు చర్చకు వస్తాయి. రాజ్యాంగాన్ని పలుమార్లు మార్చినా న్యాయవ్యవస్థ తీరుతెన్నులుఏమాత్రం మార్పులు రాలేదు. ఇప్పటికే దాదాపు ఐదు కోట్ల కేసులు వివిధ



కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. స్త్రీలపై సామూహిక అత్యాచారాలు, ప్రజల ఆస్తుల విధ్వంసాలు, పిల్లల పట్ల క్రూరంగా వ్యవహరించడం వంటి ఘోరమైన నేరాలకు పాల్పడిన వారు సైతం తప్పించుకొని తిరుగుతూ ఉంటే అమాయకులు జైళ్లలో మగ్గుతున్నారు. అమాయకులను కాపాడి నేరస్తులను శిక్షించాల్సిన న్యాయవ్యవస్థ న్యాయమూర్తుల కొరత సిబ్బంది కొరతలతో నత్తనడకన నడుస్తుంది. కేసుల తీరు,కేసుల సంఖ్య ఆధారంగా ఇంకా అనేక ప్రత్యేక కోర్టుల ఏర్పాటు చేయవలసి ఉంది. కోర్టులు పని చేసే వేళలు,పనిగంటలు నిర్ణయించాలి. కోర్టుల సెలవులపై సమీక్ష జరపాలి. చిన్నచిన్న నేరాలకు పాల్పడిన అభాగ్యులు విచారణ జాప్యంతో దీర్ఘకాలం శిక్షలు అనుభవిస్తున్నారు. ఇక మీదట అలా జరగకుండా చూడాలని మోడీ ప్రభుత్వం భావిస్తుంది. దీనికితోడు ఈ చట్టాల్లో డిజిటల్ ఎలక్ట్రానిక్ సాక్ష్యానికి 'ఆడియో, వీడియో'లకు కూడా వీలు కల్పించారు. నేరం ఎక్కడ జరిగినా పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్నా కేసులు రిజిష్టరు చేసుకోవచ్చు. ఎక్కడైనా జీరో ఎఫ్.ఐ.ఆర్‌దాఖలు చేయవచ్చు. ముఖ్యంగా ప్రజలే ఈ ఎఫ్.ఐ.ఆర్‌ను ఆన్‌లైన్‌లో కూడా దాఖలు చేసేందుకు అనుమతించడం వంటి వినూత్న ప్రతిపాదనలు ఈ చట్టాల్లో ఉన్నాయి. అంతేకాదు దర్యాప్తులో భాగంగా సోదాలు నిర్వహించవలసి వస్తే సాక్షాలు బలంగా పారదర్శకంగా ఉండేందుకు ఆ సోదాలను వీడియో రికార్డు చేస్తారు. ఒకవేళ నేరస్తులు దొరకున్నా లేదా తప్పించుకున్నా,విచారణ ప్రక్రియ ఆగదు.వారి ఆస్తులు జప్తు చేస్తారు. బ్యాంక్ లావాదేవీలు నిలిపివేస్తారు. మూడేళ్లలో న్యాయం అందించేందుకు నిబంధనలను విధించడం వంటివి న్యాయ వ్యవస్థ వేగంగా పని చేసేందుకు దోహదం చేస్తాయి. డిజిటల్ సాంకేతికత వల్ల కేసుల ఫైల్ ట్యాంపరింగ్ జరిగే అవకాశం ఉండదు. సాక్ష్యాలు నిర్ధారించడం సులభతరం అవుతుంది. లైంగిక హింసకు గురైనటువంటి ఒక స్త్రీ వాంగ్మూలాన్ని ఆమె నివాసంలోనే మహిళా మెజిస్ట్రేట్ రికార్డు చేయడమే గాక, ఆమె పేరు బయటపెట్టడాన్ని శిక్షార్హంగా చేశారు. మైనర్లపై లైంగికదాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తారు. మరణశిక్షలు విధించవచ్చు. మూడు సంవత్సరాల కంటే తక్కువ శిక్షపడే నేరాలకు పాల్పడిన వారిని డియస్పిస్థాయి అధికారి అనుమతి లేకుండా అరెస్టు చేయడానికి ఇకపై అవకాశం ఉండదు.దీనివల్ల అభాగ్యులను ఇష్టానుసారం అరెస్ట్ చేయడానికి వీలు ఉండదు.అరెస్ట్ అయిన సమాచారాన్ని ఇకపై దాచిపెట్టకుండా సరైనటువంటి వ్యవస్థను ఏర్పాటుచేయవలసి ఉంటుంది. ప్రతిజిల్లాలో ప్రతి పోలీసుస్టేషన్‌లో అరెస్టుకు బాధ్యత వహించేందుకు, అరెస్టు అయిన వారి వివరాలను వారి కుటుంబ సభ్యులకు తెలియచేసేందు కు ప్రభుత్వాలు ఒక అధికారాని నియమించాల్సి ఉంటుంది. ఏ బాధితుడికైనా దర్యాప్తు ప్రగతిని 90రోజుల్లోపు చెప్పాల్సిన బాధ్యత పోలీసులపై ఉంటుంది.ఒక కేసులో దర్యాప్తు 140 రోజుల్లోపూర్తిచేసి, చార్జిషీటును 90రోజుల్లోపు దాఖలు చేయవలసి ఉంటుంది.న్యాయాధికారులు చార్జిషీట్ దాఖలైన వెంటనే 60 రోజుల్లో కోర్టు ఆరోపణలను నిర్ధారించి,విచారణ జరిపి 30 రోజుల్లో తీర్పును వెలువరించాల్సి ఉంటుంది.ఏడురోజుల్లో తీర్పు కాపీని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాల్సిఉంటుంది. తమ గరిష్ట శిక్షలో సగానికిపైగా శిక్ష అనుభవించినా విచారణలో ఉన్న ఖైదీలకు ఎవరి ప్రమేయం లేకుండానే బెయిలు లభిస్తుంది.ఇక తరచూ వాయిదాలు కోరకుండా వాయిదాల సంఖ్య పరిమితంచేశారు. వేరే కోర్టులో విచారణ ఉన్నదని వాయిదా కోరి, కేసును ఆలస్యం చేయడానికి ఇకమీదట వీలుండదు. సాక్షుల భద్రతకు కూడా కొత్తచట్టాల్లో కట్టు దిట్టమైన ఏర్పాటు చేశారు.ఎఫ్.ఐ.ఆర్. ఛార్జిషీట్ నుంచి కోర్టు తీర్పులవరకు అన్నీ ఇక డిజిటల్ రూపంలోనే డాక్యు మెంట్లు ఉంటాయి. వాద, ప్రతివాదాల వివరాలు పొందేందుకు ఇరు పక్షాలకూ వీలుకల్పించారు.ఈ కొత్త చట్టాలను పార్లమెంట్ సెలక్ట్‌కమిటీ పరిశీలించి అభ్యుదయలక్షణాలు తీసుకురావడంలో మేధావులు,న్యాయ నిపుణులు, సామాజిక,ఆర్థిక,శాస్త్రవేత్తల సలహాలు కోరవచ్చు.ఈ నూతన చట్టాలతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలని ఆశిద్దాం.ఈనూతన చట్టాల్లో ప్రజలు స్వాగతించవలసిన అనేక అంశాలు ఇమిడి ఉన్నాయి. ●

# సమష్టి కృషే భక్తుల భద్రతకు భరోసా!

కైలాసాని శివప్రసాద్

తిరుమల నడకదారిలో గత శుక్రవారం ఆరేళ్ల చిన్నారిని చిరుత బలి తీసుకోవడం బాధాకరం. జూన్ 23వ తేదీన అయిదు సంవత్సరాల బాలుడు చిరుత దాడిలో గాయపడ్డాడు. వరుస ఘటనలతో కాలిబాటన శ్రీవారి దర్శనానికి భక్తులు బెంబేలెత్తుతున్నారు. భక్తులలో నెలకొన్న భయాందోళనలు తొలగించి వారిలో ధైర్యం నింపవలసిన బాధ్యత ఆలయ అధికారులపై ఉంది. అందులో భాగంగా టిటిడి పాలకమండలి నూతన అధ్యక్షులు టిటిడి అధికారులు, ఫారెస్ట్ అధికారులు, పోలీసు అధికారులతో సమావేశమై అనేక కీలక నిర్ణయాలు తీసుకోవడం గమనార్హం. కాలినడకన తిరుమలకు వెళ్లే ప్రతి భక్తునికి చేతికర్ర ఇవ్వడం, అలిపిరి నుండి తిరుమల వరకు వన్యప్రాణుల కదలికలు గుర్తించేందుకు అయిదు వందల కెమరా ట్రూప్స్, డ్రోన్‌లు ఏర్పాటు, కీలక ప్రాంతాల్లో ఇరువైపులా ముప్పై అడుగుల వరకు ఫోకస్ లైట్ల ఏర్పాటు, అలిపిరి, గాలిగోపురం, ఏడవ మైలురాయి వంద సూచికలు, లఘుచిత్రాలు ప్రదర్శించి స్వీయ రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి భక్తులకు తెలియచేయడం, పన్నెండు సంవత్సరాల లోపు పిల్లలను ఉదయం అయిదు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటలలోపు మాత్రమే నడక దారిలో శేషాచలవాసుని దర్శనానికి అనుమతించడం, ఉదయం ఆరుగంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు మాత్రమే ఘాట్ రోడ్డులో ద్విచక్ర వాహనాలను అనుమతించడం, జంతువుల సంచార పర్యవేక్షణ కొరకు వైల్డ్ లైఫ్ ఔట్ పోస్టు ఏర్పాటు చేసి దానిలో 24 గంటలు వైద్యులను అందుబాటులో ఉంచడం, తర్ఫీదు పొందిన ఫారెస్ట్ సిబ్బందిని అడుగడుగునా భక్తుల భద్రత కొరకు నియమించడం, నడక మార్గంలో వ్యర్థ పదార్థాలను వేసే హోటళ్ల, దుకాణాదారుల యాజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం వంటివి ముఖ్యమైనవి. అదే విధంగా భూదేవి కాంప్లెక్స్‌లో దివ్యదర్శనం టోకెన్లు తీసుకున్న వారిని ఇతర మార్గాలలో కూడా వెళ్లేందుకు టిటిడి అనుమతిని ఇచ్చింది. నడక దారిలో గుంపులు గుంపులుగా వెళ్లమని, సాదు జంతువులకు ఆహార పదార్థాలు పెట్టవద్దని భక్తులకు టిటిడి సూచించింది. కేంద్ర అటవీశాఖాధికారుల సూచనలకు అనుగుణం



గా నడక మార్గంలో కంచె ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవాలని టిటిడి నిర్ణయించింది. నడక దారిలో కంచె ఏర్పాటు చేయమని దశాబ్దాల తరబడి భక్తులు ప్రభుత్వాన్ని టిటిడి అధికారులను కోరుతున్నారు. ఆ ప్రదేశంలో కంచె నిర్మించాలంటే కేంద్ర అటవీ శాఖ ఉన్నతాధికారుల అనుమతి తప్పనిసరి. భక్తుల భద్రతకు టిటిడి ఎంత ప్రాముఖ్యత ఇస్తుందో! అటవీ శాఖ వారు కూడా వన్యప్రాణుల ప్రాణాలు, భద్రతకుఅంతే ప్రాముఖ్యత ఇస్తారు. ఈ పరిణామం వల్లే టిటిడి అధికారులు, అటవీశాఖ అధికారులమధ్య సమన్వయం లోపించిందనే వార్తలు చాలా కాలంగా ప్రజలలో బలంగా ఉన్నాయి. పర్యవసానంగా భక్తుల భద్రతను గాలికి వదిలేశారనే అపవాదు టిటిడి, ఫారెస్ట్ అధికారులు మూటగట్టుకోవడం శోచనీయం. అటవీశాఖ సంపద, వన్యప్రాణుల భద్రత విషయంలో అటవీశాఖ నియమాలు చాలా కఠినమైనవి అనడంలో ఎటువంటి సందేహంలేదు. సుమారు పదిహేను వందల సంవత్సరాల క్రితం తిరుమలలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందువుల ఆధ్యాత్మిక మనోభావాలకు నిలువుటద్దం అనడంలో ఎటువంటి సందేహంలేదు. ప్రతిరోజు ఎనభై వేల నుంచి ఒక లక్ష వరకు భక్తులు ఆపదమొక్కుల వాని దర్శన భాగ్యం కొరకు తిరుమలకు వస్తూ ఉంటారు. వారిలో ఇరవైవేలనుంచి ముప్పైవేల వరకు అలిపిరి నడక మార్గంలో వస్తూ ఉండడం గమనార్హం. అదేవిధంగా గతంలో కూడా అటవీ ప్రాంతం దాటి జనావాసాలైన తిరుపతిలోని రుయా ఆస్పత్రి, స్విమ్స్,పద్మావతీ ఆస్పత్రి ప్రాంగణాలలో చిరుత సంచరించి కలకలం సృష్టించింది. ఈ పరిణామాలు అన్నీ అటవీశాఖ పనితీరుపై ప్రజలలో తీవ్ర అసంతృప్తిని కలిగేటట్లు చేస్తున్నాయి. కనుక అటవీశాఖాధికారులు ఇప్పటికైనా మేల్కొని భక్తులు, ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించే చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి భక్తులు,ప్రజలలో నెలకొన్న భయాందోళనలు తొలగించాలి. అదే సమయంలో అటవీశాఖకు అన్నివిధాలా సహకారం అందించాల్సిన బాధ్యత ఆర్థికంగా,అన్ని విధాలుగా బలీయమైన స్థితిలోఉన్న టిటిడిపై కూడా ఉందనేది నిర్వివాదాంశం. అదేవిధంగా భక్తులు కూడా చిన్నపాటి స్వీయ జాగ్రత్తలతో నడక మార్గంలో క్రూరమృగాల వలన ఎదురయ్యే ప్రమాదాల నుంచి పూర్తిగా బయటపడవచ్చు. భక్తులు ప్రతిఒక్కరూ భయాన్ని వదలి సంబంధిత అధికారుల సూచనలు తూచతప్పక పాటిస్తూ భద్రతా సిబ్బందికి సహకరించినప్పుడే అది సాధ్యమవుతుంది. టిటిడి అధికారులు, ఫారెస్ట్ అధికారులు, పోలీసు అధికారులు, ప్రజలు సమన్వయంతో వ్యవహరించినప్పుడే భక్తుల భద్రతకు భరోసా ఏర్పడుతుందని ఈ పరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయి. ●

# ఆర్థికవ్యవస్థపై వినియోగ ధరల సూచి ప్రభావం

జి.కిషోర్‌కుమార్

నిర్ణీత ప్రాంతాలలో నిర్దిష్ట జన సమూహం వినియోగించే వస్తుసేవల రిటైల్ ధరలలో ఎప్పటికప్పుడు జరుగుతున్న మార్పులకు కొలమానంగా వినియోగించే ధరల సూచీ కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ). అనేది నిర్ణీత సమయంలో నిర్దేశిత ప్రాంతాలలో ప్రజలు వినియోగించే వివిధ వస్తుసేవల ధరలలో వచ్చే మార్పులను నిర్ధారించే ప్రామాణికంగా పరిగణించినప్పుడు క్షేత్రస్థాయి మార్కెట్‌లో వస్తు సేవల వాస్తవ ధరల ప్రభావం ఈ ప్రక్రియలో ప్రతిబింబించడం లేదనేది గమనార్హం. ద్రవ్యోల్బణ గణనకు, వినియోగదారుల ధరల సూచి (సిపిఐ) సహకారిగా ఉంటూ సగటు మనిషికి ధరల పెరుగుదల తీరుతెన్నులను తెలియచేసే ప్రధాన కొలమానంగా నిలిచి ప్రజల జీవన వ్యయాన్ని నిర్ధారించవలసిన ఈ సూచి దీనికి భిన్నంగా నియంత్రణా సంస్థలు నిర్దేశించిన పరిమితులకు లోబడి నివేదికలను విడుదల చేయడంతో ప్రభుత్వ ద్రవ్యోల్బణ గణాంకాలకు, ఆకాశాన్ని తాకుతున్న వస్తూత్పత్తుల వాస్తవ ధరలకు సారూప్యత ఉండడం లేదు. రిజర్వుబ్యాంకు ద్రవ్య పరపతి విధాన సమీక్షలకు కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ కీలక భూమి పోషించటం తోపాటుగా, ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయాలన్న రిజర్వుబ్యాంకు ప్రాథమిక లక్ష్యానికి సిపిఐ గణాంకాలు అత్యంత ఉపయుక్తం. ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణం స్థాయిని బట్టి రిజర్వుబ్యాంకు మానిటరీ పాలసీ, రెపోరేటు వంటి అంశాల మీద నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ లెక్కింపు ప్రక్రియ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి ప్రభుత్వం, నియంత్రణా సంస్థలు తీసుకునే నిర్ణయాలను ప్రభావితం చేస్తుంది. ఆర్థిక వ్యవస్థలో పొంచివున్న సవాళ్లను, సంక్షోభ ప్రభావాన్ని ఎదుర్కొవాలంటే ఉన్నత ప్రమాణాలతో కూడిన సమాచారం, డేటాలో ఖచ్చితత్వం అనివార్యం. వస్తుసేవల విలువ, గణన, వివిధ బాస్కెట్‌లుగా పరిగణించడంతోపాటుగా బాస్కెట్‌లో ఉన్న ప్రతి ఐటమ్‌కు వినియోగదారుల అభిరుచులలో మార్పులకనుగుణంగా, వాటిని ఉపయోగించే తీరునుబట్టి వెయిటేజ్ ఇవ్వడం జరుగుతుంది. విద్య, కమ్యూనికేషన్, రవాణా, వినోదం, దుస్తు లు, ఆహారం, పానీయాలు, గృహ, వైద్య సౌకర్యాలు వంటి వివిధ కేటగిరిలుగా విభజించి వినియోగదారుల ధరల సూచీని గణనచేస్తారు. వివిధ గ్రూపులు, సబ్ గ్రూపుల కూర్పుతో వెయి టేజిపరంగా చూసినప్పుడు ఆహారం, పానీయాలకు 45.86 శాతం, పాన్ తొబాకో ఉత్పత్తులు2.38 శాతం, దుస్తులు, పాద రక్షలు 6.53 శాతం, హౌసింగ్ 10.07 శాతం,ఇంధనం,విద్యుత్ 6.84 శాతం ఇతరాలు 28.32 శాతంగా కన్స్యూమర్ ప్రైజ్ ఇండెక్స్ నిర్మాణం ఇమిడి ఉంది. నిత్యావసారాలైన బియ్యం కిలో రూ.60కి చేరి 26 కిలోల బస్తా రూ. 1550 మేరకు, కందిపప్పు వంటివి అతిస్వల్ప కాలంలోనే కిలో 100 నుంచి 150కి, వెల్లుల్లి 80 నుంచి 170కి, అల్లం 80 నుంచి 200 రూపాయల స్థాయికి చేరి, సామాన్యుడికి కొనుగోలు శక్తిని హరించివేస్తున్నాయి. మరొక పక్క గతంలో వాడిన విద్యుత్‌కు కూడా సర్దుబాటు ఛార్జీల పేరు తో అదనపు భారాలు, నియంత్రణ లేని పాఠశాలల ఫీజులు వంటి భారాలు, సామాన్యుడికి అందు బాటులో లేని కార్పొరేట్ వైద్యం, ప్రజల జీవన ప్రమాణస్థాయిని దిగజారుస్తున్నాయి. వాస్తవ ధరల భారాల తీరుకు భిన్నంగా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ కూర్పులో అంశాలుగా ఇమిడివున్న వెజి టబుల్స్ 6.04 శాతం, వంటనూనె లు 3.56 శాతం, ఫ్రూట్స్ 2.89 శాతం, రవాణా, కమ్యూనికే షన్ 8.59 శాతం విద్య, 4.46 శాతంగా మాత్రమే వెయిటేజ్ ఇవ్వడం అంతరాలకు అద్దం పడుతుంది. కన్స్యూమర్ ప్రైస్ఇండెక్స్ బాస్కెట్ పరిమాణంలోని అంశాలకు సంబంధించి గ్రామీణ ప్రాం తాల నుండి 448ఐటమ్స్, పట్టణ ప్రాంతాల నుండి 460 ఐటమ్స్ ప్రాతిపదికగా సర్వేను నిర్వహిస్తారు. రిటైలర్స్, సర్వీస్ ప్రొవైడర్స్, ప్రభుత్వ విభాగాల వంటి వివిధ మూలాల నుంచి స్టాటిస్టికల్ ఏజెన్సీలు ఈ సమా చారాన్ని రాబడతాయి. అయితే బాస్కెట్‌లోని వస్తువులకు ఇచ్చే వెయిటేజ వినియోగదారుల అభిరుచులు, ఖర్చుల తీరుతెన్నులలో వచ్చే మార్పుల ఆధారంగా సర్వే ప్రామాణికంగా నిర్ణయించ బడుతుంది. దేశంలోని 1114 పట్టణ, 1181 గ్రామీణ ప్రాంతాల మార్కెట్ల నుంచి వివరాలను నేషనల్ స్టాటస్టికల్ ఆఫీస్ నెలవారీ ప్రాతిపదికన సమాచారం సేకరిస్తుంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధ నేపథ్యంలో వంటనూనెల దిగుమతుల ప్రభావంతో ఏర్పడిన ధరల పెరుగుదల పరిస్థితులు, ఇటీవల కాలంలో సంభవించిన తీవ్ర వరదలు, వానల వలన కూరగాయలు, పండ్ల సరఫరాలో కొరత వల్ల ఏర్పడిన ధరల పెరుగుదల వంటి వాస్తవ పరిస్థితుల నేపథ్యాన్ని వినియోగదారుల సూచీ విస్మరిస్తోంది. ప్రపంచీకరణ పేరుతో అంతర్జాతీయంగా మార్కెట్లు అనుసంధానమైన నేపథ్యం లో వివిధ వస్తూత్పత్తులు డిమాండ్- సప్లయ్ సూత్రీకరణలకు భిన్నంగా, వ్యవసాయ సరుకులను ఫూచర్, ఫార్వార్డ్ ట్రేడింగ్‌లకు అనుమతించడం వలన స్పెక్యులేషన్ వ్యాపార ప్రక్రియ ద్వారా పెరుగుతున్న ధరలు జన బాహుళ్యంలోపై ప్రభావాన్ని చూపుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో మార్పులను అంచనా వేసి వ్యాపార వ్యూహాలకు, రిజర్వుబ్యాంకు ద్రవ్యపరపతి విధాన నిర్ణయ ప్రామాణికతకు, ఉద్యోగుల, పెన్షనర్ల కరవు భత్యం గణనకు కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ కొలమానం. ఈ నేపథ్యంలో కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ రూపకల్పనలో లోపభూయిష్టత కారణంగానే పెరుగుతున్న ధరల కనుగుణంగా కరవుభత్యం పెరగకపోవడానికి కారణమని వేతన జీవులు పెన్షనర్ల ప్రధాన ఆరోపణ. ఈనేపథ్యంలో అంతర్జాతీయంగా ప్రమాణాలకు అనుగుణంగా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ బేస్ ఇయర్‌ను పది సంవత్సరాలకొకసారి మార్పుచేయడం, సాంకేతికత, టెక్నాలజీలో వస్తున్న మార్పులను అంచనా వేయడం, మారుతున్న జన బాహుళ్యం ప్రాముఖ్యతలు, అభిరుచులకు అనుగుణంగా పరిస్థితులను అధ్యయనం చేయడం, భారంగా మారిన విద్య, వైద్యం, చమురు, విద్యుత్, నిత్యావసర వస్తువుల ధరలను ఖచ్చితత్వంతో కూర్పు చేయడంతోపాటు వినియోగదారుల ధరల సూచీ ప్రజల జీవన ప్రమాణస్థాయి, కొనుగోలు శక్తి ప్రతిబింబించేలా ప్రాధాన్య తలతో రూపొందించడం అనివార్యం. ●

# రష్యా 'లూనా చంద్రయానం' విఫలం

## జాబిల్లి ఉపరితలం తాకే క్రమంలో కూలిపోయిన వైనం




**మాస్కో,ఆగస్టు 20:** చంద్రునిపై ప్రయోగాలకోసం రష్యా చేపట్టిన మూన్‌మిషన్ లూనా 25 విఫలం అయింది. చంద్రుడి ఉపరితలం మీద అడుగు పెట్టేక్రమంలో లూనా 25 కూలిపోయింది. దీనితో జాబిల్లి దక్షిణధృవానికి చేరువగా అడుగుపెట్టిన తొలిదేశంగా నిలవాలన్న మాస్కో ఆశలపై నీళ్ల చల్లినట్లయింది. భారత్ చేపట్టిన చంద్రయాన్ ప్రయోగానికి పోటీగా రష్యాకు చెందిన రోస కాస్మోస్ లూనా 25 ప్రయోగాన్ని చేపట్టింది. ఇస్రో జులై 14న చంద్రయాన్3 ప్రయోగం చేప ట్టగా మాస్కో ఆగస్టు 10న ఈ ప్రయోగం కొన సాగించింది. చందమామను చేరుకోడానికి చంద్ర యాన్‌కు 42 రోజులు అవసరం కాగా లూనా కేవలం 12రోజుల్లోనే చంద్రుడిని చేరేలా రష్యా డిజైన్ చేసింది. ఇస్రో ప్రయోగించిన చంద్రయా న్‌త్రీ ఈనెల 23న చంద్రడి ఉపరిత లంపై అడుగుపెట్టేలా ఇస్రో ప్లాన్ చేసింది. అంతకు ఒక్క రోజు ముందే లూనా- 25 చంద్రుడిపై దిగేలా మాస్కో ప్రణాళిక వేసింది. సుమారు 59 యేళ్ల తర్వాత రష్యా చంద్ర యాన్ చేపట్టడంతో అం దరూ ఆసక్తి చూపిం చారు. కానీ చివరి మెట్టుమీద రష్యా స్పేస్‌క్రాఫ్ట్ బోల్తా పడింది. ఇప్పుడు అందరి చూపి చంద్ర యాన్3పైనే ఉంది. చంద్రయాన్3 వేగాన్ని నియంత్రించే చివరిప్రక్రియను కూడా ఆదివారం ఉదయం విజయవంతంగా చేపట్టినట్లు ఇస్రో వెల్లడించింది. ఇక మిగిలింది చంద్రడిమీద సూర్యోదయం అయ్యాక పరిస్థితులు చూసుకుని ల్యాండర్‌ను ఉపరితలంమీదకు దింపడే. షెడ్యూ లు ప్రకారమే ఇస్రో ఈప్రక్రియను చేపడుతున్నది. భారత కాలమానం ప్రకారం ఈనెల 23న సాయంత్రం 6.04 గంటలకు జాబిల్లిమీద చంద్ర యాన్‌త్రీ దిగుతుందని ఇస్రో వెల్లడించింది. ఇక రష్యాపరంగా చూస్తే ల్యాండర్ వేగాన్ని నియం త్రించే క్రమంలో సాంకేతిక సమస్య వచ్చిందని అందువల్లనే కూలిపోయినట్లు మాస్కో ప్రకటిం చింది. 2019లో ఇస్రో చేపట్టిన చంద్రాయన్-2 కూడా దాదాపు ఇదేరీతిలో కూలిపోయింది. వాస్తవానికి ఇస్రోతో పోలిస్తే అంత రిక్షప్రయోగాల్లో రష్యా స్పేస్‌ఏజెన్సీకి మంచి అను భవం ఉంది. అద్భుతమైన టెక్నాలజీ కూడా వారి సొంతం. చంద్రయాన్3 బడ్జెట్‌తో పోలిస్తే లూనా 25 బడ్జెట్ ఎక్కువ. రష్యా అధికారికంగా వెల్లడిం చక పోయినా లూనా-25ప్రయోగం కోసం ఆదేశం రూ.1600 కోట్లు ఖర్చు చేసినట్లు అంచనా. అదే సమయంలో మూన్‌మిషన్‌కోసం ఇస్రో 600 కోట్లు ఖర్చుచేసింది. కరోనా మహమ్మారి కాలంలో కూడా కొవిడ్ వ్యాక్సిన్ కోసం తీవ్రస్థాయి పరిశో ధనలు జరుగుతున్న తరుణంలో స్పుత్నిక్‌విని ప్రపంచానికి రష్యా అధ్యక్షుడు పుతిన్ పరిచయం చేసాడు. కొవిడ్‌కు తొలి టీకాను తామే కనిపెట్టి నట్లు ప్రకటించారు.ఇపుడు అదేతరహాలో చంద్రుడి దక్షిణధృవం మీద దిగిన తొలిదేశంగా ఇస్రోను వెనక్కినెట్టి ఖ్యాతిని సొంతంచేసుకునే తహతహ లో పుతిన్ సర్కారుకు షాక్ తగిలింది. చంద్రుడిపై ల్యాండర్‌ను విజయవంతంగా దించితే భారత ఖ్యాతి,ఇస్రోకీర్తి విశ్వవ్యాప్తం కానుంది. చంద్రుడిపై ప్రయోగంలో ఇస్రోను వెనక్కినెట్టి ముందుకెళ్లే క్రమంలో రష్యావిఫలం కావడం ఆదేశ ప్రతిష్టకు కొంత మచ్చతెస్తున్నదనడంలో సందేహంలేదు. కాగా లూనా-25ని రష్యాలోని వోస్తోక్నీ కాస్మో డ్రోమ్‌నుంచి ఈనెల 11వ తేదీ ప్రయోగించారు. సుమారుపదిరోజులపాటు ప్రయాణించిన ల్యాం డర్ కొన్నిగంటలక్రితమే చంద్రుడి ఫోటోలు కూడా పంపించింది.

మరికొన్ని గంటల్లోనే అక్కడ దిగేం దుకు సిద్ధమైన సమయంలో అదిక్రాష్ అయింది. మరోవైపు భారత్ ప్రయోగించిన చంద్రయాన్-3 ఈనెల23న సాయంత్రం చంద్రుని దక్షిణధృవానికి చేరువలోని ప్రదేశంలో దిగుతుంది.

# రష్యా క్షిపణులదాడికి ప్రతీకారం తప్పదు

## ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

**కీవ్, ఆగస్టు 20:** ఉక్రెయిన్‌లోని చెర్నిహైవ్‌పై రష్యా ప్రయోగించిన క్షిపణుల దాడిలో ఏడుగురు పౌరులు మృతిచెందారు. ఈ దాడి ఘటనపై ఉక్రెయిన్ అధ్య క్షుడు జెలెన్‌స్కీ స్పందించారు. తాజా పరిణామాలకు ప్రతీకారం తీవ్రంగా ఉంటుందని ఆయన హెచ్చరిం చారు. రష్యా జరిపిన ఈ ఉగ్రదాడిపై మా సైనికులు కచ్చితంగా స్పందిస్తారన్నారు. జవాబు స్పష్టంగా ఉంటుందని స్వీడన్ పర్యటన ముగింపు సందర్భంగా అన్నారు. గతనెలలో లిథువేనియాలో నిర్వహించిన నాటో శిఖరాగ్ర సమావేశానికి జెలెన్‌స్కీ హాజర య్యారు. తర్వాత తొలిసారి విదేశీపర్యటనలో భాగం గా జెలెన్‌స్కీ స్వీడన్ వెళ్లారు. క్షిపణిదాడిలో ఆరేళ్ల పాప సోఫియా కన్నుమూసిందని, మొత్తం 15 మంది చిన్నారులు గాయపడినట్లు తెలిపారు. చెర్ని హైవ్‌క్షిపణి దాడిపై స్థానిక గవర్నర్ వ్యాచెస్లావ్ చూజ్ మాట్లాడుతూ గాయపడిన వారి సంఖ్య 148కి పెరిగిందన్నారు. రష్యా సేనలు ఆదివారం ఉదయం కుపియాన్స్క్‌పై జరిపిన బాంబు దాడుల్లో



ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడినట్లు ఖర్కివ్ గవర్నర్ ఒలేహ్ సినీహుబోవ్‌చెప్పారు. మరోవైపు రష్యా కుర్స్క్ నగరంలోని రైల్వేస్టేషన్‌పై ఉక్రెయిన్‌ఝరిపిన డ్రోన్ దాడిలో ఐదుగురు గాయపడినట్లుప్రాంతీయ గవర్నర్ రోమన్ స్టార్వోయిట్ తెలిపారు. ఈ నగరం ఉక్రెయిన్‌షరిహద్దుల్లో ఉంటుంది. స్టార్వోయిట్ తెలిపిన వివరాలప్రకారం డ్రోన్‌దాడిలో రైల్వేస్టేషన్ భవనం పైకప్పు తీవ్రంగాధ్వంసమైంది. తర్వాత అక్కడ మంటలు చెలరేగాయి. కాగా ఆదివారం తెల్లవారు జామున మాస్కోవైపు దూసుకొస్తున్న మరో డ్రోన్‌ను రష్యా వైమానికదళం నిలువరించింది. ముందుగానే కూల్చివేసింది. డ్రోన్‌దాడులు పెరగ డంతో మాస్కో రెండు ముఖ్య విమానాశ్రయాల్లో సేవలను నిలిపివేసింది. రష్యా భూభాగంలో డ్రోన్‌దాడులు ఎప్పుడు జరిగినా తమపనేనని వ్యాఖ్య నించేందుకు ఉక్రెయిన్ అధికారులు వెనుకంజ వేస్తారని, తాము ఆ తరహా దాడులు చేస్తున్నామో లేదో ఇప్పటివరకూ ఉక్రెయిన్ స్పష్టత ఇవ్వలేదు. అయితే ఇటీవలికాలంలో రష్యా సరిహద్దులపై డ్రోన్‌దాడులుజరగడం సర్వసాధారణమైపోయింది. గతమేనెలలోక్రెమ్లిన్‌పై డ్రోన్‌దూసుకెళ్లినప్పటినుంచి రష్యా భూభాగంలో దాడులు క్రమంగా పెరుగుతు న్నాయి. అవి విజయం కావడంతో రష్యా వైమా నికదళ రక్షణ వ్యవస్థలోని లోపాలు వెలుగులోకి వచ్చాయి.

# పాకిస్థాన్‌లో బస్సు ప్రమాదం:18మంది మృతి

**ఇస్లామాబాద్, ఆగస్టు 20:** పాకిస్థాన్‌లో ఘోరరోడ్డుప్రమాదంచోటుచేసుకుంది. బస్సు వాను ఢీకొడంతో 18 మంది దుర్మరణం చెందారు.పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం తెల్లవారుజామున పంజాబ్‌రాష్ట్రంలో ఈ దుర్ఘటన జరిగింది. 40 మందిప్రయాణీకులతో కరాచి నుంచి ఇస్లామాబాద్‌కువెళుతున్న ఒక బస్సు ఇందన ట్యాంక్‌తోముందు వెళుతున్న వ్యాన్‌ను ఢీకొట్టింది.దీనితో ట్యాంక్ పేలి మంటలు చెలరేగాయి. బస్సులోకి మంటలు వేగంగా వ్యాపించడంతో 18 మంది అక్కడికక్కడే మరణించారు. 16మందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందిన వారిలో మహిళలు, చిన్నారులున్నారు. కొందరు బస్సు కిటికీలనుంచి దూకి ప్రాణాలతో బయటపడ్డారు.మృతుల సంఖ్యపెరిగే అవకాశం ఉంది. మృత దేహాలకు డిఎన్ఎ పరీక్షనిర్వహించి వారి కుటుంబీకులకు అందచేస్తామని పోలీ సులు తెలిపారు.



# కావేరి జలవివాదంపై 23న కర్ణాటకలో అఖిలపక్ష సమావేశం

## డిప్యూటీ సిఎం డికె శివకుమార్



**బెంగళూరు, ఆగస్టు 23:** కావేరి జలాల వివాదంపై ఈనెల 23వ తేదీ అఃలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు కర్ణాటక డిప్యూటి సిఎం డికె శివకుమార్ తెలిపారు. అంతేకాకుండా కొందరు సీనియర్ పార్లమెంటుసభ్యులను కూడా ఈ సమావేశానికి రావాలని ఆహ్వానించామని, సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ వివాదానికి పరి ష్కారం కనుగొనేందుకే ఈ సమావేశం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలమధ్య సుదీర్ఘకాలంగా కావేరి జలాల వివాదం నడుస్తున్న సంగతితెలిసిందే. అంతేక కుండా కావేరి జల యాజమాన్య అతారిటీని కూడా ఇందుకు సంబంధించి సమావేశానికి రావాలని కోరామని, అలాగే తమిళనాడుతో జలాల పంపకానికి సంబంధించి తమ నిర్ణయాన్ని మరోసారి సమీక్షచేయాలనికోరామన్నారు. కావేరి జలయాజమాన్య బోర్డు కర్ణాటకప్రభుత్వాన్ని పదివేల క్యూసెక్కుల జలాలను తమిళనాడుకు వదిలిపెట్టాలని వచ్చే 15రోజుల్లోనే విడుదల చేయాలని తమిళనాడులో తీవ్రమంచినీటికొరత ఎదురవుతున్నందున తక్షణమే పదివేలక్యూ సెక్కు లు విడుదలచేయాలని ఆదేశించింది. పదివేల క్యూ సెక్కులు విడుదలచేయాలని తమకు మార్గ దర్శకాలు అందాయని, కర్ణాటకలో కూడా తీవ్ర నీటి ఎద్దడి ఉందని, కొన్ని ప్రాంతాల్లో నీటికొరత కారణంగా కరవు పరిస్థితులున్నాయని అన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలప్రకారం కర్ణాటకనుంచి గడచిన ఐదురోజులుగా నీటిని విడుదలచేసా మ న్నారు. అంతేకాకుండా తమిళనాడుకు నీటి విడు దలపై బోర్డు జారీచేసిన నిర్ణయాన్ని మరోసారి పరిశీలన చేయాలని కోరామని డికె శివకుమార్ తెలి పారు. ఈ నీటిసరఫరా వల్ల కర్ణాటకలో సురక్షిత తాగునీటిసరఫరాకు కొరత ఏర్పడుతుం దని డిప్యూటి సిఎం అన్నారు. మాజీ సీఎం బసవరాజ్‌బొమ్మై మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, రైతుల బాధలను నీటి అవసరాలను కావేరి వాటర్‌మేనేజ్‌మెంట్ అథారిటీ ముందు ఉంచలేకపోయిందన్నారు. ఇపుడు మేం సుప్రీంకోర్టులో అప్పీలు చేసి రైతుల తరపున వాదిస్తామని అన్నారు. ప్రస్తుతకాంగ్రెస ప్రభుత్వం అథారిటీ ముందు మోకరిల్లిందని, రైతులకు ద్రోహంచేసిందని అన్నారు. కావేరి నది జలాలు కర్ణాటకనుంచి తమిళనాడు పుదుచ్చేరి రాష్ట్రాలమీదుగా ప్రవహించి చివరికి బంగాళా ఖాతంలో కలుస్తుంది. కావేరి బేసిన్ మొత్తం 81,155 చదరపు కిలోమీటర్లుకాగా నదీ పరీ వాహకప్రాంతం 34,273 చదరపు కిలోమీటర్లు కర్ణాటకలోను, 2866 చదరపు కిలోమీటర్లు కేరళ, మిగిలిన 44,016 కిలోమీటర్లు తమిళనాడు, పాండిచ్చేరిల్లో ఉంది.

# అమెరికాలో కర్ణాటక దంపతుల అనుమానాస్పద మృతి



**ధావణగేరె(కర్ణాటక),ఆగస్టు 20:** అమెరికాల నివసిస్తున్న దావనగెరెకి చెం దిన దంపతులు కొడుకు అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. జిల్లాలోని జగళూరు తాలూకా హాలేకల్లు గ్రామానికిచెందినయ ఓగేశ్ హొన్నాళ(37), ప్రతిభా(35) వారి కొడుకు యశ్(6) అమెరికాలోని మేరీ ల్యాండ్‌లోని బాల్టి మోర్ నగరంలో నివసిస్తున్నారు. తొమ్మిదేళ్లనుంచి యోగేశ్ దంపతులు అమెరికాలోనే ఐటి ఇంజనీర్లుగా ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డారు. అప్పు డప్పుడూ సొంతూరికి వచ్చి బంధుమిత్రులను కలిసేవారు. ఈవారంలోనే యోగేశ్ దావణగెరేలోని తల్లి శోభతోఫోన్‌లో మాట్లాడారు. ఏం జరిగిందో కానీ శనివారమే కుటుంబసభ్యులకు ముగ్గురి మరణవార్త అం దింది. వారు ఆత్మహత్య చేసుకున్నారని బాల్టిమోర్ పోలీసులు ప్రకటించారు. ఎందుకు ఇంత తీవ్రనిర్ణయం తీసుకున్నారో విచారణ చేస్తున్నట్లు తెలిపారు. మృత దేహాలను త్వరగా తరలించి సాయం చేయాలని ఇరువురి కుటుంబాలు ప్రభుత్వాన్ని కోరాయి.

# పొలాల్లో కుప్పకూలిన డిఆర్డీఒ డ్రోన్

**బెంగళూరు, ఆగస్టు 20:** రక్షణ రంగ పరిశోధన సంస్థ డ్రోన్ ఒకటి ఆది వారం కర్ణాటకలో కుప్పకూలింది. చిత్రదుర్గ జిల్లా హిరియూర్ తాలూకా లోని వడ్డికెరె గ్రామంలోని పొలాల్లోడ్రోన్ కూలిపోయినట్లు రక్షణశాఖ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. కూలిన డ్రోన్‌ను చూసేందుకు స్థానికులు పెద్ద ఎత్తున ప్రమాదస్థలానికి చేరుకున్నారు. గత కొంతకాలంగా డిఆర్‌డీఓ మానవరహిత వాహికలపై అభివృద్ధిపరిశోధనలు చేస్తోంది. తపస్‌పేరుతో రూపొందిస్తున్న ఈడ్రోన్‌ను ఆదివారం ఉదయం డిఆర్డీఓ పరీక్షలు చేస్తుండ గానే కూలిపోయినట్లు రక్షణ అధికారులు తెలిపారు. ప్రమాదంపై రక్షణ శాఖకు సమాచారం అందించామని తెలిపారు.డ్రోన్ కూలిపోవడానికి కల కారణాలను అంచనా వేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.



# కేంద్ర హోంశాఖపైనే సివిసికి అత్యధిక ఫిర్యాదులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులలో అవినీతికి సంబంధించిన ఫిర్యాదులు అత్యధికంగా హోంమంత్రిత్వశాఖలోనే వచ్చాయి. తర్వాత స్థానాల్లో భారతీయ రైల్వే, బ్యాంకులు ఉన్నాయి. గత ఏడాదిలో వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి కేంద్ర విజిలెన్స్ కమిషన్ నివేదికలో ఈ వివరాలు వెల్లడి అయ్యాయి.కేంద్ర ప్రభుత్వంలో అన్ని విభాగాలకు సంబంధించి గత ఏడాది మొత్తం 1.15 లక్షల ఫిర్యాదులు వచ్చినట్లు సివిసి నివేదిక వెల్లడించింద.ఇ వీటిలో 85,437 ఫిర్యాదులు పరిష్కరించగా మరో 29 వేలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది. వీటిలో 22 వేల ఫిర్యాదులుమూడునెలలకుపైగా పెం డింగ్‌లో ఉన్నాయని సివిసి వెల్లడించింది. గత ఏడాది వచ్చిన మొత్తం ఫిర్యా దుల్లో అత్యధికంగా 46,643 కేంద్ర హోంశాఖ ఉద్యోగులపైనే వచ్చాయి. రైల్వేల్లో 10,850, బ్యాంకులపై 8129 ఫిర్యాదులు వచ్చినట్లు సివిసి తెలి పింది. దేశరాజధాని ఢిల్లీప్రాంతంలో ఉన్న ఉద్యోగులపై 7370 ఫిర్యాదులు వచ్చాయి. ఇందులో ఎక్కువగా ఢిల్లీ డెలప్‌మెంట్ అథారిటీలోనే ఉండగా ఢిల్లీ మెట్రో రైల్‌కార్పొరేషన్ ఢిల్లీ అర్బన్ ఆర్ట్‌కమిషన్ వంటి విభాగాలు తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ఇక బొగ్గుమంత్రిత్వశాఖలోని ఉద్యోగులపై 4304, కార్మిక శాఖలో 4236, పెట్రోలియం శాఖ ఉద్యోగులపై 2617 ఫిర్యాదులు రాగా సెంట్రల్‌బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్‌లో 2150, రక్షణశాఖలో 1619 ఫిర్యాదులు వచ్చినట్లు కేంద్ర విజిలెన్స్ కమిషన్ వివరించింది.

# థాంక్యూ రాహుల్‌జీ..కిరణ్ రిజిజు



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** కాంగ్రెస్‌పార్టీ అగ్ర నేత రాహుల్‌గాంధీ కేంద్రపాలితప్రాంతం లడక్‌లోని లేహ్ పర్యటనలోభాగంగా పాంగాంగ్ సరస్సుకు బైక్ ర్యాలీ చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధిం చిన ఫోటోలను ఆయన సామాజిక మాధ్యమాల్లో కూడా షేర్ చేసారు. అయితే రాహుల్ బైక్ యాత్రపై కేంద్ర మంత్రి కిరణ్‌రిజిజు స్పందించారు. లడక్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్మించిన రహదారులను ప్రమోట్‌చేస్తున్నందుకు రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా కిరణ్‌రిజిజు ఒక విడియోను కూడా షేర్‌చేసారు. 2012లో లడక్ రోడ్లు ఎలా ఉన్నాయి. ప్రస్తుతం అక్కడి రహదారుల పరిస్థితి ఎలా ఉందనేది తెలిపే విధంగా విడియో పోస్టుచేసారు. ప్రధాని మోడీ ఆధ్వర్యం లోని కేంద్రప్రభుత్వం లడక్‌లో నిర్మించిన రహదారులను ప్రమోట్ చేస్తు న్నందుకు రాహుల్‌గాంధీకి ధన్యవాదాలు. కొద్ది రోజులక్రితం కాశ్మీర్‌వ్యాలీలో పర్యాటకం ఎలా అభివృద్ధి చెందిందో ఆయన చూపించారు. ప్రస్తుతంమన జాతీయ జెండా శ్రీనగర్‌లోని లాల్‌చౌక్‌లో శాంతి యుతంగా రెపరెపలా డుతోందని రిజిజు చెప్పారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రను శ్రీనగ రంలో ముగించిన సంగతిని కూడా ఆయన గుర్తు చేసారు.

## స్నేహితుడి కుమార్తెపై ప్రభుత్వ అధికారి అత్యాచారం

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** మహిళలు, చిన్నారులను సంరక్షించాల్సిన బాధ్యతగల పదవిలో ఉండి పశువులా వ్యవహరించాడు ఒక కామాంధుడైన అధికారి. ఢిల్లీ ప్రభుత్వంలోపనిచేస్తున్న ఒక అధికారి తన స్నేహితుడి టీనేజి కూతు రిపై ఎన్నో నెలలుగా అత్యాచారం చేస్తూ చివరికి అడ్డంగా బుక్కయ్యాడు. ఆతనికి సహకరించినందుకు ఆతడి భార్యపైన కూడా కేసు నమోదుచేసారు. ఢిల్లీప్రభు త్వంలో మహిళా శిశుసంక్షేమశాఖాభివృద్ధిశాఖలో పనిచేస్తున్న ఒక సీనియర్ అధికారి తనస్నేహితుడు 2020లో మరణించడంతో ఆతడి మైనం కుమార్తె 14ను ఇంటికి తీసుకొచ్చాడు. అప్పటినుంచి ఆ బాలిక వారితోనే కలిసి ఉం టోంది. ఈ వ్యవధిలో ప్రభుత్వ అధికారి ఆ అమ్మాయిపైనే అనేక మార్లు అత్యా చారం చేసినట్లు మధ్యలో తాను గర్భం దాల్చగా ఆతడి భార్య కుమారుడు కొన్ని మందులిచ్చి గర్భాన్ని తొలగించారని బాలిక పోలీసుల కిచ్చిన ఫిర్యాదులో తెలి పింది. ప్రభుత్వ అధికారిపై పోక్సో చటక్టంతోపాటు ఇతర సెక్షన్లకింద కేసు నమో దుచేసామని అధికారి భార్యపైనా కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# నేటినుంచి ఢిల్లీలో సబ్సిడీ ధరలకే ఉల్లి



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు ప్రకటించిన ప్రభుత్వం ఎగుమతిసుంకాన్ని 40 శాతానికి పెంచడంతో ఎగుమతులను సాధ్యమై నంతగా కట్టడి చేసినట్లవుతున్నది. ఇటీవలి కాలంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉల్లిధరలు కూడా టమాటా ధరలకు సమాంతరంగా పెరుగు తున్నాయి. ఈనేపథ్యంలోనే ఎగుమతులపై ఆంక్షలు విధించడంతోపాటు సుంకాలుపెంచడం, ఆపై దేశీయంగా సరఫరాకు అంతరాయాలు కొరతలేకుండా చూడాలని నిర్ణయించింది. ఇందు కోసం ప్రస్తుతం బఫర్‌స్టాక్‌నవుంచి సబ్సిడీ ధరలకే ఉల్లిని విక్రయించాలని నిర్ణయిం చింది. ఈఏడాది చివరి వరకూ ఉల్లిఎగు మతులపై 40శాతం సుం కం విధించేందుకు నిర్ణయించింది. ఈ ఉత్తర్వులు సోమవారం నుంచే అమలులోకి వస్తు న్నాయి. ఎగుమ తులను తగ్గించగలిగితే భారత మార్కెట్‌లో తగినంతగా సర ఫరాకు వీలవుతుందని భారత్ భావన. ప్రస్తుతం దేశరాజధానిలో కిలో టమాటా రూ.25కే విక్రయి స్తోంది.

అలాగే అదేస్థాయిలో కేంద్రం వద్ద ఉన్న బఫర్ స్టాక్‌నుంచి ఉల్లిని సబ్సిడీ ధరలకే విక్రయిం చాలని ప్రయోగాత్మకంగా దేశరాజధానిలో చేపట్టేందుకు నిర్ణయించింది. జాతీయ సహకార వినియోగరంగ సమాఖ్య తరపున ఇప్పటికే ప్రారంభించింది. సోమవారం నుంచి ఎన్‌సిసిఎఫ్ సెంటర్లలో కిలో టమాటా రూ.40, కిలో ఉల్లిపాయిలురూ.25 కే విక్రయిం చేందుకు నిర్ణయించింది. 2023-24 సంవత్స రానికి మూడు లక్షల మెట్రిక్ టన్నుల ఉల్లిని బఫర్‌స్టాక్ ఏర్పాటు చేసింది. ఈ ఏడాది బఫం కోసం అదనంగా రెండు లక్షల టన్నుల ఉల్లిని సేకరించాలని చూస్తోంది. దీనితో బఫర్‌స్టాక్ మొత్తం ఐదు లక్షల టన్నులకు చేరుతుంది. తద్వారా దేశంలో ఉల్లికొరతను సాధ్యమైనంతగా అధిగమించగలమని కేంద్ర వినియోగ వ్యవహా రాలు, మార్కెటింగ్ శాఖలు భావిస్తు న్నాయి. బఫర్‌స్టాక్‌నుంచి ఢిల్లీలో ఉల్లిని విక్రయి స్తామని, మొబైల్ వ్యాన్స్, రిటైల్ ఔట్‌లెట్లద్వారా కిలో ఉల్లి 25కే కొనుగోలు చేయ వచ్చని ఎన్సీసి ఎఫ్ఎండి అనీస్‌జోసెఫ్ చంద్ర చెప్పారు.

మహారాష్ట్రలోని పింపాల్‌గావ్, ఆసియా లోనే అతిపెద్ద ఉల్లిమార్కెట అయిన లాసల్‌గావ్ మార్కెట్‌కమిటీ సహా దేశవ్యాప్తంగా ఉన్న కీలక మార్కెట్లలో ఉల్లి ధరలు భారీగా పెరిగాయి. ఈ వర్షాకాలంలో ఉల్లి విస్తీర్ణం కూడా తగ్గింది. మరోవైపు రబీ నిల్వలు క్షీణిం చాయి. అందువల్లనే ధరలు ఇపుడుపెరుగుతూ పోతున్నాయి.

# పంజాబ్‌ను వరదలు ముంచెత్తుతుంటే పొరుగు రాష్ట్రంలో ఎన్నికల ర్యాలీలా?

## సిఎం భగవంత్‌మాన్‌పై బిజెపి జాతీయ అధికార ప్రతినిధి ధ్వజం

**చండీగఢ్, ఆగస్టు 20:** పంజాబ్ రాష్ట్రం వరదలతో అతలాకుతలం అవుతుంటే ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ అక్కడి ప్రజలను పట్టించుకోవడం లేదని బిజెపి ఆదివారం ఆరోపించారు. అంతకు ముందు రోజే పంజాబ్ సిఎం భగవంత్‌మాన్, ఆప్‌చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తో కలిసి చత్తీస్‌గఢ్‌లో పర్యటించిన సంగతి విదితమే. పంజాబ్‌లో ప్రకృతి విపత్తుతో కూడిన భారీ విధ్వంసం, మరోవైపు ఆ రాష్ట్రాన్ని వరదలు ముంచెత్తున్నాయని ఇది ఎంతో దురదృష్ట కరమని బిజెపి జాతీయ అధికార ప్రతినిధి జైవీర్ షెర్గిల్ అన్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రంలోని ప్రజల కష్టనష్టాలను పట్టించుకోకుండా ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ ఎన్నికలు జరగ నున్న రాష్ట్రాల్లో రాజకీయ ర్యాలీలు నిర్వ హిస్తూ చాలా బిజిబిజీగా ఉన్నారని జైవీర్ షెర్గిల్ ఒక ప్రకటనలో అన్నారు. తన రాష్ట్ర ప్రజలను నిర్లక్ష్యం చేస్తూ పొరుగు రాష్ట్రమైన చత్తీస్‌గఢ్‌లోని రాయి పూర్‌లో శనివారం పంజాబ్ ముఖ్యమంత్రి భగ వంత్‌మాన్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారని జైవీర్ ధ్వజమెత్తారు. ప్రస్తుత పరిస్థితుల్లో పంజాబ్‌కు కావాల్సింది ఇతరరాష్ట్రాల్లో జరిగే ఎన్నికల ర్యాలీ ల్లో పాల్గొనే ప్రచార మంత్రి కాదని, అక్కడ ప్రజల బాధలు విని వాటిని తీర్చే ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. అయితే పంజాబ్ ముఖ్యమంత్రి మాత్రం ఆ రాష్ట్ర అవసరాలను, ప్రయోజనాలను పూర్తిగా విస్మరించారన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రాజకీయ అభీష్టాలను నెర వేర్చడమే తన ఎజెండాగా భగంత్‌మాన్ వ్యవహ రించడం ఆయనకే చెల్లిందన్నారు. దానికి తగ్గట్టు గానే అరవింద్‌కేజ్రీవాల్ కూడా మాన్‌ను వెంటేసు కుని ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారని జైవీర్ అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీ వాల్‌తో కలిసి పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మార్చి 5న చత్తీస్‌గఢ్‌లోని రాయిపూర్‌లో, జూన్18న రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్‌లో, జూలై 1న మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో, జూలై 2న చత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో ఎన్నికల ర్యాలీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే జూలై 17న పం జాబ్‌లోని 23జిల్లాల్లో 19 జిల్లాలు వరదలు ముం చెత్తాయని, అదే సమయంలో బాధిత ప్రజలను పట్టించుకోకుండా వారి మానాన వారిని వదిలేసి ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ బెంగళూరులో జరిగిన విపక్ష నేతల విందులో పాల్గొన్నారని




ఆయన అన్నారు. అంతేకాకుండా ఆ తర్వాతి రోజు బెంగళూరులో నిర్వహించిన ప్రతిపక్ష పార్టీల సమావేశంలో ఆయన పాల్గొన్నారని, పంజాబ్ సిఎం చర్యలు అంత్యంత బాధ్యతారాహితమని బిజెపి జాతీయ అధికార ప్రతినిధి జైవీర్ అన్నారు. బిజెపి నిండా మాటల మరాటీలే ఉన్నారని వారం తా మాటలతోనే మాయలు చేస్తారని అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధం అవుతున్న చత్తీస్‌గఢ్‌లో జరి గిన ఓ సమావేశంలో భగవంత్‌మాన్ మాట్లా డుతూ బిజెపిపై విరుచుకుపడ్డారు.

# డిజిటల్ భారత్ రూపశిల్పి రాజీవ్‌గాంధీ

## జయంతి సందర్భంగా కాంగ్రెస్ నివాళి
## లడక్‌లోని ప్యాంగాంగ్ సరస్సు వద్ద రాహుల్ నివాళి

**న్యూఢిల్లీ,ఆగస్టు 20:** భారత్‌ను 21వ శతాబ్దంలో ఆధునిక యుగంవైపు నడిపించిన నిజమయిన దేశభక్తుడు రాజీవ్‌గాంధీ అని కాంగ్రెస్ పార్టీ నేతలు నివాళులర్పించారు. దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు ఘననివాళి అర్పించిన నాయకులు మాట్లాడుతూ భరత మాత ముద్దుబిడ్డ అని దేశాన్ని అన్నివైపులనుంచి సమ ర్థవంతంగా నడిపించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ డిజిటల్ ఇండియా రూపశిల్పి రాజీవ్ అన్నారు. ప్రపంచస్థాయి నాయకుల్లో రాజీవ్ ప్రతిష్ఠ ఎప్పటికీ తగ్గదని ఆయన అన్నారు. లక్షలాదిభారతీయులకు స్ఫూర్తిప్రదాతగా నిలిచారని కొనియాడారు. ప్రధానమంత్రిగా ఆయన అందించిన సేవలు ఆయన్ను ప్రపంచస్థాయి నేతల్లో ఒకరిగా నిలిపాయన్నారు. 21వశతాబ్దాన్ని ఆధునిక యుగంగా మలచడంలో రాజీవ్ కీలక కృషి చేసా రన్నారు. ఎఐసిసి కార్యాలయంలోను, వీర్‌భూమి వద్ద కూడా నివాళులర్పించారు. ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ ఇతర కాంగ్రెస్ పెద్దలు వీర్‌భూమి వద్దమాజీ ప్రధానికి నివా ళులర్పించారు. పార్లమెంటు సెంట్రల్ హాలులో నివా ళులర్పించిన వారిలో ఎంపి కపిల్ సిబాల్, బిజెపి నేత సుబ్రహ్మణ్యస్వామి తదితరులున్నారు. జయంతి రోజుననే సద్భావనదివస్ నిర్వహిస్తున్నారు.



**పాంగాంగ్ సరస్సువద్ద రాహుల్ నివాళి:** లడక్‌పర్యటనలో ఉన్న రాహుల్‌గాంధీ ప్యాంగాంగ్ సరస్సుకు బైక్‌మీదుగా వెళ్లిన సంగతి తెలిసిందే. ఆదివారం తన తండ్రి రాజీవ్ వర్ధంతి సందర్భంగా పాంగాంగ్ సరస్సువద్దనే ఘన నివాళి అర్పించారు. ఈసందర్భంగా సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టుచేస్తూ మీ అడుగుజాడలే నాకు మార్గదర్శకం అయ్యాయని, ప్రతిభారతీయుని సమస్యలు, ఇబ్బందులు తెలుసుకో గలుగుతున్నానని అన్నారు. భరతమాత నిజమైన వాణిని వినగలుగుతున్నట్లు చెప్పారు. పాంగాంగ్ సరస్సువద్ద ఉన్న టూరిస్టు హోటల్‌లోనే రాహుల్ బసచేసారు. అక్కడే తన తండ్రి దివంగ రాజీవ్‌కు నివాళి అర్పించారు. భారత్‌కోసం మీరు కన్న కల లను వెలకట్టలేని ఈజ్ఞాపకాలు వివరిస్తున్నాయని రాహుల్ పేర్కొన్నారు.

25వ తేదీవరకూ లేహ్‌లో పర్యటిస్తున్న రాహుల్ అక్కడ జరిగే ఫుట్‌బాల మ్యాచ్‌ను కూడా వీక్షిస్తారు. లడ్డాక్ ఆటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కార్గిల్ ప్రాంతంలో మండలి ఎన్నికలు వచ్చేనెల 10న జరుగుతాయి. ఈ నేపథ్యంలో పలువురితో రాహుల్ భేటీ కానున్నారు.

# శరవేగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరిశ్రమల పరుగు

## చెన్నై-విశాఖ కారిడార్‌కు మహర్దశ, వేలాది మందికి ఉపాధి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 20 ప్రభాతవార్త:** శరవేగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరిశ్రమల పరుగు సాగుతుంది.చెన్నై-విశాఖ కారిడార్‌కు సంబంధించి నాడు కేంద్రమంత్రిగా వెంకయ్యనాయుడు వేసిన బీజాలు నేడు వృక్షాలుగా ఎదుగు తున్నాయి.2014లోఆయన ప్రయత్నంలో భాగంగా ఏర్పేడుమండలంలో ఐఐటి, ఐసర్ విద్యాసంస్థలు వెలయగా విద్యాపరంగా దివ్యక్షేత్రం శ్రీకాళహస్తికి గుర్తింపు వచ్చింది.నాడు వెంకయ్యనాయుడు వరాలలో భాగంగా అప్పటి ప్రభు త్వం శ్రీకాళహస్తినియోజకవర్గంలోని ఏర్పేడు మండలంలో పలు పరిశ్రమలు వచ్చాయి.

**ఆర్థికాభివృద్ధిలో భాగంగా :** ఆర్థికాభివృద్ధిలో భాగంగా నాడు కేంద్ర మంత్రిగా ఉన్న వెంకయ్యనాయుడు తీర ప్రాంతం ఎక్కువగా ఉన్న చెన్నై-విశాఖ కారిడార్‌ను రూపొందించుటకు అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును ఆదేశించారు.ఈ నేపథ్యంలోనే శ్రీసిటి శరవేగంగా అభివృద్ధి చెందింది.దాంతో అక్కడ పారిశ్రామికులకు భూమి ధరలకు రెక్కలొచ్చాయి.అయితే ఇక్కడ నేడు పరిశ్రమలు స్థాపించుటకు భూముల ధరలు అందుబాటులో లేనందువల్ల సమీపంలోని బుచ్చినాయుడు కండ్రిగ,తొట్టంబేడు మండలాల్లో భూములకు ప్రాధాన్యత ఇస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలోనే బుచ్చినాయుడుకండ్రిగలో 2500 ఎకరాల భూమిని సేకరించారు.కానీ అప్పటి ప్రభుత్వం లాండ్‌పూల్‌లో పారిశ్రామిక వేత్తలకు అందించాలని భావించారు.



హిండాల్కో పరిశ్రమ అల్యూమినియం ఉత్పత్తులు(ఫైల్)

**నేడు పారిశ్రామిక వేత్తలకు అందిస్తున్న జగనన్న ప్రభుత్వం:**పరిశ్రమల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వటానికి నిర్ణయించిన జగనన్న ప్రభుత్వం పరిశ్రమల శాఖ అధికారులను పరుగులు తీయిస్తుంది.శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి మండలంలో ఆపాచి పరిశ్రమకు 315 ఎకరాలు,ఎపిఐఐసికి 148 ఎకరాలు, అలాగే గుంటకిందపల్లి గ్రామంలో మరో 62 ఎకరాల భూమిని సేకరించి అప్పగించారు. ఇటీవల కార్బన్ రూ.3వేల కోట్ల పెట్టుబడులతో ముందుకు వచ్చింది. ఈ పరిశ్రమకు శ్రీకాళహస్తికి 20కిలో మీటర్ల దూరంలోని మేనకూర్‌సెజ్‌లో అవకాశం కల్పించాలని వ్యవస్థాపకులు కోరారు.ఈ మేరకు అక్కడ కేటాయించారు. నాడు సేకరించిన భూములకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం సొమ్ములు చెల్లించి పారిశ్రామికవేత్తలకు అప్పగిస్తున్నారు. శ్రీసిటిలో భూముల ధరలకు రెక్కలు రావటంతో పారిశ్రామికవేత్తలు సమీపంలోని బుచ్చినాయుడు కండ్రిగకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

**తొట్టంబేడు మండలంలో మరో భారీ పరిశ్రమ:** తొట్టంబేడు మండలం పరిశ్రమల కేంద్రంగా మారనుంది. ఇప్పటికే తొట్టంబేడు మండలంలో కజారియా, గ్రీన్‌ప్యానల్ పరిశ్రమలు ఉండగా ప్రభుత్వం కొత్తగా మండలంలోని తాటిపర్తి గ్రామసమీపంలో రూ.1,620కోట్లతో హిండెల్కో ఇండ్రస్ట్రీస్ తమ పరిశ్రమ ఉత్పత్తులను నెలకొల్పేందుకు ముందుకు వచ్చాయి. ఇప్పటికే తాటిపర్తి గ్రామ సమీపంలో కజారియా టైల్స్ పరిశ్రమ ఉండగా తాజాగా ఆదిత్య బిర్లా అనుబంధ విభాగమైన హిండెల్కో ఇండ్రస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్ అండ్ ఫ్యాబ్రికేషన్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన సహకారం అందించాల్సిందిగా కోరుతూ ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా తొలిదశలో రూ.1,620 కోట్ల పెట్టుబడితో 165మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తామని పేర్కొనగా ప్రభుత్వంనుంచి అనుమతి లభించింది.ఏది ఏమైనా తొట్టంబేడు మండలంలో భారీ పరిశ్రమ రావడంసంతోషంగా ఉంది. పరిశ్రమల ఏర్పాటుకు ఇప్పటికే రౌతుసూరమాల సమీపంలో సుమారు 6వేల ఎకరాలు ఎపిఐఐసి సిద్ధం చేసింది.

# మైనార్టీ ఉప ప్రణాళిక నిధులు రూ.5400కోట్లు దారి మళ్లించిన ప్రభుత్వం: లోకేష్

## విజయవాడలో కొనసాగుతున్న యువగళం పాదయాత్ర



**విజయవాడ,ఆగస్టు20,ప్రభాతవార్త ప్రతినిధి:** మైనార్టీ ఉప ప్రణాళిక నిధులు రూ.5400కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ ఆరోపించారు.రాష్ట్ర ఏ ఒక్క ముస్లిం వైకాంగ్రెస్ పార్టీని విశ్వసించే దిశలో లేరన్నారు. నారాలోకేష్ పాదయాత్ర విజయవాడలో ఆదివారం 189 రోజు కుడా కొనసాగింది.విజయవాడ తూర్పు, పెనమలూరు నియోజకవర్గాల పరిధిలో ఆయన పాదయాత్ర సాగిస్తున్నప్పుడు కార్మికవర్గాలు,మైనార్టీలు, మహిళా సంఘాలతో సమావేశమయ్యారు.పలువురు నుంచి వినతి పత్రాలను స్వీకరించార,సీఎం జగన్మోహనరెడ్డిఇ ముస్లిముల ఆస్తులను వైకాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా దోచుకున్నారన్నారు.ప్రశ్నిస్తే మైనార్టీల పట్ల దారుణంగా వ్యవహరిస్తున్నారన్నారు.మసీదు ఆస్తుల పరిరక్షణ కోసం పోరాడిన ఇబ్రహీంను నర్సరావుపేటలో అత్యంత కిరాతకంగా హత్య చేసారన్నారు.తాము అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో అమలు చేసిన మైనార్టీ సంక్షేమ పథకాలన్ని పునరుద్దరిస్తామన్నారు.వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు.దుల్హన్ పథకాన్ని ఎటువంటి కోర్రీలు లేకుండా పేద ముస్లిములందరికి వర్తింపచేస్తామన్నారు.పేద ముస్లింలకు ఆర్థిక చేయూతనందిం చేందుకు ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేస్తామన్నారు,మసీదుల రిపేర్లు, షాదీఖానాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.టీడీపా పాలనలో ప్రవేశపెట్టిన ముస్లిం సంక్షేమ పథకాలను వైకాంగ్రెస్ పార్టీ రద్దు చేసిందన్నారు.విదేశీ విద్య,దుల్హన్ పథకాలు ఇప్పుడు లేవన్నారు.విజయవాడలో రెండవ హజ్‌హౌస్, ఇస్లామిక్ సెంటర్ నిర్మించేందుకుచర్యలు తీసుకుంటామన్నారు.పెరిగిన విద్యుత్తు చార్జీలు,నిత్యావసక వస్తువుల ధరలు,పన్నుల మోయలేని విధంగా మారాయని మహిళా సంఘాల నేతలు లోకేష్‌కు వినతిపత్రాలను అందజేసారు.ప్రతి సమస్యను అధికారంలోకి రాగానే తాము పరిష్కరిస్తామని నారాలోకేష్ వారికి హామీనిచ్చారు.ఇండ్లు కట్టుకోవాలంటే పక్కనే కృష్ణా నది ఉన్నా విజయవాడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని లోకేష్ వ్యాఖ్యానించారు.అధికార పార్టీనేతలు ఇసుక బొక్కుతున్నారని ఆరోపించారు.మరో ఆరు నెలల్లో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలు పరిష్కరిస్తుందని లోకేష్ భరోసా ఇచ్చారు.తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తుందన్నారు.ఈ పాదయాత్రలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ అధికార పార్టీకి చెందిన దేవినేని అవినాష్,వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణులు త్రీ ఇడియట్స్‌లా ఉన్నారని ఆరోపించారు.వెల్లంపల్లి శ్రీనివాస్ దుర్గగుడిలో లింగాలు మింగాడు కాబట్టే మంత్రి పదవి పోయిందని విమర్శించారు. విజయవాడలో జరిగిన లోకేష్ పాదయాత్ర చూసి వైకాంగ్రెస్ పార్టీ నాయకులకు మతిపోయిందని ఏద్దేవా చేసారు.వందమంది జగన్‌లు వచ్చినా చంద్రబాబు విజయాన్ని ఆపలేరని స్పష్టం చేసారు.వైఎస్‌కు భయపడి,కొడాలి నాని,జగన్‌కు భయపడి దేవినేని అవినాష్ పారిపోయారన్నారు.వచ్చే ఆరునెల్లో వైకాంగ్రెస్‌పార్టీ అడ్రస్ గల్లంతవడం ఖాయమని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు,సీనియర్ నేతలు బొండా ఉమా, బుద్దా వెంకన్న, నాగుల్‌మీరా హెచ్చరించారు. వెల్లంపల్లి శ్రీనివాస్,లోకేష్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం పార్టీనేనన్నారు.అధికారపార్టీ నేతల చేష్టలన్నింటికి తాము అధికారంలోకి రాగానే గట్టిబుద్ది చెబుతామన్నారు.

# చెత్త డంపింగ్ యార్డులో ఎరువు తయారీ కోసం నూతన భవన నిర్మాణం!?

## కాలుష్య నియంత్రణ, పర్యావరణ శాఖ ఆదేశాల ఉల్లంఘన తప్పదా!

**జగ్గయ్యపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని ముక్త్యాల రోడ్‌లో ప్రధాన రహదారి పక్కన పాలేటి ఒడ్డున చెత్త డంపింగ్ యార్డులో చెత్త నుండి ఎరువు తయారీ కోసం నూతన భవన నిర్మాణానికి ఈనెల 21వ తేదీన శంకుస్థాపన చేసేందుకు మున్సిపల్ యంత్రాంగం సన్నద్ధమైంది. అయితే చాలా కాలంగా నిబంధనలకు విరుద్ధంగా మున్సిపల్ యంత్రాంగం ఇక్కడ చెత్తను డంప్‌చేస్తోంది. దీంతో పట్టణ ప్రవేశంలో దుర్గంధం వెదజల్లుతున్న చెత్తకుప్పలు రహదారిపైకి విస్తరించి సమస్యలు సృష్టిస్తున్నాయి. గతంలో పుష్కర కాలం క్రితం ఈప్రాంతంలో చెత్త డంపింగ్ చేయటం నిషిద్ధమని కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాలు జారీచేసిన నేపధ్యంలో రూ.30 లక్షలు వ్యయంచేసి ఏర్పాటుచేసుకున్న క్రిష్టియన్‌పేటలోని చెత్త డంపింగ్ యార్డును కొనుగోలు చేశారు. దశాబ్దం క్రితమే రోజుకు 34 మెట్రిక్ టన్నుల చెత్త విడుదల అవుతుండగా దీని ద్వారా బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుచేసి తద్వారా రోజుకు 15 కిలోవాట్లుల విద్యుత్ ఉత్పత్తిచేసేందుకు చెన్నైకి చెందిన హ్యాండ్ ఇన్ హ్యాండ్ కంపెనీ సన్నాహాలు చేసింది. మున్సిపాలిటీ ఖరీదుచేసి కంపోస్టుయార్డుకు కేటాయించిన స్థలంలో కొంత భాగం తమకు శ్మశానానికి కావాలని వడ్డెరలు, ఎస్‌సిలు చేసిన ప్రతిపాదనపై జరుగుతున్న వివాదం పరిష్కరించేందుకు నాడు సబ్‌కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ చేసిన ప్రయత్నం ఫలించలేదు. కంపోస్టుయార్డుకు దిగువనవున్న పోరంబోకు డొంక స్థలంలో నీటిజాలు రాకుండా కట్టడిచేసి శ్మశానానికి ఈభూమి దాదాపు 1.62 ఎకరాలు ఇరువక్షాలకు కేటాయిస్తామని అధికారులు చేసిన ప్రతిపాదనకు రెండు పక్షాల నుండి వ్యతిరేకత వ్యక్తం అయ్యింది. మున్సిపాలిటీ సేకరించిన స్థలం ఆమోదయోగ్యంగా ఉంటుందంటూ వడ్డెర, ఎస్‌సి నాయకులు ఖరాఖండిగా పేర్కొనటంతో గత్యంతరంలేని పరిస్థితిలో సమస్య గురించి ప్రతిపాదనల గురించి కలెక్టర్‌కు నివేదిక పంపి తదుపరి ఉత్తర్వుల కోసం అధికారులు చేతులు దులుపుకున్నారు. దీంతో రూ.30 లక్షలతో కొత్త చెత్త డంపిగ్ ఏర్పాటుచేసుకోవాలనే ప్రయత్నాలకు గండిపడింది.

ప్రస్తుతం నిషిద్ధ ప్రదేశంలోనే చెత్త డంపింగ్ చేస్తున్నారు. ముక్త్యాల రోడ్‌లోని చెత్త డంపింగ్ యార్డు పాలేటి ఒడ్డునే ఉండటం, దిగువనే మున్సిపల్ హెడ్ వాటర్ వర్క్స్ యూనిట్ దాదాపు నాలుగు దశాబ్దాల కాలంగా కొనసాగుతోంది. ఈకారణంగానే గతంలో జిల్లా కలెక్టర్ సూచనలతో పర్యావరణ శాఖ ఇక్కడ సర్వేచేసి పాలేటి ఒడ్డున ఎట్టి పరిస్థితుల్లోనూ చెత్త డంప్ చేయకూడదని ఆదేశాలు జారీచేసింది. ఈనెల 21వ తేదీన ఈచెత్త డంపింగ్ యార్డులోనే చెత్త నుండి ఎరువును తయారు చేసేందుకు మున్సిపల్ యంత్రాంగం నూతన భవన నిర్మాణానికి స్థానిక ఎంఎల్ఏతో శంకుస్థాపన చేయించేందుకు పూనుకుంది. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ జగ్గయ్యపేట వారి రూ.1.50 కోట్ల నిధులతో జి టెక్, హైదరాబాద్ వారి ద్వారా డంపింగ్ యార్డులో ఎఫ్ ఎస్‌టిపి భవన నిర్మాణానికి ఆదివారం మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర స్థలాన్ని పరిశీలించి నిర్ణయించారు. ప్రజారోగ్యం, కాలుష్య సమస్యలు ఉండగా అధికారులు ఎందుకు అలక్ష్యం చేస్తున్నారనేది ప్రశ్నగా మారింది. గతంలో గల ప్రభుత్వ ఆదేశాలు ఇప్పుడు వర్తించవా అనేది జవాబు లభించని ప్రశ్నగా ఎదురవుతోంది. అవగాహనలేని అధికార యంత్రాంగం, పట్టించుకోని పరిపాలకుల వైనం వెరసి జగ్గయ్యపేట మున్సిపాల్టీకి చెత్త డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించలేని పరిస్థితికి జారిపోయింది మరి. రూ.30 లక్షలు వెచ్చించి ఖరీదు చేసిన భూమిని ఏమిచేస్తారు, కొత్త డంపింగ్ యార్డు కోసం ఏమైనా ఇతర ప్రయత్నాలు చేస్తారా, నిబంధనలతో పనిలేకుండా పాలేటి ఒడ్డునే చెత్త డంపింగ్ యార్డును కొనసాగిసాగించటమే తప్పదని పాలకులు యోచిస్తారా అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి వుంది మరి !



ముక్త్యాల రోడ్‌లో ప్రధాన రహదారిపక్కనే చెత్త డంపింగ్ యార్డులో చెత్త నుండి ఎరువు తయారీ కోసం నూతన భవన నిర్మాణానికి స్థల పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

# ఒక్కరోజులో నలుగురు రైతల ఆత్మహత్యలా?

## రాష్ట్రంలో రైతాంగ సంక్షోభం: చంద్రబాబు



**అమరావతి, ఆగస్టు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర రైతాంగం తీవ్ర సంక్షో భంలో ఉందని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు.. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో పర్యటనకు వెళ్లినా రైతు కష్టాలు, రైతాంగ సమస్యలు కన్పిస్తున్నాయని అన్నారు.. నిన్న ఒక్కరోజే ఉమ్మడి కర్నూలు జిల్లాలో 4గురు రైతులు బలవన్మరణాలు పొందటంపై తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు.. ఒక్క రోజులో ఒక్క జిల్లాలో నలుగురు రైతన్నలు ప్రాణాలు తీసుకున్నారంటే, రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్ధమవుతుందన్నారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని చంద్రబాబు పేర్కొ న్నారు. సాగుకు సబ్సిడీలు, పంటలకు గిట్టుబాటు ధరలు ఇచ్చి రైతుకు అండగా, నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒక్కరోజులో నలుగురు అన్నదాలను కోల్పోయిన పరిస్థితి ప్రభుత్వం అత్యంత తీవ్రమైన అంశంగా పరిగణించి తక్షణచర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తననిర్ణ యాలు, చర్యల ద్వారా రైతులు, కౌలు రైతులకు అండగా నిలవాలని చంద్రబాబు కోరారు.

# ఆకలి సంక్షోభాన్ని చవి చూసినవారే ఉత్తమోత్తమ వాగ్గేయకారులు

## సాహిత్య విమర్శకులు గుంటూరు లక్ష్మీనర్సయ్య



గద్దర్ సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న గుంటూరు లక్ష్మీనర్సయ్య

**విజయవాడ,ఆగస్టు20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆకలి సంక్షోభాన్ని చవి చూసినవారే ఉత్తమోత్తమ వాగ్గేయకారులుగా నిలిచారని ప్రఖ్యాత సాహిత్య విమర్శకులు, విశ్లేషకులు గుంటూరు లక్ష్మీనర్సయ్య అన్నారు.అణగారిన వర్గాల ఇబ్బందులను స్వయంగా అనుభవించినందునే మహాగాయకుడు గద్దర్ చరిత్ర మరిచిపోలేని వాగ్గేయకారునిగా నిలిచిపోయారన్నారు.విప్లవ ఉద్యమాల్లో క్రియాశీలకంగా పాల్గొన్న గద్దర్ అణగారిన వర్గాలతో పాటు పీడనకు గురవుతున్న వారిని జాగృతం చేసే పాటలు రాసి పాడరన్నారు.ఆయన భక్తిసాహిత్యం రాసినా, అందులోనే ఆలోచన,ఆర్తి కన్పించిందన్నారు.ఆదివారం నందిగామ ప్రెస్‌క్లబ్‌లో బహుజన రచయిత సంఘం,బహుజన రచయితల సంఘం,దళిత చైతన్యవేదిక,ఎపీ ఇంటలెక్చవల్ ఫోరం(ఎన్‌సీసీ),దిశసామాజిక సేవా సంస్థలు సంయుక్తంగా గద్దర్ సంస్మరణ సభను నిర్వహించాయి.ఈ కార్యక్రమంలో గుంటూరు లక్ష్మీనర్సయ్య కీలకోపన్యాసం చేస్తూ గద్దర్ ఎక్కడ వున్నా వివక్షను వ్యతిరేకించారన్నారు. విప్లవ ఉద్యమాల్లోను వివక్ష పెరిగిన తరుణంలో ఆయన ఆ దిశ నుంచి బయటకు వచ్చి బహుజన ఉద్యమాలకు బాసటగా నిలిచారన్నారు.గద్దర్‌లో ఆధ్యాత్మిక కోణం ఉందన్నారు.అలా ఉండటం సైద్దాంతిక విరుద్దం కాదన్నారు. బరవే ప్రధాన కార్యదర్శి తంగిరాల సోనీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సామాజికవేత్తలు పెసరమిలి శేఖరరావు,మల్లాది దాసు,కన్నెకంటి సజ్జనరావు,కోట రవీంద్రనాథ్ ఎండి ఖాజా,జార్జి ముల్లర్,జి, విజయకుమార్, విజయరావు కవులు,కళాకారులు ప్రసంగించారు.

# 2024 ఎన్నికల్లో క్లీన్‌స్వీప్‌కు ఇదే సంకేతం: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో వైసీపీ 85 శాతానికి పైగా స్థానాల్లో విజయం సాధించిందని వైసీపీ ఎంపీ వి.విజయ సాయిరెడ్డి ట్వీట్ చేశారు. ఎన్నిక ఏదైనా ఫ్యాన్ గాలిదే ప్రభంజనం అని సర్పంచ్, ఉప సర్పంచ్ ఎన్నికల్లో 85శాతంకి పైగా వైఎస్ఆర్‌సీపీ కైవసం చేసుకుంది. కుప్పంలో 6 వార్డు స్థానాలకు గాను 5 వశం చేసుకుంది. 2024 ఎన్నికలల్లో క్లీన్‌స్వీప్‌కు ఇదే సాంకేతం అని పేర్కొన్నారు.

# భక్తులతో పోటెత్తిన కాణిపాకం ఆలయం

## దర్శనానికి మూడు, నాలుగు గంటల సమయం


**కాణిపాకం, ఆగస్టు 20 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి అలయం ఆదివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాలు, వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు ఆదివారం ప్రభుత్వ సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు అనూహ్యంగా ఆలయ దర్శనార్థం పెద్దఎత్తున తరలివచ్చారు.అలాగే తిరుమల వెళ్ళే భక్తజనం కూడా కాణిపాకం స్వామివారి దర్శనార్థం రావడంతో ఆలయంలో ఉదయం నుండి రాత్రి వరకు తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్ధితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లలో సుమారు మూడు, నాలుగు గంటల వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది.



# వికసిత భారత్-2047 కాపీ కొట్టిన చంద్రబాబు

## నిరాశ, నిస్పృహాలతో రగులుతున్న చంద్రబాబు

## ఎన్నిక ఏదైనా ఫ్యాన్ గాలికి ఎదురులేదు: ఎంపి విజయసాయి



**విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త :** ఏడాది క్రితమే నీతి ఆయోగ్ వికసిత భారత్-2047 ప్రణాళికను విడుదల చేసిందని దీనినే విజన్-2047 అని పేరు మార్చి చంద్రబాబు కాపీ కొట్టారని, బాబు సొంత బ్రాండింగ్ ఏమి కాదని రాజ్య సభ సభ్యుడు వైఎస్సార్‌సిపి జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. పలు అంశాలపై ట్విట్టర్‌లో ఆదివారం ఆయన స్పందించారు. 2047 నాటికల్లా అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అగ్రస్థానంలో ఉంటుందని అందులో నీతి ఆయోగ్ పేర్కొందని చెప్పారు. దానినే బాబు గారు కాపీ కొట్టి దేశానికి, రాష్ట్రానికి తాను దిశా నిర్దేశం చేస్తున్నట్టు బిల్డప్పులు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆంధ్రాలో పెట్టుబడులు పెట్టొదంటూ హైదరాబాద్‌లో కూర్చొని ఎపి విపక్షనేత చంద్రబాబు పిలుపునివ్వడం బట్టి-వారి నిరాశ, నిస్పృహాలను అర్థం చేసుకోవచ్చున్నారు. 2019లో ఎదురైన ఓటమి వల్ల పగతో వైఎస్సార్ సిపిపై రగలిపో తున్నారని చెప్పారు. 2024లో మళ్ళీ ఓడిస్తే అర్థంలేని మాటలు మానేసి చంద్రబాబు మామూలు మనిషి అవుతారని

# ఆలయాభివృద్ధి పనులు పరిశీలించిన ప్రభుత్వ ఇంజనీరింగ్ విభాగం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 20, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో ప్రతి ఆదివారం నిర్వహించే ఆదిత్యారాధన (సూర్యోపాసన) వేదోక్తంగా అర్చకస్వాములు నిర్వహించారు. సూర్యనమస్కారాలు, సౌర, అరుణ పారాయణ, ఆదిత్య హృదయం పఠించిన వేదపండితులు సూర్య భగవానుడికి ప్రీతిపాత్రమైన ఎర్రని పూలు, గోదుమ నూక పాయసం, అన్నపాయసం నైవేద్యాలు సమర్పించి ధూప, దీపార్చనలు నిర్వహించి, పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు ప్రసాదంగా అందచేశారు. అలాగే నిత్య ఆర్జిత సేవలైన శాంతికళ్యాణం, లక్ష కుంకుమార్చన, చండీహో మం, నవగ్రహ హోమం, రుద్రహోమం శ్రీచక్ర నవావర ణార్చన తదితర పూజా క్రతువులకు మరియు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు అత్యధికంగా వచ్చారు. అధికారులు రద్దీ నియంత్రణలో తగు జాగ్రత్తలు పాటించారు.

**నిత్యాన్నదాన విరాళాలు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన విరాళమునకు కొవ్వూరుకు చెందిన ఎవిబిబి పవన్ కౌశిక్ కుటుంబ సభ్యులతో సహా రూ.1,00,000/-ల విరాళమునుఆలయ అధికారులకు అందచేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానం తరంప్రసాదము,శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా,వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

**శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువై యున్న శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్ధ ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పూనమ్ మాలకొండయ్య, రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ'లు రాగా, వారిని ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవోదర్బముళ్ల భ్రమరాంబ'లు ఆలయ మర్యాదల తో వారిని స్వాగతించి, శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనా నంతరం శ్రీస్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

**ఆలయాభివృద్ధి పనులు పర్యవేక్షణ :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానము నందు 70 కోట్ల ఆలయాభివృద్ది పనులను పరిశీలించుటకు ఆలయానికి ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడ్డ ఆర్ కొండలరావు మరియు వారి టెక్నికల్ బృందం ఆలయాభివృద్ధి పనులు పరిశీలన నిమిత్తం రాగా ఆలయ ఇంజనీరింగ్ విభాగం ఈఈ'లు కె.వి.ఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, ఇంజనీరింగ్ విభాగపు అధికారులు పాల్గొని జరుగుతున్న పనుల గురించి వివరించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబ, దేవదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, టెక్నికల్ బృందం రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ (పిఆర్) మరియు దేవదాయ శాఖ టెక్నికల్ అడ్వయిజర్ ఆర్ కొండలరావు, ఐఐఎస్‌సి బెంగుళూరు ప్రొఫెసర్ జి.ఎల్.శివ కుమార్ బాబు, ఐఐటి మద్రాస్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డా॥జి.అప్పారావు పాల్గొన్నారు.



ఆలయాన్ని దర్శించుకున్న ఎండోమెంట్ కమిషనర్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

# రాంబిల్లి సీతపాలెం సముద్రంలో ఇద్దరు యువకులు గల్లంతు

## గజ ఈతగాళ్ల సహాయంతో బయటకు తీసిన పోలీసులు, ఒకరి మృతి, మరొకరి పరిస్థితి విషమం

**అనకాపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త:** విశాఖపట్నంకు చెందిన ఆరుగురు యువకులు విహార యాత్రకు రాంబిల్లి సీతపాలెం సముద్రంకు చేరుకున్నారు. సముద్రంలో వీరిలో ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. గజ ఈతగాళ్ళ సహాయంతో ఇద్దర్ని పోలీసులు బయటకు తీశారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. వీరిలో ఒకరు మృతి చెందడంతో స్నేహితుల్లో తీవ్ర విషాదం నెలకొంది. అనకాపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# టి20 సిరీస్ టీమిండియా సొంతం: 33 పరుగులతేడాతో ఐర్లాండ్ ఓటమి

**డబ్లిన్:** భారత్ ఐర్లాండ్ జట్లమధ్యజరుగుతున్న రెండో టి20 మ్యాచ్‌లో 33 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది. రీఎంట్రీతోనే బుమ్రా తనదైన మార్కును చూపించుకుంటూ జట్టును ముందుకు నడుపుతున్నాడు. తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ ఐదు వికెట్ల నష్టానికి 185 పరుగులుచేసింది. తదనంతరం లక్ష్యఛేదనలో ఐర్లాండ్‌జట్టు 8 వికెట్లు నష్టపోయి 152 పరుగులు మాత్రమేచేయగలిగింది. దీనితో భారత్ 33 పరుగుల తేడాతో విజయం సాధించింది. మూడు టి20ల సిరీస్‌లో టీమిండియా గెలిచి సిరీస్ సొంతంచేసుకుంది. మరోమ్యాచ్‌మిగిలి ఉండగానే సిరీస్‌ను సాధించింది. ఆండిబాల్ బిర్నీ 51 బంతుల్లో 72 పరుగులుచేసాడు ఐదు ఫోర్లు నాలుగు సిక్స్‌లుచేసి టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. ఆతడు మినహా ఇతర ప్లేయర్లు ఘోరంగా విఫలం అయ్యారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్‌బుమ్రా, ప్రసిద్‌కృష్ణ, రవిబిష్ణోయ్‌లు తలా రెండు వికెట్లుసాధించారు. నామమాత్రమైన మూడో టి20 బుధవారం జరుగుతుంది. భారీ టార్గెట్‌తో బ్యాటింగ్‌కు వచ్చి,ఐర్లాండ్‌నుప్రసిద్ ఆరంభంలోనే దెబ్బతీసాడు. కెప్టెన్ పాల్ స్టిర్లింగ్, టక్కర్‌లను ఒకే ఓవర్‌లో ఔట్‌చేసాడు. అనంతరం హ్యారీ టెక్టర్ ఏడుపరుగులకే రవిబిష్ణోయ్‌క్లీన్ బౌల్డ్ చేసాడు. మరో ఎండ్‌లోనిబాల్ బిర్నీ ఓర్పుతో బ్యాటింగ్‌చేసాడు. ఇతర ప్లేయర్లతోకలిసి భాగస్వామ్యాలను చేస్తూ స్కోరుబోర్డునను 100 పరుగులుదాటించాడుఏ. అయితే చేయాల్సిన పరుగులు ఎక్కువ ఉండటంతో హిట్టింగ్‌కువెళ్లి ఔట్ అయ్యాడు. దాంతో ఐర్లాండ్ ఓటమి ఖరారయింది. అంతకుముందు తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ 20 ఓవర్లలో ఐదు వికెట్లకు 185 పరుగులుచేసింది. రుతురాజ్ గైక్వాడ్ 43 బంతుల్లో 58 పరుగులుచేసిఆరుఫోర్లు ఒకసిక్స్‌లతో అర్థసెంచరీతో మెరిసాడు. సంజైశాంసన్ 26 బంతుల్లో 40 పరుగులుచేసాడు. ఐదు ఫోర్లుఒకసిక్స్ చేసి వేగంచూపించాడు. ఇక చివరిలో రింకూసింగ్ 21 బంతుల్లో 38 పరుగులుచేసి రెండుఫోర్లు, మూడు సిక్స్‌లుసాధించాడు. దాంతో భారత్ భారీ స్కోరును అందుకుంది. ఐర్లాండ్ బౌలర్లలో మెకార్థీ రెండు వికెట్లుతీసాడు. టాస్ ఓడిన టీమిండియా తొలుత బ్యాటింగ్‌కు దిగిన యశస్వి జైస్వాల్ 18, రుతురాజ్‌గైక్వాడ్‌లు భారత్‌కు బోణీచేసారు. జైస్వాల్ వేగంగా ఆడాడు. దాంతోభారత స్కోరుబోర్డు వేగంగా ముందుకుసాగింది. భారీషాట్‌కువెళ్లి జైస్వాల్‌ఔట్ అయ్యాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కువచ్చిన తిలక్‌వర్మ ఒక్కపరుగుతోనే వెనుదిరిగాడు.

ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన సంజూశాంసన్ రతురాజ్‌గైక్వాడ్‌తోకలిసి జట్టునున డిపించాడు. జాష్ లిటిల్‌వేసిన ఒక ఓవర్‌లో 18 పరుగులు సాధించి భారత స్కోరుబోర్డు రాకెట్‌వేగంతో కదిలింది. రుతురాజ్,సంజూలు మూడో వికెట్‌కు 71 పరుగులు జోడించారు. తొలి టి20 ద్వారా అరంగేట్రంచేసిన రింకూ సింగ్ ఆ మ్యాచ్‌లో ఆడలేకపోయాడు 'రెండో టి20లో డె బ్యూ ఇన్నింగ్స్ ఆడాడు. మొదట నెమ్మదిగా ఆడిన ఆతడు అనంతరం రెచ్చిపోయాడు. ఐపిఎల్ రింకూను గుర్తుకు తెచ్చాడు. భారీ షాట్లతో విరుచుకు పడ్డాడు.చివరిఓవర్‌లో దూబేకూడా రెండు సిక్స్‌లు బాదడంతో భారత్ 185 పరుగులకు చేరింది.

# రాష్ట్రంలో మాతాశిశు రక్షణకు పెద్దపీట




కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

- తొలిసారిగా రూ. 52 కోట్లతో మూడు ఎంసిహెచ్‌లు
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెరుగుతున్న ప్రసవాలు
- గాంధీలో ఎంసిహెచ్ ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ (సికింద‌రాబాద్), ఆగస్టు 20, ప్రభాతవార్త:** మాతాశిశు సంరక్షణ కోసం దేశం లోనే తొలిసారిగా రూ. 52 కోట్లతో నిర్మించిన 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఎంసీహెచ్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఇందులో భాగంగా దాదాపు రూ. 8 కోట్లతో 33 నియోనాటల్ అంబులెన్స్‌లను, రూ. 1.2 కోట్లతో అధునీకరించిన డైట్ కిచెన్‌ను ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు. సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో ఎంసీహెచ్ బ్లాక్‌ను ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 3 మదర్ అండ్ చైల్డ్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ (ఎంసీహెచ్) నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని మంత్రి హరీష్‌రావు తెలిపారు. టిమ్స్ పరిధిలో భాగంగా ఒకటి నిమ్స్‌లో, రెండవది అల్వాల్‌లో, మూడవది గాంధీలోనని తెలిపారు. మొత్తం 600 పడకలు మాత శిశు సంరక్షణ కోసం అందుబాటులోకి వస్తాయన్నారు. ఈమూడు సూపర్ స్పెషాలిటీ ఎంసీహెచ్ హాస్పిల్స్‌లో మాతా శిశువులకు అన్ని రకాల మల్టీపుల్ వైద్య సేవలు ఒకేచోట అందుబాటులో ఉండనున్నాయని చెప్పారు. ప్రసవం సమయంలో, ఆ తర్వాత మహిళలు ఎదుర్కొనే వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో పాటు అప్పుడే పుట్టిన శిశువు ఆరోగ్య సంరక్షణకు సంబందించిన సేవలు ఈ ఎంసీహెచ్‌లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో అందుతాయన్నారు. గుండె, కిడ్నీ, కాలేయం, న్యూరో తదితర మల్టీ వ్యాధులతో బాధపడే తల్లులకు పుట్టుకతోనే వచ్చే వివిధ రకాల సమస్యలతో బాధపడే శిశువులకు ఈ మదర్ అండ్ చైల్డ్ కేర్ సెంటర్‌లో సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుతుందని మంత్రి హరీష్‌రావు తెలిపారు. గర్భిణులకు డయాలసిస్ అవసరం అయితే ఉన్నచోటనే డయాలసిస్ అందించేందుకు ఎంసీహెచ్ హాస్పిటల్‌లోనే అందుబాటులో ఉంటుదన్నారు. వెంటిలేటర్లు, గుండె పరీక్షల కోసం 2డీఏకో యంత్రాలు, కొల్పోస్కోపి, ల్యాపరోస్కోపి యంత్రాలు కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. గాంధీకి పెరుగుతున్న రోగులకు సరిపడే విధంగా పడకలు పెంచుకుంటున్నట్లు వివరించారు. గాంధీలో ఇప్పుడున్న పడకలకు తోడు మరో రెండువందల పడకలు అందుబాటులోకి వచ్చాయన్నారు. నవజాత శిశువులను అత్యవసర సమయాల్లో ఆస్పత్రులకు చేరవేసేందుకు, సకాలంలో వైద్యం అందించేందుకు అవసరమైన 33 నియోనాటల్ అంబులెన్స్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నవజాత శిశువులను అత్యవసరంగా ఎంసీహెచ్‌లకు తరలించేందుకు, తద్వారా శిశువులను కాపాండేందుకు అత్యవసర పరిస్థితిలో ఈ అంబులెన్స్‌లు ఉపయోగపడతాయన్నారు. జిల్లాకో అంబులెన్స్ అందుబాటులో ఉంటుందని, అందులో అత్యవసర సేవలైన ఆక్సీజన్, ఆక్సీమీటర్, వెంటిలెటర్ లాంటి మరెన్నో అత్యవసర సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. దింతో శిశుమరణాల రేటు మరెంతో తగ్గుతుందని చెప్పారు. ఇప్పటికే అమ్మఒడి వాహనాలు, 102 వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

**తగ్గిన మరణాల రేటు..**

ప్రభుత్వ ఆస్పత్రులలో మరణాల రేటు భారీగా తగ్గుతున్నాయ్యారు. అలాగే డెలివరీలు కూడా నానాటికి పెరుగుతున్నట్లు చెప్పారు. మాతశిశు మరణాల రేటు తగ్గుతుండడంతో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెరుగుతోందని వివరించారు. జూలై నెలలోనే 30శాతం నుంచి 72.8 శాతం పెరిగిందన్నారు. అంతేకాకుండా మొదటి సారి గాంధీలో లివర్ రిట్రీవర్ చేసి, ఉస్మానియా పెషెంట్‌కు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్య బృదాన్ని మత్రి హరీష్‌రావు అభినందించారు. అలాగే క్వాలిటీ మెనేజ్మెంట్, హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్మెంట్‌లో తొలిసారిగా గాంధీ ఆస్పత్రికి ఐఎస్‌ఓ సర్టిఫికెట్ వచ్చిందని, ఇందులో వైద్యుల కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యాక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, డిప్యూటీక మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, మోతె శోభన్‌రెడ్డి, కార్పొరేటర్ హేమలత, గాంధీఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు, ఆర్ఎంఒలు, ఇతర వైద్యులు పాల్గొన్నారు.



## మహిళ కడుపులో 10.5 కిలోల కణితి..

### తొలగించిన నిమ్స్ వైద్యులు

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** ఓ మహిళ కడుపులో 10.5కిలోల బరువున్న కణి తిని శస్త్రచికిత్స ద్వారా నిమ్స్ వైద్యులు తొలగించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కుసునూరు లక్ష్మీ గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతుంది. నాలుగు రోజుల క్రితం సమస్య తీవ్రం కావడంతో స్థానికంగా ఉన్న ఓప్రైవేట్ ఆస్పత్రికి కుటింబికులు తీసుకెళ్లారు. అక్కడ పరీక్షలు నిర్వహించిన వైద్యులు కడుపులో కణితి ఉన్నట్లు గుర్తించారు. మెరుగైన వైద్యం కోసం శుక్రవారం పంజాగుట్ట నిమ్స్‌కు తీసుకువచ్చారు. పరీక్షించిన సర్జికల్ అంకాలజీ వైద్యులు శస్త్రచికిత్స చేయాలని సూచించారు. సర్జికల్ ఆంకాలజీ విభాగాధిపతి రాజశేఖర్ ఆధ్వర్యంలోని వైద్యబృందం ఆమెకు ఆపరేషన్ చేసి 10.5కిలోల బరువు ఉన్న కణితిని విజయవంతంగా తొలగించారు.

## ఐఐహెచ్‌ఎఫ్‌డబ్ల్యు ఆఫీసులో కొత్త ఇఆర్‌సి

### ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఆరోగ్య తెలంగాణ సాధించాలనే లక్ష్యంతో రాష్ట్రంలో కొన్నేళ్లుగా ఆరోగ్య రంగంలో అనేక సంస్కరణలను ప్రారంభించడం జరిగిందని ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం వెంగళరావునగర్‌లో ఐఐహెచ్‌ఎఫ్‌డబ్ల్యు కార్యాలయంలో 108, 104, 102 నూతన ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్ (ఇఆర్‌సి)ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర వైద్య సేవలు అనేది మొత్తం ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ముఖ్యమైన భాగమని ఇది తక్షణ సంరక్షణను అందిచడం ద్వారా ప్రాణాలను కాపాడుతుందన్నారు. తెలంగాణలో ఎమర్జెన్సీ మెడికల్ సేవలు మెరుగుపరచడానికి ఈ కేంద్రీకృత్ కాల్‌సెంటర్ ఏర్పాటు చేశామని వేరువేరుగా ఉన్న 108,102, 104 హెల్త్ హెల్ప్‌లైన్‌లను ఒకేస్థానంలో నుంచి ఆపరేట్ చేయాలని నిర్ణయించి ఈ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్ (ఇఆర్‌సి) ప్రారంభించామని తెలిపారు. 110మందికిపైగా సిబ్బంది ఇక్కడ ఉండి పనిచేస్తారని 24గంటల పాటు నిరంతర సేవలు ఇక్కడ నుంచి ప్రజలకు అందుతాయని అన్నారు.

## నేటి నుంచి గడప గడపకు కాంగ్రెస్

### కేంద్ర, రాష్ట్ర ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజాచైతన్యమే లక్ష్యం

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలన చైతన్య పరిచి కాంగ్రెస్ వైపు మద్దతు కూడగట్టడానికి కాంగ్రెస్ సోమవారం నుంచి గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టనున్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవినీతి కూడా ప్రజలకు వివరించడానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులను రాష్ట్రవ్యాప్తంగా సమాయత్తం చేసింది. సోమవారం నుంచి సెప్టెంబర్ 15 వరకు గడపగడపకు కార్యక్రమం వుంటుంది.

రాష్ట్ర శాసనసభ ఎన్నికల ముందస్తు ప్రచారంలో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను జనంలోకి తీసుకెళ్ళడం ద్వారా ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకొనే అవకాశం లభించనున్నది. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆర్థిక విధానాలతో దేశంలో పేదరికం పెరుగుతుందని వివరించనున్నారు. భారత సమాజం మధ్య చీలికలు తేవడం మణిపూర్ హింస వంటి హింసను ప్రతి చోట రాజేసే శక్తుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడానికి గడప గడపకు కాంగ్రెస్ శ్రేణులకు దోహద పడుతుంది. శనివారం గాంధీ భవన్‌లో జరిగిన టిపిసిసి విస్తృత స్థాయి సమావేశంలో రేవంత్ రెడ్డి గడపగడపకు కార్యాక్రమాన్ని చేపట్టాలని కోరారు. తిరుగబడదాం తరిమికొడదాం అన్న నినాదంతో గడపగడపన కాంగ్రెస్ తీసుకెళ్ళడానికి మొదట రాష్ట్రప్రభుత్వం అవినీతిపై క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహించాలని ఆయన రేవంత్ సూచించారు. ఓవైపు ఈ కార్యక్రమం జరుగుతుండగానే మధ్యలో ఈనెల 26న చేవెళ్ళలో ప్రజాగర్జన బహిరంగసభ జరుగుతుంది. అందులో ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖార్గే ముఖ్య అథితిగా పాల్గొంటారు.

ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌లు ఆ సభలో విడుదల చేస్తారు. మైనార్టీ డిక్లరేషన్ కమిటీ వేశారు. ఓబిసి, మహిళా డిక్లరేషన్ కమిటీ కూడా ఏర్పాటు చేయడానికి గడప గడపకు కాంగ్రెస్ అనుభవాలు ఉపయోగపడే అవకాశం వుంటుంది. మహిళా డిక్లరేషన్ ప్రియాంక చేత విడుదల చేయించాలని అనుకుంటున్నారు. సోనియా తో మెనిఫెస్టో విడుదల చేస్తారు. ఏదీ ఏమైనా కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్ళడానికి గడప గడపకు కాంగ్రెస్ ఒక గొప్ప అవకాశమే.



మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం సోమాజిగూడలోని ఆయన విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, వి హనుమంతరావు, అంజన్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే జగ్గారెడ్డి తదితరులు

## బిజెపిది విభజించు పాలించు విధానం

- మిత్రుడైన కెసిఆర్‌కు దోచిపెడుతోన్న పిఎం మోడి
- రాజీవ్ స్ఫూర్తితో దేశ సమగ్రత కోసం పునరంకితమవుదాం
- రాజీవ్ జయంతి సందర్భంగా టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** బిజెపి దేశంలో విభజించు పాలించు విధానం ఆచరిస్తూ సమాజంను నిట్టనిలువన చీల్చి విద్వేషాలు రగలిస్తున్నదని దేశ సమగ్రతకు దీని వల్ల భంగం కలుగుతుందని రాజీవ్‌గాంధీ స్ఫూర్తితో దేశ సమగ్రత కాపడేందుకు యువత విద్యార్థులు పునరంకితం కావాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం రాజీవ్‌గాంధీ 79వ జయంతి సందర్భంగా సోమాజిగూడలోని రాజీవ్ విగ్రహం వద్ద పార్టీ నేతలతో కలిసి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ హింసతో మండిపోతున్నా ప్రధానమంత్రి అక్కడి ప్రజలకు భరోసా ఇవ్వడంలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారను గాని అక్కడ జరిగే హింసను అదుపు చేయడంలేదని ఆయన చెప్పారు. బిజెపి, బిఆర్ఎస్ బంధం ఫెవికాల్ బంధమని అవి రెండు నాణానికి బొమ్మ బొరుసులుగా వ్యవహరి స్తున్నాయని ఆయన తెలిపారు. దేశ సంపదను మోది తన మిత్రులకు దోచిపెడితే కెసిఆర్ రాష్ట్ర సంపదను కుటుంబాకి దోచిపెడుతున్నారని విమర్శించారు. మోదీ తన మిత్రుడు కెసిఆర్‌కు కూడా సంపద దోచిపెడుతున్నారని ఆరోపించారు. దేశంలో సాంకేతిక విప్లవం తీసుకొచ్చిన ఘనత రాజీవ్‌గాంధీదే అని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. రాజ్యాంగ సవరణ చేసి గ్రామపంచాయతీలకు సర్వహక్కులు అధికారాలు కల్పించారని ఆయన తెలిపారు.మహిళలకు స్థానిక సంస్థలలో 50శాతం రిజర్వేషన్ కల్పించారు. ఐటి టెలికాం రంగంలో సమూల మార్పులు తెచ్చారు. దేశంలోని యువతకు ఆయన ఆదర్శంగా నిలిచాడు. 18 సంవత్సరాలకే ఓటుహక్కు కల్పించిన ప్రధాని రాజీవ్‌గాంధీ. దేశ సమగ్రత కోసం ఆయన శ్రీలంకలో శాంతి నెలకొల్పేందుకు సైన్యం పంపినారని ఆయన చరిత్రను గుర్తుచేసుకున్నారు. దేశ సమగ్రత కోసం ఆయన తన ప్రాణంను కోల్పోయినారని రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు.దేశ సమగ్రత కోసం పునరంకితం అవుదామని ఆయన కోరారు. ఏఐసిసి ఇంచార్జీ మాణిక్‌రావ్‌ఠాక్రే, అంజన్‌కుమార్ యాదవ్, వి హన్మంత రావు, ఎంఎల్ఏ జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో ఇందిరాభవన్‌లో రాజీవ్ జీవితంపై డాక్యువమెంటరీ షో ప్రదర్శించారు. మానిక్‌ఠాక్రే, వర్కింగ్‌ప్రసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, పాల్గొన్నారు. ఫిషర్మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయకుమార్ యువతకు స్పోర్ట్సుకిట్ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పంపిణీచేశారు. ఇందులో ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాజీఎంపి పిసిసి ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ రోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు. టిపిసిసి డాక్టర్ సెల్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి రాజీవ్‌గాంధీకి నివాళులు అర్పించారు.

## కవి గాయక వైతాళికుడు గద్దర్

### వామపక్షాల ఆధ్వర్యంలో సంస్మరణ సభ

### హాజరైన తమ్మినేని, కూనంనేని, గద్దర్ కుటుంబ సభ్యులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 20, ప్రభాతవార్త:** అణగారినవర్గాల అభ్యున్నతి కోసం తన పాట ద్వారా పాలకులను గడగడలాడించిన కవిగాయక వైతాళికుడు గద్దర్ అని వక్తల కీర్తించారు. ప్రముఖ వాగ్గేయకారుడు గద్దర్ సంస్మరణ సభ వామపక్షాల ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. సిపిఐ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఎన్.బాలమల్లేష్, డీజీ.నర్సింహా రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్యఅతిథులుగా సిపిఐ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం, సినీ గేయరచయిత సుద్దాల అశోక్‌తేజ, ప్రముఖ సినీదర్శకులు బి.నర్సింగరావు, ప్రముఖ కవి జయరాజ్, గద్దర్ కుమార్తె వెన్నెల పాల్గొని ప్రసంగించారు. తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కమ్యునిజంను నిలబెట్టడమే గద్దర్ ఆశయమని, తాడిత, పీడిత వర్గా అభివృద్ధి జరిగితే గద్దర్‌కు సరైన నివాళి అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం వామపక్ష పార్టీలు అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కులవ్యవస్థ లేకపోతే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. భారతదేశం అగ్రదేశంగా ఎదగాలంటే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పట్ల అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. కమ్యునిస్టులు అందరూ కలవాలంటే ముందుగా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశానికి కమ్యునిస్టుల అవసరం ఏర్పడిందన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే విషయంలో తాను నిర్వహించిన పాదయాత్రకు గద్దర్ సంఘీభావం తెలిపారని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మానవత్వం ఉన్న మహనీయుడు గద్దర్ అని అన్నారు. ప్రముఖ సినీ దర్శకులు బి.నర్సింగరావు మాట్లాడుతూ గద్దర్ ఆశయ సాధనకు ఆయన ఆశించిన లక్ష్యాలను సాధిచేవరకు ప్రతి ఒక్కరు శక్తివంచనలేకుండా కృషి చేయాలన్నారు. జాతీయ కవి సుద్దాల అశోక్‌తేజ మాట్లాడుతూ గద్దర్ గౌతమ బుద్ధనౌక అని కీర్తిం చారు. ప్రజల్లో విప్లవ భావ వ్యాప్తిని పరిమళింపచేయడానికి ఎంతో కృషి చేశారని, 1948లో రైతాంగ పోరాటంలో తన తండ్రి (సుద్దాల హనుమంతు) తన పాట ద్వారా ప్రజల్లోకి భావాలను తీసు కెళ్లారని, అనం తరం ఈ కాలంలో గద్దర్ తన గళం ద్వారా ప్రజల పక్షాన నిలబడ్డారని అన్నారు. కవిగాయక వైతాళికుడు గద్దర్ అని, ఆయన ప్రజలశిల్పి అని అన్నారు. గద్దర్ ద్వారా తనలాంటి ఎంతో మంది కవులు స్ఫూర్తి పొందారని, అది కొనసాగుతూనే ఉందని అన్నారు. సభలో పోటు రంగారావు, సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ(ఎంఎల్), విమలక్క, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



గద్దర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని, కూనంనేని, సుద్దాల అశోక్‌తేజ, దర్శకులు నర్సింగరావు గద్దర్ కుటుంబ సభ్యులు

## నేడు మద్యం దుకాణాలకు డ్రా

### దరఖాస్తులతో రూ. 2,629.80 కోట్ల ఆదాయం

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** తెలంగాణలో మద్యం దుకాణాలకు లైసెన్స్ జారీ కోసం సోమవారం డ్రా నిర్వహించేందుకు ఎక్సైజ్ శాఖ ఏర్పాటు చేస్తున్నది. ఆయా జిల్లా కలెక్టర్లు ఆయా జిల్లాలో డ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు, ఆగస్టు2న 2023-25 ఎక్సైజ్ సంవత్సరానికి దరఖాస్తుల ఆహ్వానంకు నోటిఫికేషన్ వేశారు.దుకాణా కేటాయింపులో గౌడ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు. ఆగస్టు 3న రిజర్వేషన్ కల్పించాల్సిన దకాణాలను కలెక్టర్లు ఎంపిక చేశారు, ఆగస్టు4 నుంచి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తు ప్రక్రియ శుక్రవారం ముగిసింది. 2620 దుకాణాలకు గాను 1,31,490 దరఖాస్తులు వచ్చాయి. 2,629.80 కోట్ల ఆదాయం లభించింది. సరూర్‌నగరలో 10908 దుకాణాలు శంషాబాద్‌లో 10811 దరఖాస్తులు వచ్చాయి. గతంలో 2021లో 68691 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఈనెల 20న కలెక్టర్లు డ్రా తీసి దుకాణాలు కేటాయిస్తారు. ఈసారి వాక్ ఇన్ దుకాణాలు ఎక్కువగా తెరిచే అవకాశం ఉంది. రెండు లక్షల డిడిలు తీయడానికి రద్దై రెండువేల నోట్లు బ్యాంకులకు వచ్చి చేరాయి. చివరి రెండు రోజులలో 87 దరఖాస్తులు వచ్చాయి.




కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎం.నర్సింహా. చిత్రంలో రామాంజనేయులు, వనజ, మధురిమ, విజయకుమారి తదితరులు

## డిమాండ్లు అమలు చేసేంతవరకు ఎఎన్ఎంల నిరవధిక సమ్మె

### నేటి నుంచి ఉధృతం: ఎఐటియుసి ఉపప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహా

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పనిచేస్తున్న వేలాది మంది రెండువ ఎఎన్ఎంలు ఎఐటియుసి ఆధ్వర్యంలో గత 5 రోజులుగా నిరవధికంగా సమ్మె నిర్వహిస్తున్నారని, సమ్మె చేస్తున్న సంఘాలతో కాకుండా సమ్మె చేయని సంఘాలతో సమ్మె విరమింపజేస్తున్నామని ప్రభుత్వం, ఆ సంఘాలు ప్రకటించడం సిగ్గు చేటని నీతిమాలిన చర్యని రాష్ట్ర సెకెండ్ ఎఎన్ఎంఎస్ యూనియన్ నిశితంగా విమరి ్శంచింది. ఈ మేరకు ఆదివారం ఎఐటియుసి భవన్‌లో యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలను ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, యూనియన్ సలహాదారు ఎం.నర్సింహ్మా మీడియా సమావేశంలో ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం తమ యూనియన్ ప్రతిపాదించిన డిమాండ్లను అంగీకరించేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. అధికారులు మీడియా సమావేశంలో తప్పుడు సమాచారం ఇచ్చి ప్రజలను, ఉద్యోగులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ఆనేక రాష్ట్రాలలో ఎన్‌హెచ్ఎం పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయడం జరిగిందని దీనికి సంబంధించిన సమాచారాన్ని డిహెచ్ గడల శ్రీనివాసరావుకు సైతం అందించడం జరిగిందని, ఎపిలో రెగ్యులర్ ఎఎన్ఎంల పోస్టులను సృష్టించి డిపార్ట్‌మెంటల్ ఎగ్జామ్ ద్వారా అందరిని పర్మినెంట్ చేయడం జరిగిందని ఈ విషయాన్ని అధికారులకు వివరించడం జరిగిందన్నారు. సోమవారం ఆందోళన కార్యక్రమాలు ఉధృతంగా నిర్వహిస్తారని ఎం.నర్సింహా హెచ్చరించారు.



అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు

## బిసిలకు 50శాతం టిక్కెట్లు ఇవ్వకుంటే పార్టీ ఆఫీసుల్ని ముట్టడిస్తాం : ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు బిసిలకు 50 శాతం టికెట్లు ఇవ్వాలని లేకుంటే ఆయా పార్టీ కార్యాలయాలను లక్షలాది మందితో ముట్టడిస్తామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో కాచిగూడలో నిర్వహించిన 13 బిసి సంఘాల సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రస్తుతం అధికార, ప్రతిపక్ష పార్టీల్లో వివిధ నియోజకవర్గంలో అభ్యర్థులుగా ప్రచారం జరుగుతున్న పేర్లలో బిసి అభ్యర్థుల పేర్లు తక్కువగా వస్తున్నా యన్నారు. డబ్బులు, సర్వే పేర్లతో బిసి నాయకులకు పక్కన పెడుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్రంలోని చాలా నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీల్లోని బిసిలు పోటీకి అర్హత కలిగిన వారు ఉన్నారని ఆయా నియోజకవర్గాల్లో బిసివాదం సైతం బలంగా ఉంద న్నారు. 119 నియోజకవర్గాలు ఉంటే బిసిలు కేవలం 21 మంది మాత్రమే ఉన్నారన్నారు.

## స్వర్ణకారుల సంక్షేమానికి వెల్ఫేర్ బోర్డు అవసరం

- 50 యేళ్లు పైబడిన వారికి పెన్షన్ ఇవ్వాలి
- రాష్ట్ర స్వర్ణకార సంఘం డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకారుల సంక్షేమానికి ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని నేత, గీత కార్మికులా ్లగానే 50ఏళ్లు పైబడిన వారికి పెన్షన్ అందజేయాలని తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు వింజమూరి రాఘవాచారి, ప్రధాన కార్యదర్శి చేపూరి వెంకటస్వామిలు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావవేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్లు అవుతున్నా ఇప్పటివరకు స్వర్ణకారుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అన్ని వృత్తులకు చేయూతనిస్తున్న ప్రభుత్వం స్వర్ణకారులకు వృత్తిపరమైన, ఆర్థికపరమైన చేయూత అందించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. పెరిగిన పోతున్న కార్పొరేట్ నగల దుకాణాల వల్ల స్వర్ణకారులు వృత్తిని, ఉపాధిని కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. 2017లో రాష్ట్ర వ్యాప్తంగా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు చేపట్టగా అసెంబ్లీ సమావేశాల్లో విశ్వబ్రాహ్మణులకు 250 కోట్లు ప్రకటించడం జరిగిందని కానీ ఇంత వరకు ఒక్క రూపాయి విడుదలకు నోచుకోలేదన్నారు. సెప్టెంబర్ 15లోపు తమతో చర్చించి డిమాండ్లు నెరవేర్చాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కోశాధికారి గొట్టిముక్కల చంద్రశేఖర్‌తోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.




సమావవేశంలో అభివాదం చేస్తున్న రాఘవాచారి, వెంకటస్వామి, చంద్రశేఖర్ తదితరులు



# మెగాస్టార్ లేటెస్ట్ లుక్స్ వైరల్

టాలీవుడ్ లెజండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి తాజా చిత్రం భోళాశంకర్ విడుదలైన సంగతి తెలిసిందే.. కాగా లేటెస్ట్‌గా తన నుంచి వచ్చిన పలు కొత్త ఫొటోలు, ఫ్యాన్స్‌కు మంచి కిక్‌నిస్తున్నాయి.. ఏటా తన పుట్టిన రోజుకి ముందు మెగాస్టార్ ఓ ఫొటో షూట్ అయితే చేసుకుంటారు.అలాగే ఈసారి కూడ బర్త్‌డేకి ముందే చేసిన షూట్‌కు సంబంధించిన ఫొటోలు ఇపుడు కొన్ని బయటకు వచ్చాయి. వీటిలో మెగాస్టార్ ఎవర్ చార్మింగ్‌గా కన్పిస్తున్నారు. పలు కాస్ట్యూమ్స్‌తో చాలా సింపుల్ లుక్స్‌లో వచ్చిన ఈఫొటోలు అభిమానులకు ఎంతగానో ఆనందాన్ని కల్గిస్తున్నాయి. దీంతో మెగాస్టార్ లేటెస్ట్ లుక్స్ ఫ్యాన్స్‌లో ఇపుడు వైరల్ అవుతున్నాయి.



# ‘మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి’ సంగతులు

యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్కశెట్టి జంటగా రూపొందుతున్న రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి.. సెప్టెంబర్ 7న రిలీజ్ కానుంది.. ఈ చిత్రాన్నిప్రముఖ నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్ బ్యానర్‌పై మహేష్ బాబు.పి దర్శకత్వంలో వంశీ, ప్రమోద్ నిర్మించారు. ఈసినిమా ట్రైలర్‌ను ఈనెల 21న రిలీజ్ చేస్తు న్నట్టు యూనిట్ తెలిపింది. అనౌన్స్ మెంట్ నుంచి అందరిలో ఆసక్తి కల్గించింది.. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఈచిత్రాన్ని సెప్టెంబర్ 7న తెలుగు, కన్నడ, తమిళ, మలయాళభాషల్లో విడుదల చేయ నున్నారు.




vaartha.com



# సంక్రాంతికే రిలీజ్

సూపర్‌స్టార్ మహేష్‌బాబు తన తాజా చిత్రం గుంటూరు కారం.. వర్క్‌ను మళ్లీ ఇపుడు ప్రారంభించారు. మహేష్ బాబుతో స్టార్ డైరక్టర్ త్రివిక్రమ్ కు ఇది మూడవ సినిమా.. మాస్ అంశాలతో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.. కానీ షూటింగ్ షెడ్యూల్స్‌లో జాప్యం వల్ల ఈ చిత్రం 2024 సంక్రాంతికి విడుకాకపోవచ్చని భావించిన అభిమానులను ఆందోళనకు గురిచేసింది. కాగా ఆదివారం మహేష్‌బాబు ఓ తాజా ఈవెంట్‌లో పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఈసినిమా వాయిదా వేసే అవకాశం ఉందా? అని మీడియా ప్రశ్నించింది. దీంతో ఆయన స్పందిస్తూ ఈసినిమా 2024 సంక్రాంతికి వస్తుందని, అందరినీ సంతోషపెట్టేలా ఉంటుందని మహేష్‌బాబు పేర్కొన్నారు. ఇక అభిమానులు ఊపిరిపీల్చుకున్నారు.. ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. మీనాక్షి చౌదరి మరో ముఖ్యపాత్రను పోషిస్తున్నారు. జగపతిబాబు ఇందులో విలన్‌గా నటిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై నిర్మిస్తున్న ఈచిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు.

# వందకోట్ల క్లబ్‌లోకి



బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్‌కుమార్ ప్రధానపాత్రలో అమిత్‌రాయ్ రచన, దర్శకత్వంలో తెరకెక్కిన కామెడీ డ్రామా సినిమా ఓ మైగాడ్2,. ఫస్టల పార్ట్ ఓ మైగాడ్ చిత్రం మంచి విజయం సాధించటంతో ఈచిత్రంపై రిలీజ్‌కు ముందు నుంచే భారీ అంచనాలు ర్పడ్డాయి.. రిలీజైన తర్వాత ఈచిత్రం హైప్‌కు అనుగుణంగా బాక్సాఫీసువద్ద దూసుకుపోతోంది. తాజాగా వంద కోట్ల క్లబ్‌లోకి చేరింది. శనివారం 10.53 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టిన ఈచిత్రం మొత్తం 101.6 కట్లో రూపాయల వసూళ్లను అందుకుంది. లాంగ్ రన్‌లో ఈసినిమా మరింత వసూళ్లను రాబట్టే అవకాశంఉందని తెలుస్తోంది.


# మరోసారి ఫ్యాన్స్‌కు అందాల విందు

తెలుగులో తొలిచిత్రం ఏకంగా సూపర్‌స్టార్ మహేష్‌బాబు సరసన నటించే అవకాశం దక్కించుకున్న బ్యూటీ కియారా అద్వానీ.. రెండో సినిమా రామ్‌చరణ్‌తోనటించింది.. హిందీలో ఫగ్లీ మూవీతో అక్కడ తెరంగేట్రం చేసింది.. ఆపై ఎమ్మెస్ ధోనీ బయోపిక్‌లోనటించి ఒక్కసారిగా స్టార్‌హీరోయిన్‌గా మారిపోయింది.. కబీర్‌సింగ్ మూవీతో ఎనలేని క్రేజ్‌ను సొంతం చేసుకుంది.. ప్రస్తుతం ఈభామ రామ్‌చరణ్‌కు జోడీగా పాన్‌ఇండియా మూవీ ‘గేమ్‌ఛేంచర్’లో నటిస్తోంది. ఆమె సినిమా కెరీర్ పక్కనపెడితే గ్లామర్‌షో విషయంలో తగ్గేదేలే అంటూ రెగ్యులర్‌గా హాట్‌ఫొటో షూట్‌లతో అభిమానులకు టచ్‌లోనే ఉంటుంది.. ఇన్‌స్టాగ్రామ్‌లో కియారాకు మిలియన్లలో ఫాలోవర్స్ ఉన్న సంగతి తెలిసిందే. వారిని ఎంటర్‌టైన్ చేయటానికి ఎప్పటికపుడు హాట్ ఫొటోలను షేర్ చేస్తూ వస్తోంది. తాజాగా మరోసారి అదిరిపోయేలా అందాలతో గ్లామర్ ఫొటోలను ఇన్‌స్టాలో అమ్మడు పంచుకుంది.

## ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

# సినిమాటోగ్రాఫర్లకు సత్కారం

తెలుగు సినిమాటోగ్రఫీ అసోసియేషన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ లాంగ్వేజస్ అండ్ కల్చర్ తెలంగాణ ఆధ్వర్యంలో 184వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రముఖ సినిమాటోగ్రాఫర్లు ఎస్.గోపాల్‌రెడ్డి (లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు), చోటా కెనాయుడు, కెకె సెంథిల్‌కుమార్, శరత్,కె.రవీంద్రబాబు, సి.రామ్‌ప్రసాద్, హరి అనుమోలు, రసూల్ ఎల్లోర్‌లను ఘనంగా సత్కరించారు.. యువ



సినిమాటోగ్రాఫర్లు కార్తీక్ ఘట్టమనేని, ఉదయ్ గుర్రాలను సినిమాటిక్ విజనరీ అవార్డులు, సాయిశ్రీరామ్, దాశరధి శివేంద్ర, నగేష్ బ్యానల్, బాల్రెడ్డిలను సినిమాటిక్ ఎక్స్‌లెన్స్ అవార్డులతో సత్కరించారు. ఎస్ గోపాల్‌రెడ్డి మాటాడుతూ, పరిశ్రమలో 55 ఏళ్లు పూర్తిచేసుకున్నానని అన్నారు. 1968లో చెన్నై వీనస్ స్టూడియోస్‌లో అప్రెంటీస్‌గా చేరానని, అంచెలంచెలుగా సినిమాటోగ్రాఫర్ అయ్యానని అన్నారు. ఇప్పటికి యాభై ఏళ్లు అయ్యాయని అన్నారు.. ఇవాళ నా మిత్రులందరి ముందు ఈసత్కారం తీసుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. అందరికీ ధన్యవాదాలు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోదండరామిరెడ్డి, వివి వినాయక్, కెఎల్ దామోదర్‌ప్రసాద్, ఇంద్రగంటి మోహన్‌కృష్ణ తదితరులు మాట్లాడారు.

**దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా మాస్ ఎంటర్‌టైనర్ ‘కింగ్ ఆఫ్ కొత్త’. ఐశ్వర్యలక్ష్మి హీరోయిన్‌గా నటిస్తున్నారు. జీస్టూడియోస్, వేఫేరర్ ఫిల్మ్స్ నిర్మించిన ఈచిత్రానికి అభిలాష్ జోషి దర్శకత్వం వహిస్తున్నారు.. ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రం ఆగస్టు 24న విడుదల కానున్న నేపథ్యంలో హీరో దుల్కర్ సల్మాన్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**



# అరుదైన అవకాశం

**ఈ సినిమా టైటిల్ చాలా వెరైటీగా అన్పిస్తోంది?**

కింగ్ ఆఫ్ కొత్త.. ఇందులో కొత్త అంటే.. మలయాళంలో టౌన్ అని అర్థం.. అదొక ఫిక్షనల్ టౌన్.. అయితే తెలుగులో కొత్త అనే పదానికి కొత్తది.. అనే అర్థం వస్తుంది.. డబ్బింగ్‌లో దానికి కొంచెం భిన్నమైన శబ్దం వచ్చేలా కోత అని చెప్పాం.

**మీ మొదటి గ్యాంగ్‌స్టార్ మూవీ కదా?**

ఇది వరకు నేను గ్యాంగ్‌స్టార్ సినిమాలు చేయలేదు.. స్కేల్ పరంగా ఇది బిగ్గెస్ట్ మూవీ. పాటలు, యాక్షన్ సీక్వెన్స్, ఫుట్‌బాల్ ఇలాల అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయి కాబట్టి సినిమా చేయటం నాకు పూర్తిగా కొత్తగా అన్పించింది..

**ఇందులో మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు?**

కథ నాకు బాగా నచ్చింది.. మంచి గ్యాంగ్‌స్టర్ డ్రామా.. ఇందులో ప్రతిపాత్ర కత, కథనాన్ని ప్రభావితం చేస్తుంది.. నాకు హ్యూమన్ డ్రామా.. సంఘర్షణ ఇష్టం ..అది ఇందులో చక్కగా కుదిరింది.. ప్రేక్ష కులు కోరుకునే అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి. కథ రెండు పీరియడ్స్‌లో ఉంటుంది.

**డబ్బింగ్ అనుభవాలు చెప్పండి?**

నాకు భాషలు అంటే ఇష్టం.. ప్రతి భాషకి ఒక సొగసు ఉంటుంది.. ప్రతి పదం.. శబ్దం ఒక భావోద్వేగాన్ని వ్యక్తపరుస్తుంది.. ప్రతిభాష మాట్లాడటం కొంచెం ఇబ్బంది ఉంటుందేమో కానీ డబ్బింగ్‌లో ప్రతిలైన్ రాసుకుని దాని అర్థం తెలుసుకుని సరైన శబ్దాన్ని వ్యక్తపరచటాన్ని చాలా ఎంజాయ్ చేస్తాను.. గన్స్ అండ్ గులాబ్ సిరీస్‌ను అయిదు భాషల్లో చేశాం.. ప్రతిభాష డబ్బింగ్ నేనే చెప్పాను.. నటుడిగా నాకు దొరికిన అరుదైన అవకాశం ఇది.

**మీరు తెలుగులో కూడ నిర్మాణం చేస్తారా?**

ఇక్కడ మంచి నిర్మాతలు ఉన్నారు. ఇక్కడ అవసరం ఉండదనే భావిస్తాను. అయితే సినిమాను బట్టి, దానికి అవసరమైనపుడు నిర్మాణంలో సపోర్ట్ కావాలంటే మాత్రం చేస్తాను. కాంత నేను, రానా కలిసి చేస్తున్నాం.. సినిమా పట్ల నాకు తకు ఒకేరకమైన లోచనలు ఉన్నాయి. లక్కీభాస్కర్ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్నారు.. వారు చాలా మంచిప్రొడ్యూసర్స్. ఇక వైజయంతీ మూవీస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దత్, స్వప్నగార్లు నాకంటే గొప్పగా ఆలోచిస్తారు. నిర్మాతగా నేను వాళ్ల నుంచి మిగతా పరిశ్రమలు నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుని మలయాళంలో వాటిని అనుసరిస్తున్నాను.

# వరల్డ్‌వైడ్‌గా ‘నేనేనా’ రిలీజ్‌కు రెడీ

2012లో రిలీజైన ఎస్ఎంఎస్ సినిమాతో తెలుగు సినీరంగంలో అడుగుపెట్టిన రెజీనా కసాండ్ర, తన అందం..అభినయంతో అతి తక్కువ కావలంలోనే వరుస అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఫ్యాన్స్‌ను పెంచుకుంది. ముఖ్యంగా రొటీన్‌లవ్, కొత్తజంట, పిల్లా నువ్వులేని జీవితం, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ వంటి చిత్రాలతో మంచి పేరు తెచ్చుకుంది.. రెజీనా ప్రస్తుతం ఆపిల్ ట్రీ స్టూడియోస్ ప్రొడక్షన్‌లో సూర్పనగై అనే సినిమా చేస్తుంది. తెలుగులో నేనేనా పేరుతో రిలీజ్ చేయనున్నారు. కార్తీక్ రాజు దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో అక్షర గౌడ, ఆలీఖాన్, జైప్రకాష్ నటిస్తున్నారు.. కాగా అన్ని పనులను పూర్తిచేసుకున్న ఈచిత్రం ఆగస్టు 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈచిత్రానికి యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది..



# ‘పెద్దహిట్ కావాలని కోరుకుంటున్నాం’...

చంటి, లహరి హీరోహీరోయిన్లుగా అన్నపూర్ణేశ్వరి సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న చిత్రం ఎపి31. కెవిఆర్ దర్శకత్వంలో నారాయణస్వామి.ఎం. ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. సలీమ్ మాలిక్ అడిషనల్ స్క్రీన్‌ప్లే అందించారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ప్రముఖ నిర్మాత త్రినాధరావు నక్కిన మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఫస్ట్‌లుక్‌ను బెక్కెం వేణుగోపాల్ విడుదల చేశారు. హీరో చంటి, లహరి, దర్శకుడు కెవిఆర్ తోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.



త్రినాధరావు మాట్లాడుతూ, చిన్న పెద్ద సినిమాలంటూ ఏం ఉండదు సక్సెస్ అయితే చాలు. అని అన్నారు. రీసెంట్‌గా రిలీజైన బేబీ మూవీ మంచి ఉదాహరణ అని అన్నారు. ఈ సినిమా విషయానికొస్తే ఎపి31 అనేది వైజాగ్ బడి ..ఈసినిమాను తెలుగు, తమిళంలో విడుదల చేస్తున్నారని అన్నారు. బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ, ఈచిత్రం దర్శకుడు, నిర్మాతలు ఇండస్ట్రీలో నిలబడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలోరైటర్ భాష్యశ్రీ, హీరో చంటి, చిత్ర దర్శకుడు కెవిఆర్ , లహరి తదితరులు మాట్లాడారు.

# సినీసాహిత్యంలో ‘సినారే’ ఓ శకం

సినీ సాహిత్యంలో సినారేది ఓ నవ శకం అని అమెరికా నార్త్ కరోలినా చార్లట్ బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ ప్రెసిడెంట్ సాహితీ విశ్లేషకులు పండ్ర రామారావు అన్నారు. ఆకృతి సుధాకర్ తన అమెరికా పర్యటనలో భాగంగా ఆదివారం చార్లెట్ నగరాన్ని సందర్శించారు. ఈసందర్భంగా సినారే 93వ జయంతిని పురస్కరించుకుని రామారావు విశ్లేషణాత్మక ప్రసంగాన్ని ఏర్పాటు చేశారు.. ఈసందర్భంగా రామారావు మాట్లాడారు. అయిదు దశాబ్దాల సినీ సాహిత్యాన్ని గులే బకావళి కథ చిత్రం నుంచి అరుంధతి వరకు ఆయన పాటల్లోని మధురిమలను, లాలిత్యాన్ని, సమాజ శ్రేయస్సును విపులంగా వివరించారని అన్నారు. సన్నివేశ పరంగా , సహజత్వానికి దగ్గరగా ఆయన పాట రచన సాగేదన్నారు. ఆకృతి సుధాకర్ ప్రసంగిస్తూ, తన ప్రత్యక్ష గురువైన సినారే జయంతిని ఇక్కడ జరుపుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఈసందర్భంగా రామారావు, భార్గవి దంపతుల వివాహ రజతోత్సవం కూడ నిర్వహించి సత్కరించారు. చార్లెట్ సిటీలోని పలువురు సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.



# నాగ పంచమి విశిష్టత



నాగదేవతను పూజిస్తే.. జీవితంలో అన్ని కష్టాలు తొలగిపోతాయని భక్తులు విశ్వసిస్తారు. పురాణాల ప్రకారం. నాగపంచమి కథ కృష్ణుడితో ముడిపడి ఉంది. శ్రీకృష్ణుడు తన స్నేహితులతో కలిసి బంతి ఆట ఆడుకుంటుండగా.. బంతి నదిలో పడింది. ఐతే ఆ నదిలో కాళీయనాగ్ ఉంటాడు. ఆ విషయం తెలియక శ్రీకృష్ణుడు బంతి కోసం నదిలోకి దూకుతాడు. నదిలోకి వచ్చిన కృష్ణుడిపై కాళీయ నాగుదాడిచేస్తుంది. కానీ శ్రీకృష్ణుడు దానిని ఎదుర్కొని గట్టి గుణపాఠం చెబుతాడు. ఆ తర్వాత కాళీయనాడు శ్రీకృష్ణుడికి క్షమాపణలు చెప్పింది. ఇకపై ఎవరికీ హాని చేయానని హామీ ఇస్తుంది. కాళీయ నాగుపై కృష్ణుడు సాధించిన విజయాన్ని నాగపంచమిగా జరుపుకుంటారు. స్కంద పురాణంలో నాగ పంచమి విశిష్టతను పరమ శివుడు కూడా వివరించాడు ఆదిశేషుని సేవకు సంతోషించిన శ్రీమహావిష్ణువు ఓ వరం కోరుకోమని అడుగుతాడట. తాము ఉద్భ వించిన పంచమి రోజు నాడు సృష్టిలోని మానవాళి అంతా సర్ప పూజలు చేయాలని ఆదిశేషుడు కోరుకుంటాడు. ఆదిశేషుని కోరికని మన్నించిన విష్ణుదేవుడు శ్రావణ శుద్ద పంచమి రోజున సర్ప పూజలు చేస్తారని అనుగ్రహించారట. అప్పటి నుంచీశ్రావణ మాసంలోని శుక్ల పక్ష పంచమిని నాగుల పంచమిగా జరుపుకుంటున్నారు.

**శాస్త్రాల ప్రకారం..** నాగపంచమి నాడు ఉపవాసం చేయాలి. అలాగే నాగ మంత్రాన్ని జపించాలి. ఇలా చేయడం వల్ల రాహు,
కేతు దోషాల నుంచి విముక్తి లభిస్తుంది. హిందూ సంప్రదాయాల్లో నాగ పంచమి పండగకు ఎంతో ప్రాముఖ్యత, విశిష్టత ఉంది. ప్రతి ఏటా శ్రావణ మాసంలో శుక్లపక్ష పంచమిని నాగుల పంచమిగా జరుపుకుంటారు. నాగపంచమి
రోజు మహిళలు నాగదేవత ఆలయాలకు వెళ్లి పూజలు చేస్తుంటారు. పుట్టలో పాటు పోస్తుంటారు. నాగపంచమి ప్రాముఖ్యతను అనేక గ్రంథాల్లో కూడా వివరించారు. జ్యోతిష్యం దృష్ట్యా కూడా ఈ రోజులకు ఎంతో ప్రత్యేకత ఉంది. నాగపంచమి రోజున పూజలు చేస్తే. కాలసర్ప దోషం తొలగిపోతుందని పురాణాల్లో చెప్పారు. జాతకంలో కాల సర్పదోషం, రాహు దోషాలు ఉన్నవారు. నాగపంచమి రోజు శివాలయానికి వెళ్లి రుద్రాభిషేకం చేస్తారు. శివుడికి అభిషేకం చేసిన తర్వాత..

# మహిళా రైతుల కోసం ప్రత్యేకంగా ఫేస్‌బుక్..



**చదువుకోవాలని ఉన్నా కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహక రించలేదామెకు. తమ్ముళ్ల చదువు కోసం తాను స్కూల్ మానేసింది. అంతలోనే పెళ్లి! వ్యవసాయాధారిత కుటుం బంలోకి అడుగుపెట్టిన ఆమెకు అసలు వ్యవసాయమంటేనే తెలియదు. ఎప్పుడూ పంట పొలాల్లోకి అడుగుపెట్టింది లేదు. అలాంటి పరిస్థితుల నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకొని.. తోటి మహిళా రైతులకు వ్యవసామయ పాఠాలు చెప్పే స్థాయికి ఎదిగింది సవితా దాక్లే. మహిళా రైతుల కోసం ప్రత్యేకంగా ఫేస్‌బుక్ కమ్యూనిటీల్ని ప్రారంభించిన ఆమె. దేశవ్యాప్తంగా సుమారుగా ఏడు లక్షల మంది మహిళా రైతుల్ని సేంద్రియ వ్యవసాయం దిశగా ప్రోత్సహిస్తోంది. ఏదైనా సాధించగలమన్న ఆత్మవిశ్వాసమే మనల్ని ముందుకు నడిపిస్తుందంటోన్న సవిత స్ఫూర్తి గాథ తెలుసుకుందాం.**

**పుస్తకాల కకొనలేక...** మహారాష్ట్రలోని పెండ్‌గాన్ అనే గ్రామంలో పుట్టింది సవిత. ఆమెకు ఇద్దరు అక్కలు, ఇద్దరు తమ్ముళ్లు. చదువంటే సవితకు చాలా ఇష్టం. ఈ మక్కువతోనే స్థానిక పాఠశాలలో చేరిన ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించక మధ్యలోనే చదువు మానేయాల్సి వచ్చింది. నాన్న ఔరంగాబాద్‌లోని ఓ కంపెనీలో పనిచేసేవాడు. ఉన్నట్లుండి కంపెనీ మూతపడడంతో నాన్న ఉద్యోగం పోయింది. కుటుంబ భారమంతా భుజాలపై వేసుకున్న అమ్మ కూరగాయలమ్ముతూ ఇల్లు నెట్టుకొచ్చేది. ఓ రోజు టీచర్ నన్ను పిలిచి రూ.వెయ్యి చెల్లించి యూనిఫాం, పుస్తకాలు తీసుకోమంది. అసలే ఇంటి పరిస్థితులు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఇలాంటి స్థితిలో ఈ విషయం ఎవరికీ చెప్పకుండా దాచిపెట్టా. ఆ తర్వాత ఈ విషమయం నాన్నకు తెలిసి ఎంతో బాధపడ్డాడు. పిల్లల్ని చదివించలేకపోతున్నందుకు కుమిలిపోయాడు. అయితే కొన్నాళ్లకు మా ఇద్దరు అక్కల పెళ్లిళ్లయిపోవడంతో అమ్మానాన్న మా ఊరికి వెళ్లిపోయారు. అక్కడే మాకున్న వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేద్దామని నిర్ణయించుకున్నారు. ఇక నేను చదువు మానేసి.. తమ్ముళ్ల చదువుకోసం ఓ ఫార్మా సంస్థలో ఉద్యోగంలో చేరాను. సరిగ్గా రెండేళ్లు పూర్తయ్యాక నా 17వ ఏట నాకు పెళ్లైంది. అప్పటికే నా పెళ్లి ఉరించి ఇరుగుపొరుగు వాళ్ల ఒత్తిళ్లు పెరిగిపోవడంతో వివాహానికి అంగీకరించక తప్పలేదు. అంటూ చెప్పుకొచ్చింది సవిత.

**వ్యవసాయం తెలియదు...** తన ఊరికి చెందిన ఓ వ్యవసాయాధారిత కుటుంబంలో కోడలిగా అడుగుపెట్టింది సవిత. నిజానికి ఆమెకు వ్యవసాయమంటే తెలియదు. ఎప్పుడూ పంట పొలాల్లోకి అడుగుపెట్టింది లేదు. ఇలాంటి పరిస్థితుల్లో కచ్చితంగా తమతో కలిసి పొలం పనులు చేయాలని షరతు పెట్టారు అత్తమామలు.
పొలాల్లో సరిగ్గా నడవడమే రాని నేను వ్యవసాయమెలా చేస్తాననుకునేదాన్ని. ఈ క్రమంలో పొలం గట్లపై ఎన్ని సార్లు జారిపడ్డానో నాకే తెలియదు. ఇక పొలం పనులు సరిగ్గా చేయకపోవడంతో చాలామంది నన్ను చూసి నవ్వేవారు. మనసుకు బాధనిపించినా ఓర్చుకున్నా. కానీ గట్టి అనుకుంటే ఏదైనా నేర్చుకోగలగడం నా బలం. వ్యవసాయ మెలకువలు నేర్చుకోవడానికీ అంతే ఆత్మవిశ్వాసాన్ని కూడగట్టుకున్నా. మావారి ప్రోత్సాహం, సహకారంతో నెమ్మదిగా.. పొలాన్ని సిద్ధం చేయడం, నాట్లు వేయడం, పంటకు నీళ్లు పెట్టడం, ట్రాక్టర్ నడపడం.. ఇలా ఒకొక్కక్కటీ నేర్చుకున్నా. మొదట్లో రోజుకు పది కిలోల పత్తితీసిన నేను..కొన్నాళ్లకు రోజుకు 80 కిలోల పత్తి తీసే స్థాయికి చేరుకున్నా. అంటూ తాను వ్యవసాయ నైపుణ్యాలు ఒంట బట్టించుకున్నా విధానాన్ని వివరించింది సవిత.

**మలుపుతిప్పిన మీటింగ్....** అయితే ఓ రోజు ఆ గ్రామంలో 'స్వయం ఉపాధి మహిళా సంఘం ఓ మీటింగ్‌ని ఏర్పాటు చేసింది. గ్రామీణ మహిళల్ని స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడమే దీని ముఖ్యోద్దేశం. ఈ సమావేశం గురించి తెలిసిన సవిత. అందులో పాల్గొనడానికి వెళ్తానంటే అత్తమామలు ససేమిరా అన్నారు. అయినా వారిని ఎలాగోలా ఒప్పించి మీటింగ్ మీటింగ్‌కి హాజర య్యానంటోందామె. ఆ రోజు



కూలీ డబ్బులు రావన్న ఉద్దేశంతో మీటింగ్‌లో పాల్గొంటానంటే మా అత్తమామలు వద్దన్నారు. కానీ మావారు కలగజేసుకొని వారిని ఒప్పించారు. దాంతో ఆ మీటింగ్‌లో పాల్గొన్నా. ఆపై సంస్థలో సభ్యత్వం కూడా లభించింది. ఈ క్రమంలోనే మొబైల్ ఫోన్ల వినియోగం, సోషల్ మీడియా వాడకం.. వంటి అంశాలపై పట్టు సాధించా.ఆ సమయంలో పెళ్లికి ముందు మా నాన్న నాకిచ్చిన జియో ఫోన్ నా వద్ద ఉండడంతో దాంతోనే మరిన్ని సాంకేతిక మెలకువలు నేర్చుకున్నా. అయితే నేను ఇలా ఫోన్లో ఎక్కువ సమయం గడుపుతుంటే చూసేవాళ్లంతా తప్పుగా అర్థం చేసుకునేవారు. కానీ నేను అవేవీ పట్టించుకోకుండా నా పని నేను చేసుకుపోయేదాన్ని.. అంటున్న సవిత. ఈ మీటింగ్‌లో పాల్గొన్నాకే.. తనకున్న వ్యవసాయ పరిజ్ఞానం, సాంకేతిక మెలకువల్ని మరింతమంది మహిళా రైతులకు చేరవ చేయాలన్న ఆలోచన వచ్చిందంటోంది.

**ఫేస్‌బుక్ వేదికగా.....** ఈ ఆలోచనతోనే 2017లో 'విమెన్ ఇన్ అగ్రికల్చర్' పేరుతో ఓ ఫేస్‌బుక్ కమ్యూనిటీని ప్రారంభించింది సవిత. దేశవ్యాప్తంగా ఉన్న మహిళా రైతుల్ని ఈ వేదిక పైకి తీసుకురావాలన్న ముఖ్యోద్ధేశంతో దీన్ని ప్రారంభించిన ఆమె.. ఇప్పటివరకు లక్షల మంది మహిళా రైతులకు చేరువైంది. ప్రస్తుతం ఈ ఫేస్‌బుక్ గ్రూప్‌లో 7 లక్షల మంది పైగా మహిళా రైతులు సభ్యులుగా ఉన్నారు. మహిళలు ఇతరులపై ఆధారపడకుండా సాధికారత సాధించాలి. నా ఫేస్‌బుక్ కమ్యూనిటీలో భాగమైన మహిళా రైతులకు నేను ఇదే విషయం చెబుతుంటా. ప్రస్తుతం ఈ వేదికగా సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, విభిన్న కాలాల్లో వివిధ రకాల పంటలు పండించడం, కలుపు వేసే పద్ధతులు, పంటకు తగ్గ ధర లభించేలా పలు మార్కెటింగ్ టెక్నిక్స్.. వంటి వాటిపై మహిళా రైతులకు అవగాహన కల్పిస్తున్నా. నా సేవల్ని గుర్తించిన ఫేస్‌బుక్ 2018లో నన్ను గురుగ్రామ్‌లోని వాళ్ల ఆఫీసుకు ఆహ్వానించింది. అప్పుడు మొదటిసారి విమానంలో ప్రయాణించా. ఆ అనుభవాలు ఎప్పటికీ మర్చిపోలేను. వాళ్లు నాకు ఓ స్మార్ట్‌ఫోన్ బహుమతిగా ఇచ్చారు. ఇక నాకున్న సాంకేతిక పరిజ్ఞానంతో బిల్లు చెల్లింపులు కూడా ప్రస్తుతం ఆన్‌లైన్‌లోనే చేస్తున్నా. ఇలా స్మార్ట్‌ఫోన్ వినియోగానికి సంబంధించిన పలు ప్రాథమిక అంశాల్ని కూడా మా కమ్యూనిటీలోని మహిళా రైతులకు వివరిస్తున్నా. అంటూ చెప్పుకొచ్చింది సవిత. పెద్దగా చదువుకోకపోయినా. దేశవ్యాప్తంగా ఎంతో మంది మహిళల్లో స్ఫూర్తి నింపుతోన్న ఆమె.. తన ఇద్దరు పిల్లలకూ ఆదర్శంగా నిలుస్తోంది.

# చినుకులతో చుండ్రు పెరగకుండా..

**వర్షాకాలంలో వాతావరణంలోని చెమ్మ, తేమ మాడుపై ఉత్పత్తి అయ్యే సహజనూనె సమన్వయాన్ని భంగపరుస్తుంది. మాడును జిడ్డుగా మార్చి మృతకణాలను పెంచి చుండ్రుకు దారితీసేలా చేస్తుంది. పరిష్కారమేంటో తెలుసుకుందాం..**



ఈ సీజన్‌లో తలస్నానం చేసిన మరుసటి రోజుకే మాడు జిడ్డుగా మారుతుంది. శిరోజాల చివర్లు చిట్లుతాయి. అలాకాకుండా ఉండాలంటే వారానికి కనీసం మూడు నుంచి నాలుగుసార్లు కోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. నీళ్లు బాగా వేడిగా ఉంటే మాడుపై సహజనూనెలు దూరమై వెంట్రుకలు పొడిబారతాయి. తలా దురదపెడుతుంది.

2. తలస్నానం చేసేటప్పుడు షాంపూ వ్యర్థాలూ, మృతకణాలు, చుండ్రు వంటివి తల్లో పేరుకోకుండా దువ్వెన లేదా బ్రష్‌తో రుద్దితే సరి. ఇవి తొలగిపోతాయి. రక్తప్రసరణ సక్రమంగా జరుగుతుంది.

3. చినుకులకు తడిచినప్పుడు పూర్తిగా ఆరనివ్వండి. మరుసటి రోజు తప్పనిసరిగా తలస్నానం చేయండి. తర్వాత కుదుళ్ల నుంచి చివర్ల వరకూ కండిషనర్ రాయడం మరిచిపోవద్దు. అప్పుడే శిరోజాలు పొడారకుండా తేమ సమన్వయం చేస్తుంది. అలానే, మాడుపై జిడ్డును పెంచే జెల్, వ్యాక్స్ వంటివి ఈ కాలంలో వినియోగించకపోవడమే మంచిది.

4. కురులు ఆరోగ్యంగా ఉండాలంటే పై పూతల అవసరంతోపాటు పోషకాహారమూ తీసుకోవాలి. ముఖ్యంగా జుట్టు ఎండుగడ్డిలా మారకుండా సరిపడా నీటిని తాగాలి.

5. శిరోజాల చివర్లు చిట్టినట్లు ఉంటే తరచూ ట్రిమ్మింగ్ చేసుకోవడం మంచిది. లేదంటే జుట్టు పెరుగుదల ఆగిపోతుంది. అలాగే తలస్నానం చేసిన తర్వాత డ్రయ్యర్ వినియోగించకుండా సహజంగా ఆరనివ్వాలి. స్ట్రెయిటనర్, కర్లర్ల వాడకం తగ్గించాలి. అప్పుడే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది.

6. తడి జుట్టుతో ముడులు వేయడం, జడలు అల్లడం వంటి చేయకండి. ఇది తల్లో వాసనకు కారణ మివు తుంది. ఫంగస్ చేరి చుండ్రు ఇబ్బంది పెడు తుంది. ఇక, అలానే బయటకు వెళ్తే వాతావరణంలోని దుమ్ము, ధూళి జుట్టుపైకి తేలికగా చేరతాయి. ఇన్ఫెక్షన్లూ చుట్టుముడతాయి. మరొకరి దువ్వెన, హెయిర్‌బ్రష్, యాక్స సరీస్ వంటి వినియో గించ కూడదు.

# చక్కని పెయింటింగ్‌తో రాగి





రాగి గ్లాసులో నీళ్లు తాగడం మంచిదని తెలిసినా.. వాటిని మాటిమాటికి శుభ్రం చేసుకోవాలి. లేకపోతే రంగుమారి చూడ్డానికి బాగోవు. ఆ బాధలేకుండా.. ఇప్పుడు రాగి జార్‌లు.. గ్లాసులు చక్కని పెయింటింగ్స్‌తో వస్తున్నాయి.చూడ్డానికి బాగుంటాయి. ఆరోగ్యానికి మంచివి. మీరూ చూసేయండి ఒకసారి.













# మిల్క్ మైసూర్ పాక్



**కావల్సినవి :** చిక్కటిపాలు, పుట్నాల పప్పు-2 కప్పుల చొప్పున, పంచాదార - 2 కప్పులు (పెంచుకోవచ్చు లేదా తగ్గించుకో వచ్చు), జీడిపప్పులు- 10, నెయ్యి - 5 లేదా 6 టేబుల్ స్పూన్లు, ఏలకులు-2 (అభిరుచిని బట్టి.

**తయారీ విధానమిలా :** ముందుగా స్టవ్ ఆన్ చేసుకుని ఒక పాత్రలో పాలు వేడి చేసుకుని అందులో పుట్నాల పప్పు వేసుకుని గరిటెతో తిప్పుతూ, చిన్న మంట మీద, పాలను ఒక పొంగు రానివ్వాలి. వెంటనే మరోసారి కలిపి.. స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. పాలు చల్లారాక ఆ మిశ్రమాన్ని మిక్సీ పట్టుకుని మెత్తగా చేసుకోవాలి. అందులోనే జీడిపప్పు, పంచ దార, ఏలకులు వేసుకుని మరోసారి మెత్తగా చేసుకోవాలి. మిక్సీ చేసుకునేటప్పుడు అవసరమైతే కొద్దిగా పాలు లేదా నీళ్లు పోసుకోవచ్చు. మరోసారి స్టవ్ ఆన్ చేసుకుని.. ముందు వాడిన పాత్రను ఒకసారి క్లీన్ చేసుకుని స్టవ్ మీద పెట్టుకోవాలి. అందులో రెండు టేబుల్ స్పూన్ల నెయ్యి వేసు కుని.. వేడి కాగానే పాలు, పప్పు మిశ్రమాన్ని అందులో వేసుకుని గరిటెతో తిప్పుతూ ఉండాలి. మధ్యమధ్యలో నెయ్యి వేసుకుంటూ దగ్గర పడే వరకూ తిప్పుతూ ఉండాలి. దగ్గర పడగానే స్టవ్ ఆఫ్ చేసుకోఆలి. చివరిగా మిగిలిన కాస్త నెయ్యి కూడా వేసుకుని బాగా కలపాలి. అనంతరం నచ్చిన పాత్రకు కొద్దిగా నూనె లేదా నెయ్యి రాసి, ఈ మొత్తం మిశ్రమాన్ని అందులో వేసి చదును చెయ్యాలి. కాసేపటికి ముక్కలు కట్ చేసుకుని సర్వ్ చేసుకోవచ్చు.

# పాలు సంపూర్ణ ఆహారం



పాలు సంపూర్ణ ఆహారం. మన రోజువారీ అవసరాలకు కావాల్సిన చక్కెర, ప్రొటీన్, కొవ్వులన్నీ దీంతో లభిస్తాయి. బియ్యంలో లేని లైసిన్, త్రియానైన్ అనే అమైనో ఆమ్లాలూ దీంతో భర్తీ అవుతాయి. చిన్నప్పటి నుంచే పాలు తాగటం అలవాటు చేసుకుంటే జీవితాంతం మంచి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. అయినా మనలో చాలామందికి పాలపై ఎన్నో అపోహలు, భయాలున్నాయి. వీటిని తొలగించుకోవటం మంచిది. పాలు జీర్ణ కావన్నది కొందరి భయం. ఆవు పాలలో ప్రొటీన్ తక్కువగా ఉంటుంది. కాబట్టి తేలికగానే జీర్ణమవుతాయి. గేదె పాలలో ప్రొటీన్ కాస్త ఎక్కువ. అయినా కూడా తేలికగానే జీర్ణమవుతాయి. ఘనాహారం తీసుకోలేనివారికి, ఆహారం సరిగా జీర్ణం కానివారికి పాలు, పెరుగు, మజ్జిగ ఎంతో మేలు చేస్తాయి.

- ప్యాకెట్ పాలు మంచివి కావనేది నిజం కాదు. డెయిరీల్లో పాలను ముందుగానే శుభ్రం చేసి, కొవ్వుశాతం సమానంగా ఉండేలా చేస్తారు. కొద్దిసేపు ఏ అత్యధిక ఉష్ణోగ్రతను గురిచేసి, ఆ వెంటనే చల్లబరుస్తారు. దీంతో బ్యాక్టీరియా వంటివేవైనా ఉంటే చనిపోతాయి. అంటే ప్యాకెట్ పాలు సురక్షతమన్నమాట. పోషకాలేమీ తగ్గవు.
- పాలతో బరువు పెరుగుతామన్నది మరికొందరి అపోహ. మితంగా తీసుకుంటే వీటితో ఇబ్బందేమీ ఉండదు. అయితే చిక్కటి పాలు, గడ్డ పెరుగు వంటివి ఎక్కువెక్కువగా తీసుకుంటూ.. వ్యాయామం, శరీరక శ్రమ చేయకపోతే ఒంట్లో కొలెస్ట్రాల్ పెరిగే ప్రమాదం లేకపోలేదు.
- పాలు తాగితే జలుబు చేస్తుందని అనుకోవటమూ భ్రమే. నిజానికి పాలతో రోగనిరోధక శక్తి ఇనుమడిస్తుంది. ఫలితంగా జలు, దగ్గు, జ్వరం, వంటివి వచ్చే అవకాశం తగ్గుతుంది. పాలతో వేడి చేస్తుందనీ కొందరు అనుకుంటుంటారు. ఇందులోనూ నిజం లేదు.

# పిల్లలు కుయుక్తులు చేస్తున్నారా..

కొంత మంది పిల్లలు అప్పటివరకు బాగానే ఉంటారు. స్కూల్‌కు టైం అవుతున్నప్పుడు అకస్మాత్తుగా కలుపు నొప్పి అని ఏడుస్తాడు. తీరా స్కూల్ బస్ వెళ్లిన తర్వాత మామూలుగా ఉంటారు. ఇలాంటి ప్రవర్తన వెనుక ఉండే కారణా లను తల్లిదండ్రులు గుర్తించి, పిల్లలెదు ర్కొనే నిజమైన సమస్యలను పరిష్క రించాలని నిపుణులు సూచిస్తున్నారు.

చదువులో బాగా అలసినట్లు అనిపించినా, పాఠశాలలో అసౌకర్యంగా ఉన్నా, టీచర్లు లేదా సహ విద్యార్థులతో ఇబ్బంది ఎదురైనా పిల్లలు స్కూల్‌కు వెళ్లడానికి ఇష్టపడరు. వారి సమస్యలను చెప్పడం తెలియక అబద్ధం ఆడటానికి ప్రయత్నిస్తారు. ఏది చెబితే అమ్మ ఆగిపోతుందో ఆ దిశగా నటిస్తారు. లేదా ప్రణాళికగా సమయాన్ని చూసి మరీ కొత్త ప్లాన్స్ వేయడానికి సిద్ధపడుతుంటారు. అలా వీరి ప్రవర్తన వెనుక కారణాలను పెద్ద వాళ్లు కనిపెట్టగలగాలి. దానికి తగిన పరిష్కారాన్ని అందిస్తే క్రమేపీ ఈ తరహా ఆలోనల నుంచి పిల్లలు బయటపడతారు.

**నిజమేమో ...** కొన్ని సందర్భాల్లో పిల్లలు ఆరోగ్యపరంగా నిజంగానే ఇబ్బంది పడుతుండొచ్చు. ఇంట్లో ఆహారాన్ని తీసుకోవమే కాదు. స్కూల్‌కు తీసుకెళు



తున్న లంచ్‌ను తింటున్నారా లేదా కనుక్కోవాలి. అలాగే పెద్దవాళ్లకు తెలియ కుండా చాక్లెట్స్ వంటి తీపి పదార్థాలెక్కువగా తీసుకున్నా కూడ కడుపునొప్పి రావడం సహజం. ఈ కోణంలో కూడా తల్లిదండ్రుల పరిశీలన చాలా ముఖ్యం. ఆరోగ్యపరంగా వారిలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వాతావరణానికి తగిన ఆహారాన్ని అందించాలి. మంచి ఆహారపుటలవాట్లను అలవరచాలి. అప్పటికీ ఈ సమస్య ఉంటే వైద్యులను సంప్రదిస్తే మంచిది.

**స్నేహితులు...** పిల్లల ప్రవర్తన ఇంట్లోలా బయట ఉండకపోవచ్చు. స్నేహితుల ప్రభావంతో వారిలో మార్పు రావడానికి అవకాశం ఉంది. చదువు, క్రీడలపై ఆసక్తి ఉండే స్నేహితులైతే సమస్య లేదు. అలా కాకుండా చదువంటేనే శ్రద్ధలేని పిల్లలతో మీ చిన్నారులు స్నేహం చేస్తే మాత్రం ఆ ప్రభావం వారిని తప్పుదోవ పట్టిస్తుంది. అబద్ధాలు ఆడటం, చదువులో వెనుకబడు తున్న విషయం ఇంట్లో తెలియకుండా ఉండటానికి రకరకాల కుయుక్తులు మొదలు పెడతారు. ఆదిలోనే దీన్ని గుర్తిస్తేనే, పిల్లలను ఇందులోంచి బయటకు తేవొచ్చు. తెలిసీ తెలియని వయసులో వారు వేసే తప్పటడుగులను గుర్తించి, వారిపై కోపాన్ని ప్రదర్శించకుండా, సున్నితంగా మాట్లాడాలి. భవిష్యత్తుపై అవగాహన కలిగించి మార్చడానికి కృషి చేయాలి. అదీ ఒక రోజు రాదు. ఓర్పుతో క్రమంగా వారిలో మార్పు తేవడానికి ప్రయత్నించాలి.



ఆసియాకప్ ప్రెజంటర్‌గా
## మయంతి లాంగర్

**న్యూఢిల్లీ:** ఆసియాకప్ ప్రెజంటర్స్ జాబితాను బ్రాడ్‌కాస్టర్ స్టార్‌స్పోర్ట్స్ ప్రకటించింది. ఈనెల 30నుంచి సెప్టెంబరు 17 వరకూ జరిగే ఈ మెగా టోర్నీకి ఐదుగురు ప్రెజంటర్స్‌ను స్టార్‌స్పోర్ట్స్ ఎంపికచేసింది. వివరాలను ఆదివారంప్రకటించింది హాట్ యాంకరఖ్స్ మయంతి లాంగర్, జైనాబ్ అబ్బాస్, జైతి ఖేరాతోపాటు జ.తిన్ సప్రు, తాన్య తివారీలకు ఛాన్స్ ఇచ్చింది. బిసిసిఐ చీఫ్ రోజర్ బిన్నీ కోడలు అయిన మయంతి లాంగర్‌కు మంచి ఫాలోయింగ్ ఉంది. అమె అందానికి కోట్లల్లోనే ఫ్యాన్స్ ఉన్నారు. మాజీ క్రికెటర్ సతీమణి అయిన మయంతిలాంగర్ తనకామెంట్రీతో స్టార్ స్పోర్ట్స్ యాంకర్‌గా ప్రీ, పోస్ట్‌మ్యాచ్‌షోలో తనదైన యాంకరింగ్‌తో ఒక విప్లవం సృష్టించింది. గత ఐపిఎల్‌సీజన్‌లో మగబిడ్డకు జన్మనివ్వడంతో ఫ్యాన్స్‌కు దూరం అయింది. ఈ ఏడాదిజరిగిన ఐపిఎల్‌లో మళ్లీ హోస్ట్‌గా పునరాగమనం చేసింది. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత మయంతి చాలా సన్నబడింది. 19885 ఫిబ్రవరి 8న ఢిల్లీలోజన్మించిన మయంతి స్థానిక హిందూ కళాశాలలో గ్రాడ్యుయేషన్ చేసింది. పీజీ చేస్తుండగానే జీస్పోర్ట్స్‌లో యాంకర్‌గా అవకాశం వచ్చింది.

# ఐపిఎల్24కు ఎన్నికల షాక్

### టోర్నీ నిర్వహణకు మూడుదేశాలు ప్రత్యామ్నాయాలు

**ముంబయి:** దేశంలోక్యాష్‌రిచ్‌లీగ్ ఐపిఎల్‌కు ఉన్న ఆదరణ ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. 16 లీగ్‌లు విజయవంతంగా నిర్వహించిన ఐపిఎల్ యాజమాన్యం ఇపుడు రానున్న ఐపిఎల్ 2024ను ఎక్కడ నిర్వహించాలన్నది చర్చిస్తోంది. వచ్చే ఏడాది భారత్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నందున ఐపిఎల్ 17వ సీజన్‌ను ఎక్కడ నిర్వహించాలన్న సమస్య వస్తోంది. ఎన్నికల నేపథ్యంలో భారత్‌లోనిర్వహించడం సాధ్యమయ్యేపనికాదు. దుబాయ్‌లోనా లేక మరెక్కడయినా నిర్వహిస్తారా అన్నది తేలాల్సి ఉంది. వచ్చే ఏడాది ఏప్రిల్‌మేనెలల్లోనే ఎన్నికలు జరిగే వీలుంది. ఎన్నికల సమయంలో ఐపిఎల్‌మ్యాచ్‌ల నిర్వహణ కష్టతరం అవుతుంది. 2009లో మ్యాచ్‌లు ఎన్నికల తరుణంలో ఐపిఎల్‌లో దక్షిణాఫ్రికా వేదికగా నిర్వహించారు. 2014లో కొన్ని మ్యాచ్‌లు యుఎఇలో కూడా నిర్వహించారు. మిగిలిన వాటిని భారత్‌లోనే నిర్వహించారు. ఇక వచ్చే ఏడాదిజూన్‌నుంచి టి20 ప్రపంచకప్, అమెరికా వెస్టిండీస్ సంయుక్త వేదికల్లో జరుగుతుంది. ఇంగ్లండ్‌జట్టు భారత పర్యటనలోభాగంగా చివరి టెస్టు మార్చి 11న ముగుస్తుంది. ప్రపంచకప్ ప్రారంభానికి కనీసం రెండువారాలముందునే ఐపిఎల్‌ను ముగించాలని నిర్వాహకులు భావిస్తున్నారు. ఈనేపథ్యంలో మార్చి 22న ఐపిఎల్ 176వ సీజన్‌నుప్రారంభించి మే 12లేదా మే 19న ముగించాలనిప్రణాళికలు రచిస్తున్నారు. ఇది జరిగితేనే టి20 ప్రపంచకప్ ఐపిఎల్‌లకుమధ్య అడ్డంకులు లేకుండా ఉంటుంది. ఆటగాళ్లకు కూడా తగిన విశ్రాంతి లభిస్తుంది. 2009లో లీగ్‌ను దక్షిణాఫ్రికాలోనిర్వహించారు. 2014లో కొన్నింటిని యుఎఇలో నిర్వహించారు. ఇపుడు బిసిసిఐకి ఈ రెండుదేశాలతోపాటు శ్రీలంకకూడా ప్రత్యామ్నాయంగా కనిపిసెట్టంది. అయితే ఫ్రాంచైజీలకు ఆర్థికభారం మెండుగా ఉంటుంది. ఐపిఎల్ సుమారు రెండునెలలపాటు జరుగుతుంది. కానీ ఈసారి 45రోజుల్లోనే ముగించేలా ప్లాన్‌చేస్తున్నారు. వీలైనన్ని డబుల్‌హెడర్‌మ్యాచ్‌లు షెడ్యూలుకు ఐపిఎల్ మేనేజ్‌మెంట్ యోచిస్తోంది.






## ఫిఫా మహిళా విజేతగా స్పెయిన్

**న్యూఢిల్లీ:** ఫిఫా మహిళల ఫుట్‌బాల్‌ప్రపంచకప్ 2023 టోర్నీలో స్పెయిన్‌జట్టు విశ్వవిజేతగా నిలిచింది. సిడ్నీ వేదికగా ఆదివారం జరిగిన ఫైనల్‌లో ఇంగ్లండ్‌ను 1-0 గోల్స్ తేడాతో మట్టికరిపించి తొలిసారి జగజ్జేతగా నిలిచింది. మ్యాచ్ 20వ నిమిషంలో ఓల్గా క్యార్‌మోనా అద్భుతమైన గోల్‌చేసి స్పెయిన్‌ను గెలిపించింది. ఈ మ్యాచ్‌లో హాట్‌ఫేవరేట్‌గా బరిలోకి దిగిన ఇంగ్లండ్ తమ స్థాయి మేర రాణించలేక ఓటమి పాలయింది. ప్రపంచ కప్ ఫైనల్‌కు తొలిసారి అర్హత సాధించిన స్పెయిన్ టైటిల్‌గెలిచి రికార్డుసాధించింది. మరోవైపు ఇంగ్లండ్‌కు కూడా ఇదే తొలిఫైనల్ కావడం విశేషం. కెప్టెన్ ఓల్గా క్యార్‌మోనా సెమిఫైనల్‌లోను, ఫైనల్‌మ్యాచ్‌ల్లో ఒక్కో గోల్‌చేసి స్పెఇయన్‌ను గెలిపించింది. సెమీఫైనల్‌లోచేసిన గోల్ ఓల్గా క్యార్‌మోనాకు అంతర్జాతీయ కెరీర్‌లో తొలిగోల్‌కావడం విశేషం.

## వన్డే వరల్డ్‌కప్ మ్యాచ్‌లకు భద్రతపై మీనమేషాలు

### చేతులెత్తేసిన హైదరాబాద్ పోలీసులు.. బిసిసిఐకి హెచ్‌సిఎ సమాచారం

**హైదరాబాద్:** భారత్ వేదికగా వచ్చే అక్టోబరు ఐదునుంచి ప్రారంభం కానున్న వన్డే వరల్డ్‌కప్ మ్యాచ్‌లను నిర్వహించడం కష్టం అని హైదరాబాద్‌క్రికెట్ అసోసియేషన్‌కు పోలీసులు పసమాచారం ఇచ్చారు. ఐదురోజుల వ్యవధిలోనే మూడు మ్యాచ్‌లునిర్వహించడం ముఖ్యంగా 9,10 తేదీల్లో బ్యాక్‌టు బ్యాక్‌మ్యాచ్‌లకు భద్రత కల్పించడం కష్టం అవుతుందని హైదరాబాద్‌పోలీసులు హెచ్‌సిఎ దృష్టికి తీసుకెళ్లారు. అదే విజ్ఞప్తిని హెచ్‌సిఎ బిసిసిఐదృష్టికి తీసుకెళ్లింది. హైదరాబాద్ వేదికగా అక్టోబరు ఆరున పాకిస్థాన్ నెదర్లాండ్స్, అక్టోబరు 9న న్యూజిలాండ్‌నెదర్లాండ్స్, అక్టోబరు పదిన పాకిస్థాన్ శ్రీలంక జట్లమధ్యమ్యాచ్‌లున్నాయి. స్వల్ప వ్యవధిలోనే మ్యాచ్‌లకు పూర్తిస్థాయి భద్రత కల్పించడం కష్టంగా మారుతుందని పోలీసులు చెప్పారు. తొలుతప్రకటించిన షెడ్యూలు ప్రకారం అయితే మ్యాచ్‌లమధ్య గ్యాప్ వీలైనంతగా ఉంది. అయితే భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌ను ఒకరోజు ముందు నిర్వహించాలని నిర్ణయించడంతోనే సమస్యలు వచ్చాయి. అక్టోబరు 12న జరపాలని భావించిన పాక్ శ్రీలంక మ్యాచ్‌ను అక్టోబరు పదిన నిర్వహించేందుకు నిర్ణయించారు. ఇది అసలు సమస్యకు కారణం అయింది. భద్రతా సమస్యపై హైదరాబాద్‌పోలీసులు హైదరాబాద్‌క్రికెట్ అసోసియేషన్ చేసిన విజ్ఞప్తిపై బిసిసిఐ, ఐసిసి ఏవిధంగా స్పందిస్తాయో వేచిచూడాల్సిందే. మ్యాచ్‌ల రీషెడ్యూలుపైనే ఇపుడు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మ్యాచ్‌ల టికెట్లకోసం రిజిస్ట్రేషన్‌ప్రక్రియ ఇప్పటికే బిసిసిఐ ప్రారంభించింది. మూడు వరల్డ్‌కప్‌మ్యాచ్‌లకు హైదరాబాద్ వేదిక కాన్ను నేపథ్యంలో తక్కువ వ్యవధిలో మూడు మ్యాచ్‌లకు భద్రత కల్పించలేమని హైదరాబాద్‌పోలీస్, ఇటు హెచ్‌సిఎలు కూడా స్పందించడంపై ఇపుడు బిసిసిఐ నిర్ణయం కీలకం కానుంది.



## రాంచి వ్యవసాయ క్షేత్రంలో ధోనీ సేద్యం



**రాంచి:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ తనకు నచ్చినపని చేసేందుకు వెనుకంజవేయడు. అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పినతర్వాత అనేక వ్యాపారాలుచేసిన ధోనీ సతీమణిసాయంతో అన్ని రంగాల్లోకి వెళ్లాడు. చివరకు సినిమారంగంతోపాటు వ్యవసాయం కూడా వదిలిపెట్టలేదు. తనకున్న 40 ఎకరాల ఫామ్‌హౌస్‌లో వ్యవసాయం చేయడంప్రారంభించాడు. స్వయంగా తానే పొలం దున్నాడు. కడక్‌నాథ్‌కోళ్లపెంపకం, డైయిరీ,స్ట్రాబెర్రీ,కాలిఫ్లవర్, వరి వంటి పంటలను పండించిన ధోనీ వ్యవసాయం అలాగే కొనసాగిస్తున్నాడు. వ్యవసాయంపై ఉన్న మక్కువతోనే ఈ పనిచేస్తున్నట్లు ధోనీ స్వయంగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించాడు. చిన్నప్పటినుంచి వ్యవసాయం చేసేవారిని చూస్తూ పెరిగానని, మొక్కలు, చెట్లు అంటే ఎంతో ఇష్టమని చెప్పాడు. కరోనాతో చాలా సమయం లభించిందని, అప్పటికే రాంచీలో 40 ఎకరాల భూమి ఉందని, అందులో నాలుగైదు ఎకరాల్లో మాత్రమే వ్యవసాయం చేసేవారని కరోనా సమయంలో దొరికిన సమయం పూర్తిగా వ్యవసాయానికి కేటాయించానని అన్నాడు. వ్యవసాయంలో ఓనమాలు నేర్చుకుని ఇపుడు 40 ఎకరాల్లో పంటలు పండిస్తున్నట్లు ధోనీ చెప్పుకొచ్చాడు.



## ఆసియా వర్సిటీ పోటీల్లో స్వప్నికకు గోల్డ్

**హైదరాబాద్:** అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్‌పోటీల్లో తెలంగాణ అమ్మాయి రంగు విరించి స్వప్నిక స్వర్ణపతకం సాధించింది. షార్జాలో జరిగిన ఏసియన్ యూనివర్సిటీ కప్ టోర్నీలో స్వప్నక ఈ ఘనత సాధించింది. జగిత్యాల జిల్లాలోని ధర్మపురికి చెందిన స్వప్నిక జూన్‌లో రాంచీలో జరిగిన ఆలిండియా వర్సిటీ పవర్‌లిఫ్టింగ్‌పోటీల్లో ట్యాలెంట్‌చూపించింది. ఏసియా యూనివర్సిటీ టోర్నీకి ఎంపికయింది. భారత్ తరపున ఐదుగురు పాల్గొనగా స్క్వాడ్, బెంచ్‌ప్రెస్, డెడ్‌లిఫ్ట్ అనే మూడు విభాగాల్లో స్వప్పిక సత్తాచాటింది. మూడు విభాగాల్లో వేరువేరుగా గోల్డ్ మెడల్స్ సాధించింది. క్లాసిక్ పవర్‌లిఫ్టింగ్‌లోకూడా గోల్డ్ కొట్టేసింది. స్వాప్నిక ధర్మపురి ఎస్సారార్ కళాశాలలో బీకాం ఫైనల్ ఇయర్ చదువుతోంది.

# 4 బ్యాంకులకు ఆర్‌బిఐ జరిమానా

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** దేశంలోనే కేంద్ర బ్యాంకుగా కొనసాగుతూ వస్తున్న రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఒకేసారి 4 బ్యాంకులకు షాకిచ్చింది. నిబంధనల అతిక్రమణ ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఆర్డినెన్స్ ఎక్విప్‌మెంట్ ఫ్యాక్టరీ ప్రారంభిక సహకారి బ్యాంకు, విశ్వనాథ్ రావు పాటిల్ ముర్గుద్ సహకారి బ్యాంకు, శిబ్‌పూర్ కోఆపరేటివ్ బ్యాంకు, చిప్లున్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు అనే వాటిపై ఆర్‌బిఐ జరిమానా విధించింది. ఆర్డినెన్స్ ఎక్విప్‌మెంట్ ఫ్యాక్టరీ ప్రారంభిక సహకారి బ్యాంకుపై ఆర్‌బిఐ రూ.3 లక్షల జరిమానా వేసింది. కాన్పూర్ కేంద్రంగా ఈ బ్యాంకు సేవలు అందిస్తోంది. ఈ బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా కన్న ఎక్కువ వడ్డీ అందిస్తోంది. సూపర్‌వైజరీ యాక్షన్ ఫ్రేమ్‌వర్క్ రూల్స్‌ను ఈ బ్యాంకు అతిక్రమించిందని ఆర్‌బిఐ తెలిపింది. అలాగే విశ్వనాథ్ రావు పాటిల్ ముర్గుద్ సహకారి బ్యాంకుపై అయితే రూ.లక్ష జరిమానా పడింది. మహారాష్ట్ర కేంద్రంగా ఈ బ్యాంకు సేవలు అందిస్తోంది. ఎక్స్‌పోజర్ నామ్స్ అండ్ స్టట్యుటరీ అదర్ రిస్ట్రిక్షన్స్ రూల్స్ అతిక్రమించడం ఇందుకు కారణం. అవసరాల కోసం కష్టమర్లకు రుణాలు జారీచేయడం వల్ల బ్యాంకు రూల్స్‌ను బ్రేక్ చేసింది. ఇక శిబ్‌పూర్‌కోఆపరేటివ్ బ్యాంకుపై రూ.10 వేల జరిమానా విధించింది. ఇంటర్ బ్యాంకు ఎక్స్ పోజర్ నిబంధనల అతిక్రమణ వల్ల ఈ బ్యాంకుకు జరిమానా పడింది. అలాగే చప్లున్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకుపై రూ.2లక్షల జరిమానాపడింది. లిమిట్‌కు మించి ఈ బ్యాంకు గోల్డ్ లోన్స్ జారీచేసింది. అందుకే జరిమానా పడింది. అంతేకాకుండా సేవింగ్స్ బ్యాంకు అకౌంట్లపై మినిమమ్ బ్యాలెన్స్ కలిగి లేకపోవడం వల్ల ఈబ్యాంకు ఫిక్స్‌డ్‌రేటుతో ఛార్జీలువసూలు చేసింది. ఇది కూడా రూల్స్‌ను బ్రేక్‌చేయడమే. అందుకే ఆర్‌బిఐ ఈరూల్స్ అతిక్రమణ నేపథ్యంలో పెనాల్టీ వేసింది. కాగా ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు బ్యాంకులపనితీరును గమనిస్తూ వస్తుంది. ఏమైనా తప్పులు జరిగితే ఇలా పెనాల్టీ విధిస్తుంది.



## పెట్టుబడుల విత్‌డ్రాతో భారీ రాబడులు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** ఈ యేడాది పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా నిధులు ఆశాజకంగా లేవని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ రంగ ఐడిబిఐ బ్యాంకు ప్రైవేటీకరణ ప్రక్రియ ఊహించిన దానికంటే ఎక్కువ సమయం తీసుకోవడం ఇందుకు కారణమని ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు. ఐడిబిఐ బ్యాంకు, షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, లాజి స్టిక్స్ సంస్థ కంటెయినర్ కార్పొ రేషన్ ఆఫ్ ఇండియాలలో వాటా విక్రయ ప్రక్రియ వచ్చే ఆర్థిక సంవత్సరంలోనే ఉండే అవకాశం ఉంది. పెట్టుబడుల ఉపసంహరణ ప్రయత్నాలు నెమ్మదించాయని, ఐడిబిఐ బ్యాంకు విక్రయంలో జాప్యం కారణంగా అనుకున్న ఆదాయం రాలేదని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఐడిబిఐ బ్యాంకులో వాటావిక్రయం ద్వారా దాదాపు రూ.15వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని ప్రభుత్వం భావించింది. దీంతో పాటు కాంకర్, షిప్పింగ్ కార్పొరేషన్‌లలో వాటా విక్రయంలో కూడా ప్రభుత్వం సవాళ్లను ఎదుర్కొంటోంది. దానివల్ల మొత్తం పెట్టుబడుల ఉపసంహరణ ఆదాయంపై ప్రభావం చూపుతోంది. పెద్ద వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణలు ఏమీ ఉండకపోవచ్చు. చిన్న మొత్తంలో ఇప్పటికీ జరుగుతున్నాయి. డివిడెండ్ల ద్వారా ఆదాయాన్ని పొందడంపై దృష్టిసారించినట్లు అధికారి పేర్కొన్నారు. కాగా ఇప్పటి వరకు ప్రభుత్వం డివిడెండ్‌లతో సహా మొత్తం రూ.1,917 కోట్ల పెట్టుబడుల ఉపసంహరణ నుంచి వచ్చాయి. ఈ ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.51వేల కోట్ల పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాలను నిర్దేశించింది.




## వాణిజ్యం

## కిసాన్ క్రెడిట్ కార్డుదారులకు గుడ్‌న్యూస్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** ఆర్‌బిఐ ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌బిఐహెచ్) ప్రవేశపెట్టిన పిటిపిఎఫ్‌సి (పబ్లిక్ టెక్ ప్లాట్‌ఫాం ఫర్ ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్) ప్లాట్‌ఫాం కింద ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంకు రెండు కొత్త రుణ సాధనాలను అందుబాటులోకి తెచ్చింది. దీని కింద రూ.1.6 లక్షల వరకు పరిమితితో కిసాన్ క్రెడిట్ కార్డులు (కెసిసి) లఘు, చిన్న, మధ్య తరహా సంస్థలకు (ఎంఎస్ఎంఇ) రూ.10 లక్షల వరకు రుణాలను అందించనుంది. కెసిసిలను పైలట్ ప్రాతిపదికన ముందుగా మధ్యప్రదేశ్‌లో ప్రవేశపెట్టనుంది. వీటిని పూర్తిగా డిజిటల్‌గానే జారీ చేయనున్నామని, కష్టమర్లు ప్రత్యేకంగా ఏ డాక్యు మెంట్లను సమర్పించాల్సిన అవసరం లేదని యాక్సిస్ బ్యాంకు డిప్యూటీ ఎండి రాజీవ్ ఆనంద్ తెలిపారు. పాన్ ధృవీకరణ, ఆధార్ ఇకెవైసి, ఖాతా అగ్రిగేటర్ డేటా, స్థల రికార్డులు మొదలైన వన్నీ పిటిపిఎఫ్‌సి ప్లాట్‌ఫాంలో అధికారికంగా అందుబాటులో ఉండడం వల్ల రుణాల మంజూరీ వేగవంతం కాగలదని పేర్కొన్నారు. రైతులకు పంట సాగు కోసం పెట్టుబడులు అవసరమైనప్పుడు అధిక వడ్డీరేట్లతో అప్పులు చేయకుండా తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తాయి కిసాన్ క్రెడిట్ కార్డులు. భారత ప్రభుత్వం 1998లో రైతుల కోసం ఈ కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని స్వల్పకాలిక అధికారిక రుణాన్ని అందించే లక్ష్యంతో ప్రారంభించింది. వ్యవసాయం, మత్స్య, పశుసంవర్ధక రంగాల్లో రైతులు, అవసరమైన పరికరాల కొనుగోలు, ఇతర ఖర్చులకు స్వల్పకాలిక రుణాన్ని పొందొచ్చు.



## ఆఫీసులకు రాకుంటే ఇక ఇంటికే..మెటా వార్నింగ్

**వాషింగ్టన్, ఆగస్టు 20:** కరోనా సమయంలో మొదలైన వర్క్ ఫ్రమ్ హోం వాతావరణం నుంచి ఇంకా కొందరు ఉద్యోగులు బయటకు రావడం లేదు. వారానికి మూడు రోజులు ఆఫీసులకు వచ్చి పనిచేయాలని ఇప్పటికే పలు సంస్థలు సూచిస్తున్నా పట్టించుకోవడం లేదు. దాదాపు అన్ని కంపెనీల్లో ఇలాంటి పరిస్థితే నెలకొంది.




ఈ నేపథ్యంలో మార్క్ జుకర్ బర్గ్‌కు చెందిన మెటా సంస్థ ఉద్యోగులకు వార్నింగ్ ఇంచ్చింది. వారంలో మూడు రోజులు ఆఫీసుకు రావాలని సూచించింది. ఒకవేళ నియామవళిని ఉల్లంఘిస్తే ఇంటికెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించింది. సెప్టెంబరు 5 నుంచి వారానికి మూడు రోజుల పాటు ఆఫీసులకు వచ్చి పనిచేయాల్సిందేనని ఉద్యోగులకు జారీచేసిన నోటీసులో మెటా పేర్కొంది. ఒకవేళ పదే పదే నియమాలను ఉల్లంఘిస్తే ఉద్యోగాలు తొలగిపోయే ప్రమాదమూ ఉంటుందని హెచ్చరించింది. కార్యాలయాలకు వస్తున్నదీ లేనిదీ తనిఖీ చేయాలని మేనేజర్లకు సూచించింది. ఉద్యోగుల మధ్య బంధాలు బలోపేతం చేయడానికి, టీమ్ వర్క్‌కు ఈ నిర్ణయం దోహదపడుతుందని నోటీసులో పేర్కొంది. అయితే ఈ నిర్ణయం నుంచి రిమోట్ ఉద్యోగులను మెటా మినహాయించింది. ఆఫీసులో ఉంటూ పనిచేస్తేనే మంచి పురోగతి సాధించగలుగుతాం. ఇంట్లో ఉంటూ వర్క్ చేసే వారి కంటే ఆఫీసుకు వచ్చి పనిచేసే వారే మంచి ఫలితాలను పొందుతున్నారు అని జుకర్‌బర్గ్ గతంలోనే ఓ సందర్భంలో ఉద్యోగులతో అన్నారు.

## ఎసిసి బ్యాటరీ మార్కెట్ 50% వార్షిక వృద్ధి: సిఐఐ

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** దేశీయంగా అడ్వాన్స్డ్ కెమిస్ట్రీ సెల్ (ఎసిసి) బ్యాటరీ డిమాండ్ 2030 నాటికి యేటా 50 శాతం వృద్ధితో 220 గిగావాట్ అవర్‌కు పెరుగుతుందని అంచనా. స్థానికంగా బ్యాటరీ తయారీ పరిశ్రమ అభివృద్ధ చెందుతుండడం, పటిష్టమైన స్థానిక సరఫరా వ్యవస్థ ద్వారా వృద్ధికి మద్దతు లభిస్తుందని సిఐఐ తెలిపింది. ఎలక్ట్రిక్ వాహనాలకు బ్యాటరీ కీలకమైన ముడిసరుకు. మెరుగైన పనితీరు కలిగిన ఎలక్ట్రిక్ వాహనాల అభివృద్ధికి బ్యాటరీ టెక్నాలజీ మరింత పురోగతి సాధించిన కీలకమని ఫ్యూచర్ మొబిలిటీపై సిఐఐ జాతీయ కమిటీ చైర్మన్ విపిన్ సోంధీ అన్నారు. భారత్ స్థానిక బ్యాటరీ ముడి పదార్థాలు, తయారీ సెట్-అప్‌ను బలోపేతం చేయడమే కాకుండా ఈ విభాగంలో చైనా ఆధిపత్యాన్ని ఎదుర్కొనేందుకు అధిక-నాణ్యత, వినూత్న బ్యాటరీ పదార్థాల సరఫరాదారుగా ప్రపంచానికి తెలియ చేయాలని ఆయన పేర్కొన్నారు.




## కొత్తగా 50వేల కొలువులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** త్వరలో పండుగ సీజన్ ప్రారంభం కానుంది. ఈ తరుణంలో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బిఎఫ్ఎస్ఐ) రంగాలు ఇప్పటికే క్రెడిట్ కార్డు అమ్మకాలు, పర్సనల్ ఫైనాన్స్ అండ్ రిటైల్ బీమాలలో పెరుగుదలను ఆశిస్తున్నాయి. దీంతో కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయని నివేదికలు చెబుతున్నాయి. నివేదికల ప్రకారం, ఈ యేడాది ద్వితీయార్థంలో దాదాపు 50 వేల తాత్కాలిక ఉద్యోగాలు రానున్నట్లు అంచనా వేస్తున్నారు. సంస్థలు కూడా కొత్త ఉద్యోగులను చేర్చుకోవడానికి ఆసక్తిచూపుతున్నాయి. మునుపటి యేడాది కంటే కూడా ఈ సారి ఈ రంగాల్లో ఉద్యోగాలు 15శాతం పెరగనున్నట్లు తెలుస్తోంది. క్రెడిట్ కార్డ్ లావాదేవీలు పెరగడం, పర్సనల్ ఫైనాన్స్ అప్లికేషన్లు పెరగడమే కాకుండా రాబోయే 5లేదా 6 నెలల్లో డైనమిక్ జాబ్ మార్కెట్‌కు సిద్ధంగా ఉన్నామని టీమ్‌లీజ్ సర్వీస్ వైస్ ప్రెసిడెంట్ వెల్లడించారు. పండుగ సీజన్‌లో తాత్కాలిక ఉద్యోగుల డిమాండ్ అహ్మదాబాద్, పుణె, బెంగళూరు, కోల్‌కతా వంటి టైర్1 నగరాల్లో మాత్రమే కాకుండా టైర్ 2 అండ్ టైర్ 3 నగరాలైన కొచ్చి, వైజాగ్, మధురై, లక్నో, చండీగఢ్, అమృత్‌సర్, భోపాల్, రాయ్‌పూర్‌లలో కూడా ఎక్కువగా ఉండనుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.